REGISTERED No. 118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 16-9-40 సోమవారము MADRAS, MONDAY SEPTEMBER 16, 1940 { No. 162

దుర్గాకళామందిరము.
బెజవాడ.
18-9-40 బుధవారం మొ॥

న్యూ థియేటర్సువారి
బ్రహ్మాండమైన హిందీ టాకీ

బడీ - దీదీ
BARI-DIDI

మిస్టర్ పహారి, గులాబ్, నవాబ్,
మిస్ మలిన, మేనక వగైరా.

నోటీసు

బెజవాడ పూలబావి వీధిలో యున్న శ్రీ కృష్ణా ఆయిల్ మిల్లులో working ఆర్డరులో పనిచేయుచున్న Expellers, Volkart 1, Krup Sholar 1, కెరసి 2. Fitter press 1, Pumps 2, Boiler 1, Motars G. E. P. 35 B. H. P. 1, 50 B. H. P. 1, Kalyani decorticator with punkas కంప్లీటు సామానులతో మొత్తముగా గాని విడివిడిగా గాని 30—9—1940 తేది లోగా విక్రయమునకు గాని అద్దెకు గాని యివ్వబడును. వివరములు తెలియగోరువారు నన్ను కలుసుకొని మాట్లాడవచ్చును.

బెజవాడ. 6—9—40 } తిమ్మన నారాయణమూర్తి ఇంజినీరు.

చతురంగప్రకాశిక: ఇది చదరంగ మాటలోమస్తు, నిర్మస్తు, అంతర్జాతీయపద్ధతులను తెలుపును. 176 పేజీలు. వెల రు. 0—12—0. పోస్టేజి రు 0—2—0 లు రచయిత: పప్పు మల్లి కార్జునరావుగారు, బి.ఏ, సీతంపేట, రాజమండ్రి.

శక్తి క్రమేణ క్షీణించుట

మలేరియా జ్వరపీడితులు నిర్బలులగుటచే ఏ ఆహారమును తినజాలరు

జ్వరము మిమ్ముల నెందుకు నిశ్శక్తులుగా చేయును? జ్వరపు విషమూర్తములోకలిసి, నరస్నాయువులలో ప్రవేశించి మీ సకలావయములను బలహీనముగా చేయునని డాక్టర్లు చెప్పుదురు.

కడుపు ఈ బాధను తప్పించుకొనజాలదు. జీర్ణశక్తి తగ్గుటచేత కడుపునకు శ్రమ. మలేరియా జ్వరపీడితులు నిశ్శక్తులగుటచే, ఏ ఆహారమును తినజాలరు.

అలసిన దేహమునకు ఆహారము అవసరము. హార్లిక్సు తగుమైన ఆహారము. ఇది జీర్ణశక్తికి ఏలాటి హానికలుగజేయక, సులభముగా జీర్ణమై, అలసిన నరస్నాయువులకు పటుత్వమునిచ్చి, రోగమును పూర్తిగా నిర్మూలించును.

477-C

అందమునకు
రా జా స్నో
వెల సీసా 1-కి అణాలు 8/-
మన్యం అండ్ కో.,
మద్రాసు & బెజవాడ.

సర్వప్రపంచములకు మా 250 రకముల మందులును, మా సైంటిఫిక్ పౌషధములును, మా గ్రంథములును, "సుధ" యనెడి మా సూచనపత్రికయు, ప్రత్యేకముగ మా సాకీసులవద్దనూ దొరకును.
మా ఫార్మసీ వారి మూలికా వైద్యశాల
బెజవాడ రైల్వే జంక్షన్.

అమెరికా, యూరపు, ఇండియాలలో జగద్విఖ్యాతి, అనుభవము గడించిన వైద్యులు
గత టర్కీ సుల్తాన్ అబ్దుల్ హమీద్ ఖాన్ గారి ఆస్థాన వైద్యులు సైన

హాజీ హకీం నవాబ్ అలీఖాన్

పునర్యౌవనము సంతానప్రాప్తికి పూచీ ఇవ్వబడును.
క్షయ అతిమూత్రం ఉబ్బసము మున్నగు
దీర్ఘవ్యాధులు కుదురుటకు ఔషధములు పుస్తకములుగా దొరుకును.
1/33, మౌంట్ రోడ్. (ఎడిసన్ అండు కంపెనీకి ఎదురుగా)
కాలము: ఉదయం 7 నుండి 12 వరకు
సాయంత్రం 4 నుండి 8 వరకు

MIRACULOUS GLASS

Any person of any age can see through this. It can give clue for stolen property It will tell whether the patient will recover from the bed It can reveal the present, past and future, and can show the way to protect yourself from the misery For Stolen property, success in hardship, success in love, job, business, examination and to find dead persons whom you have not dreamed of, you can use this glass

PRICE Rs. 2/8/- Money refunded if not approved. Postage Extra
BENGAL MESMERISM HOUSE (A. P. D.) Hoshiarpur N. W. R.

సర్వోత్కృష్టమైన | పవిత్రమైన శాస్త్రములలోని రోగుల పాలిటి వరప్రసాదము | లాభము

చమత్కారి నవగ్రహ యంత్రము

దేవతల ఆశీర్వాదము

గొప్ప జ్యోతిష్కులు, సుప్రసిద్ధ పండితులు, పూర్వకాలపు ఋషులు 88,000 మందికి పైగా నవగ్రహ యంత్రమును కొనియాడియుండిరి. వివిధ కార్యములు సఫలమగుటకు ఇది ఉపయోగపడినటులు పురాణములు, శాస్త్రములందు నిదర్శనములు గలవు. వెంటనే అద్భుతమైన ఫలితము కలుగుననుటకు వేలకొలది యోగ్యతాపత్రములు గలవు. ఈ బహుమతి శాస్త్రములకు చెందినది. అందుచే నమ్మక పోవుటకు అవకాశములేదు. శాస్త్రములందు నమ్మకము లేనివారు జీవితమున సుఖపడజాలరని కృష్ణ భగవానుడు భగవద్గీతలో చెప్పియుండిరి. (భగవద్గీతలో 16-23 చూడుడు) తపస్సు, ఆధ్యాత్మిక శక్తి, దివ్యదృష్టి సాధన, ఈశ్వరోపాసన మున్నగు వాటికి భారతదేశము ప్రఖ్యాతి వహించినది. నవగ్రహ యంత్రము వీటిలో కెల్ల సర్వోత్కృష్టమైనది.



నవగ్రహ యంత్రము శాస్త్రోక్తముగా, మత నియమములననుసరించి తగినజపతపములు చేసి తయారు చేయుదురు. దీనికి దుర్దశను తొలగించు అద్భుత శక్తి ఉండును.

వ్యాపారమునలాటరీలో లాభము, దావాలో, పరీక్షలో జయము, ఆరోగ్యము, సౌభాగ్యము మున్నగునవి ఈ నవగ్రహ యంత్రము ద్వారా లభించును.

ప్రణయములందు వశీకరణము, దుష్టగ్రహములను, శత్రువులనురూపుమాపుట, గొప్ప ఇంటిగౌరవము, పేరుప్రతిష్ఠలు సంపాదించుట భార్య అనుకూలముగా నుండుట మొ॥ ఫలితములు కల్గును.

ఖరీదు: 1) స్త్రీలకు అనుకూలించు రెండు ఎర్ర పగడములు లేక (2) మగవారికి అనుకూలించు నీలమణులతో సహా నవగ్రహ యంత్రము ఒక్కొక్కటి రు 2/-లు 3 నవగ్రహ యంత్రములు రూ 5-8-0 వెండి నవగ్రహ యంత్రము రూ 8/- బంగారు నవగ్రహ యంత్రము రూ 9—9—0 లు. 4 కోర్కెలు సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం॥ 2 కోరుడు. దీని ఖరీదు రూ 5—11—0 లు 5 కోర్కెలకు పైగా సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం. 1 కోరుడు దీని ఖరీదు రూ 9-11-0 పోస్టేజి 8 అణాలు అదనము.

రిధి సిద్ధి కవచ

ధనాపేక్ష గలవారు "రిధి సిద్ధి కవచము" తెప్పించుకొనవలెను. ఇంటిలోను, రొక్కము పెట్టెలోను లేక ఆఫీసులోను దీని నుంచుకొనిన కావలసినంత ధనము లభించును. దీని ద్వారా ఆర్థిక స్థితి 16 రెట్లు అధికమగును ఫలితము లేదని ఋజువుచేసిన డబ్బు వాపసు చేయబడును. వ్రాతమూలమున గ్యారంటీ కోరువారు ఆర్డరుతో పాటు అణా స్టాంపు పంపవలెను ఖరీదు రూ 2/-, వెండిది రూ 3/-, బంగారుపుది రూ 9-9-0 పోస్టేజి 8 అణాలు.

రూ. 500 రొక్కము బహుమతి.

శాస్త్రములను ఆధారము చేసుకొని ఈ యంత్రము పనికిమాలినదనియు, నిష్ప్రయోజనమనియు ఋజువుచేసిన ఖరీగు వాపసు చేయబడును. అణాబిళ్ల పంపిన యంత్రముతో పాటు వ్రాత మూలమున గ్యారంటీ గూడ పంపబడును

PT. B.R. BHAVISHAVAKTA, (A. P.) BOMBAY 4.

రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే.

బండిపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 20	ఉ. 7 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 8 0	రా. 6 35
బ్రూరీ ప్యాసింజరు	రా. 8 30	ఉ. 10 45
కావేరీ ప్యాసింజరు	మ. 12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా. 8 50	ఉ. 6 5
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 25	సా. 5 35
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 3 55
రేణిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 40
రేణిగుంట ప్యాసింజరు	—	రా. 9 35
బెంగుళూరు మెయిలు	రా. 9 25	ఉ. 6 10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 15
బెంగుళూరు ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 5
బెంగుళూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 30
తోలాచ్చేట ప్యాసింజరు	మ. 12 55	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—
ఆర్కోణం ప్యాసింజరు	సా. 6 25	—

యస్. ఐ. రైల్వే సెంట్రలు

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 7 30
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 10	ఉ. 6 30
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 35
ఎగ్మూరు		
ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా. 9 0	ఉ. 6 35
పెనుకొట ప్యాసింజరు	ఉ. 7 30	రా. 7 5
తిరువేంద్రం ఫా॥ ప్యా॥	రా. 9 40	ఉ. 6 5
కార్డులైను		
తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా. 10 15	ఉ —
తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥	—	మ. 2 55
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 5
పనుకొట ఫా॥ ప్యా॥	ఉ. 11 35	మ. —
,, (నెం. 25) ,,	—	ఉ 7 50
బీచి		
కుంభకోణం ప్యాసింజరు	ఉ. 6 17	ఉ. 9 21
,, ,,	మ. 1 30	సా. 5 42
,, ,,	రా. 5 56	రా. 9 8

విశాఖపట్టణము
డిస్ట్రిక్టు కోర్టులో

O P. No. 58 of 1940.

పిటీషనరు: { శ్రీ విశాఖపట్నం డిస్ట్రిక్టు బోర్డు ప్రెసిడెంటువారు

పై నుదహరించిన పిటీషనరు విశాఖపట్నము డిస్ట్రిక్టు బోర్డువారి తీర్మానము ప్రకారము భీమునిపట్నములోని లంగరుఖానా మొదలు స్థాపించిన ట్రస్టీల వుద్దేశప్రకారము పై గ్రామములనుండి భీమునిపట్నము వచ్చు ప్రయాణీకులకు వుపయోగించుట లేదనీన్నీ, భీమునిపట్నము యొక్క ప్రాముఖ్యత తగ్గిన కారణమున మొదటి స్థాపకుల వుద్దేశము నెరవేర్చుటకు అవకాశము లేదు గాన సదరు లంగరుఖానా రాబడి భీమునిపట్నములో చదువుకొనుచున్న బీద విద్యార్థుల కొరకు వుపయోగించుటకుగాను పై కోర్టువారిని అనుమతి కోరుచూ, పై నెంబరున పిటీషను దాఖలుచేసియున్నారు గాన అందుకు ఎవ్వరికైనా ఆక్షేపణలు యున్నయెడల పై కోర్టువారి యెదుట 10-10-1940 తేది పగలు 11 గంటలకు హాజరయి తెలియపరచవలసిన దని యిందు మూలముగా అందరికి తెలియపరచడమయినది.

P. Narasimham, B. A, B. L,
Vakil for Petitioner

ప్రకటన

పెనుకొండలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాస పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ కలూరి శంకరరావుగారిని 16-9-40 సోమవారమునుండి మా న్యూస్ వెండరుగా నియమించినాము.

మేనేజరు.



ఒకాసా ఏమిచేయుననగా:-

ఒకాసా, నరములు, కండరములు మున్నగువానికి బలముకల్గించి, నీరసమును క్రుంగిపోవుటను త్రుంచి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును. వృద్ధాప్యమును తొలగించి యౌవనమును, ఆరోగ్యమును ప్రసాదించును.

ప్రపంచమంతటా ప్రఖ్యాతిగాంచిన టానిక్కు
ఒకాసా ఫలితములు వాడి చూడుడు
పెద్దసీసా రు 10/- చిన్నది రు 3/12/- అందరివద్ద దొరకును.
ఒకాసా డిపో, 4/153 బ్రాడ్వే, పో. బాక్సు 295, మద్రాస్

కావలెను

సూటు గుడ్డలు, మఫ్టు గుడ్డలు, చీరెలు, అల్లికగుడ్డలు మొదలైనవి అమ్ముటకు ఏజంట్లు వెల జీతము రు. 150/- అంగీకరించి కావలెను. బోనసు రు. 800/-. మారిన గుడ్డలు ఉచితము. Omi Limited (Estd 1908) Ludhiana.

కావలెను

మంచి మఫ్టు గుడ్డలు, సూటు గుడ్డలు, చీరలు, ఉన్ని గుడ్డలు అమ్ముటకు రూ. 100/- లు వెల తీతముమీద ఏజంట్లు కావలెను. తక్కువ వెల, చక్కని జాలెత, ఉచిత శాంపిల్సుకు వ్రాయండి. Golden Eagle Knitting, Ludhiana.

ఇన్ ఫెన్ టోన్

ఇన్ ఫెన్ టోన్ యేపాలలో కలిపి యిచ్చినను శిశువులకు తల్లిపాలతో సమానముగా బలమిచ్చును. చంటిపిల్లలకువచ్చు వ్యాధులను రానీయకుండచేయును. కెమిస్టు లందరివద్ద దొరకును.

నుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.
వి. వి. రెడ్డి, ప్రొపయిటరు, వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

టెండరులు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

వైజ్ఞాన కాలేజి తూర్పు దిక్కున ప్రహరీ కట్టుటకు వాల్తేరు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారువారిచే 28-9-1940 తేది శనివారము మధ్యాహ్నము 12 గంటలవరకు నేలు చేసిన టెండర్లు తీసికోబడును.

వివరములు రిజిస్ట్రారుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

అద్భుత ప్రశ్నఫలములు

ప్రశ్నలకు సంబంధించిన వారియొక్క జనన తేది జననకాల ఘడియలు గాని, వారియొక్క ప్రస్తుతపు వయస్సుతో, జన్మనక్షత్రము, పూర్తిగా వారి పేరును గాని పంపినచో, వారు కోరిన ప్రశ్నలకు, శాస్త్రసమ్మతముగా పరిణమించు ఫలితములు వ్రాసి రు 1-4-0 లకు వి. పి. గా పంపబడును. ఆకెళ్ల వెంకటశాస్త్రి, గోపాలపురంపోస్టు, (వయా) తణుకు. తూ॥ గో.

Rs. 3/- Special Offer, Watch, 18 ct. Golden case, Wrist. 1, 2, 3, 4 Nos. Rs. 7-15-0 Jewelled. 4-Nickel Round Rs. 4-12-0 6-Round Golden case Rs. 5-15-0 Pocket Watch Rs. 3/- All Lever. Correct Time. Gntd. 5 Years.
Wellingdon Watch Co. Bombay No. 19, (W)



కేరళ వేప్ సోప్
చర్మములను మృదుపరచును.

ఘనసారచందిని

ఇది శీఘ్రరోగములకు వజ్రాయుధము- ఎరుపు, తెలుపు, పసిమి, మొదలగు అంటు సంబంధమగు వ్యాధులు, మూత్రము బిగించుట, స్త్రీల కుసుమవ్యాధులు- మొదలగు వాటిని ఖండించుటలో దివ్యమయినది.

సీసా 1-కి రు 1-4-0 ; అనుపానమునకు చందిని అత్తరు సీసా రు 0-8-0 పోస్టేజి ప్రత్యేకము.

(6) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

ఆళ్వారుసాయనశాల,
ముక్కాల
ఆయుర్వేదౌషధములనిలయము

ఆంధ్రదేశ వార్తలు

విలేఖరులకు మనవి

మాకు వృత్తాంతలేఖలను వ్రాసేవారు కొందరు తమపేరు వ్రాయకుండా వ్రాస్తున్నారు. వాళ్ళ సాలు వ్రాసేవారు గూడా మారుపేరు పెట్టుకొని అసలు పేరు లేకుండా వ్రాస్తున్నారు. అవి ముఖ్యంగా ప్రకటింపదగిన వైనా అసలు పేరు లేకపోవటంచేత ప్రచురించ లేకపోతున్నాము. ఈ విషయాన్ని విలేఖరులు గమనించాలి.

సంపాదకుడు.

బాపట్ల

సెప్టెంబరు 14:—శ్రీ జి. చంద్రశేఖరం గారు ఎం. ఎ జిల్లా డిప్యూటీ రిజిస్ట్రారు, బాపట్ల పురమునకు యీవారమువచ్చి, కోఆపరేటివు అర్బన్ బ్యాంకు, కోఆపరేటివు సేల్స్ సొసైటీ, బిల్డింగు సొసైటీ, కోఆపరేటివుస్టోర్సు మొదలుగాగల సంస్థలను తనిఖీచేసిరి. (స్వ. వి)

నిడదవోలు

సెప్టెంబరు 12:— నిన్నటి సాయంకాలము 5 గంటలకు శ్రీ సాహెబుగారి బంగాళాలోటలో నిడదవోలు రేంజీ రెవిన్యూ ఇనస్పెక్టరు శ్రీ పులవర్తి జనార్దనరావుపాయుడుగారు యేలూరుకు బదిలీకాబడిన సందర్భంలో నిడదవోలు రేంజి గ్రామోద్యోగియ సంఘము వారొక గొప్ప యుపహారమిందును ఏర్పాటుచేశారు. సన్మాన పత్రము కూడ సమర్పింపబడెను. శ్రీ జనార్దనరావుపాయుడుగారు సన్మానపత్రమున కుచిత రీతిని ప్రత్యుత్తరమిచ్చిరి. (స్వ. వి.)

భట్టిప్రోలు

సెప్టెంబరు 14:—రేపల్లె తాలూకా కాంగ్రెసు వర్కరుల సమావేశము శ్రీ కుడితిపూడి సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద వెల్లటూరులో జరిగెను. ప్రస్తుత రాజకీయములనుగురించి పలువురు పులో జరుగుచున్న మహా దారుణ యుద్ధ పరిస్థితులను గురించి పలువురు ఉపన్యసించిరి.

గోవాడ:—గోవాడ గ్రామమునకు యీరోజు తెనాలి డిప్యూటీ కలెక్టరు, తాలూకా తహశీల్దారుగార్లు వచ్చి యుద్ధనిధికి చందాలు రు 2000/-లు వసూలు చేసినట్లు తెలిసినది.

(స్వ. వి.)

హొసవేట

సెప్టెంబరు 14:—బళ్ళారి జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ ఆర్. నాగనగౌడుగారి ఆధ్వర్యము క్రింద కలిభీగునేన బిగుదాంకితులగు ప్రొఫెసర్ శాండూ పదాశివన్ తన అత్యద్భుత శక్తిప్రదర్శనములను గావించెను.

ఈ ప్రాంతీయపు పుల్లెలయందున గత కొద్ది రోజులుగా చిల్లర దొంగతనములు అచ్చట చ్చట జరుగుచున్నవి. పోలీసులు రాత్రులలో పల్లెలయందు గస్తీ తిరుగుచున్నారు.

యుద్ధ ఆయుధ సామగ్రి తయారుచేయుటకు గాను పాత ఇనుపసామానులను పోలీసు వారలు విరివిగా సేకరించి రవాణాచేయుచున్నారు.

ఇచ్చట మొన్నటివరకు ఎండకాలపు ఎండలవలె ఎండకాయుచు చేతికి వచ్చిన పైర్లు ఎండిపోవుచుండెను. నిన్నటినాడు ఒక రుమ్మ వర్షమువచ్చి ఎండిపోనున్న పైర్లకు జీవకళ నిచ్చినది.

(స్వ. వి.)

తాడేపల్లిగూడెం

సెప్టెంబరు 14:—నిన్న పోలీసు పబ్లిసిటీ ఇన్‌స్పెక్టరు ఎస్. ప్రకాశరావు పాయుడుగారు పాతూరు, తాడేపల్లిదెర్వులో తేలిన ఆకేండ్ల బాలుడు పాశం గుర్రప్రసాదు శరీరమునగూర్చి పంచాయితీజరిపి ప్రమాదవశమున మునిగి చనిపోయెనని నిర్ణయించిరి. ఆబాలుడు చెరువులోఆడుకొంటూ గేదెతోకపట్టుకుని చెరువుమధ్యకు వెళ్లగా గేదె మామూలుగా మునగగా బాలుడు మునిగినట్లు తెలియుచున్నది.

పిప్పరసెంటరు ఎలిమెంటరీ పాఠశాలోపాధ్యాయ సంఘమువారు నేడు పిప్పరగ్రామమున సీనియరు డిప్లొమాటీ ఇన్‌స్పెక్టరుఆఫ్ స్కూల్సు మండవేనుల వేంకటశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమైనారు. పనిమిగ్గాబోధనా పద్ధతుల పాఠములు జరిగెను. యుద్ధపరిస్థితులు సహాయములగూర్చి ప్రసంగములు జరిగెను. పెమ్మరాజు లక్ష్మీపతిగారు అభినందనము లర్పించిరి

(స్వ. వి.)

వెనుకొండ

సెప్టెంబరు 13:—ఈ తాలూకా తహశీల్దారు శ్రీ. యం. నాగాభూషణరావు, బి. ఏ. గారి అధ్యక్షతను, నిన్నటిదినం గ్రామోద్యోగుల సభ జరిగెను. సదరు మీటింగునందు యీ తాలూకాలోని గ్రామోద్యోగు లందరు; గవర్నరుగారి యుద్ధపు ఫండుకుగాను, ఒక నెలజీతము యిచ్చునట్లు తహశీల్దారు గారికి వ్రాసి యిచ్చిరి. ఇట్లు చేయుటవలన సుమారు 1,500 రూ॥ లు వసూలు అయెను.

ఇంతకు ముందు గ్రామోద్యోగులు వారి జీతములో ప్రతినెల ఆ ఆర్థరూపాయి పట్టుకొనునట్లు అంగీకరించి యుండిరి. ఇకమీదట సదరు కోత యుండదు.

రాయలసీమ గ్రామోద్యోగుల కార్యనిర్వాహక సంఘపు మీటింగు యీ యూరియందు, తా॥ గ్రా॥ సంఘపు కార్యాలయమున జరుగుచున్నది. శ్రీ ఎ. చిదంబరరెడ్డి (అం॥ రా॥ కాంగ్రెసుసభ్యులు) గారు అధ్యక్షతవహించిరి.

(స్వ. వి.)

పాలకొల్లు

నర్సాపురంతాలూకా కాంగ్రెస్ సంఘకార్యదర్శి అరెస్టు

(స్వకీయ విలేఖరి)

సెప్టెంబరు 13:—నిన్నటి రోజున తా. కాం. సంఘకార్యదర్శిగారగు శ్రీ కోనూరి సుబ్బరాజుగారిని కోడ్డుమీద వుండగా పెనుకొండ స్టేషన్ పోలీసులు వచ్చి ఎట్టి వారంటు చూపకుండా అరెస్టుచేసి నర్సాపురం తీసుకు వెళ్లిరి.

ఈ మధ్యను పాలకొల్లులోని రాజా పంతులు వెంకన్నగారి ఖద్దరు కొట్టు బ్రాంచిలో నిషిద్ధకరపత్రములున్నవేమో అని అనుమానంపై పోలీసువారు సోదాచేసినట్లును ఎట్టి నిషిద్ధకరపత్రములు కొట్టులో దొరకనట్లున్న తెలియుచున్నది.

బందరు

జిల్లాబోర్డుమీటింగు వాయిదా వేయబడుట

(స్వకీయవిలేఖరి)

బందరు, సెప్టెంబరు 14—

కృష్ణాజిల్లాబోర్డు సాధారణసభ యీరోజు మధ్యాహ్నము ఒంటిగంటకు బందరులోని బోర్డు బిల్డింగులలో సమావేశమయ్యెను. బోర్డు అధ్యక్షులు మీటింగుకు రావందు న ఉపాధ్యక్షురాలైన శ్రీమతి చాగర్లమూడి పానుమాయమ్మగారు అధ్యక్షత వహించిరి.

ప్రథమమున శ్రీ జాలాది ఇమాన్యుయలుగారు యీసభను వాయిదా వేయవలెనని తెచ్చినతీర్మానమును శ్రీ చేమల కూర్మయ్యగారు బలపరచగా, తీర్మానమును ఏకగ్రీవముగా బోర్డు వారు ఆమోదించుటచే సభ వాయిదా వేయబడెను.

ఈ సందర్భమున బోర్డులోని కాంగ్రెసు పార్టీవారు పార్టీమీటింగును నిన్న సాయంకాలము, ఈ రోజు ఉదయము చేసిరనియు, ఆ మీటింగులందు పార్టీలో ఒకరికొకరికి కొన్ని విషయములపై భేదాభిప్రాయములు వచ్చుటచేతను, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు బోర్డు కాంగ్రెసు పార్టీలో నున్న తగాదాలను పూర్తిగా జక్కపక; యీ రోజున జరుగనున్న బోర్డు మీటింగును వాయిదా వేయుటకును, పార్టీ మీటింగులో నిర్ణయింపబడిన టులను తెలియుచున్నది.

గాంధిజీ నాయకత్వము

అనంతపురంలో నాయకుల ప్రబోధము

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, సెప్టెంబరు 14:—

బొంబాయి అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశమునకు వెళ్లుచు శ్రీ బి గోపాలరెడ్డి గారు ఇచటికి వచ్చిన సందర్భమును పురస్కరించుకొని మండలకాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున 13-9-40 తేదీ సాయంకాల మొక బహిరంగసభ పీస్ మెమోరియల్ భవనములో జరిగినది. ప్రేక్షకులతో హాలు నిండియుండెను. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

కర్నూలుజిల్లానుండి కాంగ్రెసుసభ్యులగు శ్రీ జి. వెంకటరెడ్డిగారు పూజాతీర్మానమును వివరించుచు బ్రిటిషువారు ఆ తీర్మానమును కంగీకరింపకపోవుటచే దానిని రద్దుపరచి మరల గాంధిగారి నాయకత్వమును అనుసరించి సంపూర్ణముగ అహింసాసిద్ధాంతము నవలంబించుటకంటె శరణ్యములేదని ప్రసంగించిరి.

తర్వాత శ్రీ గోపాలరెడ్డిగారొకగంటసేపు గంభీరముగ జాతీయ అంతర్జాతీయ విషయములను సవిస్తరముగా వరుసగా వివరించుచు ఇట్టి సందర్భమున ప్రజలు కాంగ్రెసుసభ్యులుగా విరివిగా చేరి, వారి కార్యక్రమమునకు ఆదరప్రోత్సాహముల నిచ్చి స్వాతంత్ర్యసంపాదనకై చేయూతనివ్వవలెనని ప్రార్థించిరి.

బెజవాడ

సెప్టెంబరు 13:- బెజవాడ లోకల్ బోర్డు ఆసుపత్రియు యూనియను మహాజనసభ యూనియనుకు డైరెక్టర్లను యెన్నుకొనుటకుగాను బెజవాడలో గల యూనియను ఆఫీసులో ది 12-9-40 తేది మధ్యాహ్నం 12 ఘంటలకు శ్రీ నల్లూరు పాపయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమయి నల్లూరు పాపయ్యచౌదరి, కోనేలూడి వెంకటసుబ్బయ్య బోడే వెంకటసుబ్బయ్య, ఉప్పలపాటిరామరావు, లోయనపల్లి సుబ్బయ్య కొరెంపూడి వీరయ్యచౌదరి కవులూరు వెంకటప్పయ్యగార్లను డైరెక్టర్లుగా యెన్నుకొనిరి. (స్వ. వి)

సామర్లకోట

సెప్టెంబరు, 14:—ఈ యూరిలో జరిగిన పాపారావు హత్యసందర్భమున పంచదార ఫ్యాక్టరీనుండి తొలగింపబడిన కూలీలు కొందలు అరెస్టు అయినటుల పాఠకులకు తెలియును. వీరిపైకేసు విచారణ కాకినాడ సబుమాజిస్ట్రీటు కోర్టులో విచారణకువచ్చినది. కేసుతిరిగి యీ నెల 20 వ తేదీకి వాయిదా వేయబడినది.

పై హత్యలో సంబంధమున్నదని అనుమానముచేతను, పంచదార ఫ్యాక్టరీ యజమానులకు తొలగింపబడిన కూలీలకుగల తగాదాలవల్లను కూలీల సంఘ ముఖ్యనాయకులపై పెట్టబడిన జామీనుకేసు నిన్న కాకినాడ సబుమాజిస్ట్రీటు కోర్టులో విచారణకువచ్చెను. ఈ కేసుగూడ పై తేదీకి వాయిదా వేయబడినది.

(స్వ. వి)

స్వరాజ్యం ఎట్లారాదో చూస్తాం!

మహాత్ముని నాయకత్వంపట్ల ప్రకాశంగారి విశ్వాసం

గుంతకల్లు సభలో నాయకుల ఉపన్యాసాలు

(ప్రత్యేక విలేఖరి)

గుంతకల్లు, సెప్టెంబరు 12:—

ఆంధ్రనాయకులు, పెక్కండ్రు ఆంధ్ర రాష్ట్ర కార్యసంఘసభా సమావేశార్థమై యిటకు విచ్చేసిరి.

సాయంత్రం రాజీనామాపత్రపు ఆవరణయందు ఏర్పరుపబడి శ్రీ ప్రకాశంపంతులవారి సభాధ్యక్షతక్రింద జరిగిన బహిరంగసభకు అనేకులు పౌరులను, పరిసరప్రాంతీయులను విచ్చేసిరి

శ్రీ కోటిరెడ్డిగారు

శ్రీ కె. కోటిరెడ్డిగారు మాట్లాడుచు రాజ్యతృష్ణవల్లను, పశుబలాధిక్యతవల్లను ప్రపంచమున యుద్ధములు చెలరేగుచున్నవనియు, బ్రిటిషువారు భారతదేశమునకు స్వాతంత్ర్యమును నిరాకరించుచు, భారతీయులు యుద్ధమునందు బ్రిటిషువారికి తోడ్పడవలెనని కోరుచున్నారనియు మనకర్తవ్యమేమన, యుద్ధమో, యుద్ధములేదో, బ్రిటిషువారు, స్వరాజ్యం యివ్వనోల్లరు, కోన, మనం స్వరాజ్యం పడయుటకు నిర్ణయించుకొని తీరవలెననిరి

శ్రీ సంజీవ రెడ్డిగారు మాట్లాడుచు ఈయుద్ధంలో యింతటిచావుబ్రదుకు స్వాతంత్ర్యానికే కదా? అదిమాత్రం భారతీయులందు కోరోపింపరాదు? దాని నిరోధించుటేల? కాన భారతీయులందరును గాంధిమహాత్ముని నాయకత్వమున నడవవలెననిరి.

శ్రీ ప్రకాశంగారు

శ్రీ ప్రకాశం పంతులుగారు ఇట్లుపన్యసించిరి:—పట్టిమాటలకు, వాదోపవాదాలకు, ధర్మశ్రవణాలకు మాత్రమే లాంగేజాతికాదు ఆంగ్లజాతి. తన ప్రతిపక్షికి నిజంగా, బలంవుంది. అని గ్రహించినరోజే ఆజాతి నిజంగా మార్గానికివచ్చేది. కాబట్టి, మీరూ అయిక్యమత్యంతో, ఏకగ్రీవంగా, కాంగ్రెస్ జండాక్రింద, మహాత్మగాంధి నాయకత్వంక్రింద బలపడి, ఏమైనాసరే స్వరాజ్యం సంపాదించితీరుతాం, అనే దృఢసంకల్పంతో చలించక కర్తవ్యోన్ముఖులుగండి, అదెట్లు స్వరాజ్యం రాదో నేచూస్తాను నాకు అహింసయందు సంపూర్ణ నమ్మకంగలదు. నేను గాంధిగారిని కన్నులుమూసుకొని అన్వసరించినవాణ్ణిగాను బాగా కన్నులు విప్పి ఆలోచించుకొన్నాను. మనకీమార్గమే శ్రేయము. నేను పాశ్చాత్య వ్యామోహంలో, నీమకుపోయినపుడు ఆచ్చటివారినిమాచి, మనదేశవాసులు వారి ముందు, కేవలం మానవరూప పశువులు మాదిరున్నారే అనుకున్నాను. మనకు మోక్షమే లేదేమో అని భ్రమించేవాణ్ణి. కాని, దక్షిణాఫ్రికానుండి వచ్చాడు శ్రీ గాంధిమహాత్ముడు, కనుగొన్నాడు పున్నంగతి, వేసినాడు బునాది హిందూముస్లిం ఐక్యతిమీద, కట్టినాడు అసహాయోద్యమపుగోడలు, దేశాన్ని తేరిమా చాడు. అపుడువచ్చింది బ్రహ్మాండమైన ఉద్యమం, అందులో మనమంతా తగల్కొన్నాం. అప్పుడను కొన్నాను నిజంగా, హిందూదేశానికి మోక్షం వుందని కాన, మీరు కాంగ్రెసుకు బలంయివ్వండి స్వరాజ్యంవచ్చితీరును." (హర్షధ్వనులు) (ఒ.వి.)

తాడిపర్తి

పెన్నారుపరతెన శంకుస్థాపన

(స్వకీయవిలేఖరి)

సెప్టెంబరు 14:— తాడిపర్తి చరిత్రలో ఈదినము చాల సుదినము. ఆనేక ఏండ్లుగ, తాడిపర్తి ప్రజలు అభిలషించుచున్న పెన్నానది. వంతెనకు ఈదినము శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే 11-30 గంటలకు శంకుస్థాపన చేయబడెను.

శ్రీబెజవాడ గోపాలరెడ్డిగారు ఈవంతెన నిర్మాణమునకై తాము మంత్రిగానున్నపుడు మిక్కిలి కృషిచేసి ఈకార్యమును ఫలోన్ముఖముగా చేసినందులకు వారికి యీపురవాసులే గాక తాలుకా ప్రజలుగూడ కృతజ్ఞతా వందనము లర్పించవలసినది.

శ్రీ రెడ్డిగారు జిల్లాబోర్డు ప్రెసిడెంటు రాయప్పగారు, కల్లూరు సుబ్బారావుగార్లతో కలసి అనంతపురమునుండి, శంభుస్థాపన స్థలమునకు సుమారు 11-30 చనుదెంచిరి. జిల్లాబోర్డు స్పెషల్ ఇంజనీయర్ శ్రీ యెం. ఆర్. కృష్ణయ్యార్గారును, రోడ్లస్పెషల్ ఇంజనీయర్ శ్రీ నాగేశ్వరయ్యర్‌గారును వీరిని ఆహ్వానించి పుష్పమాలాలంకృతులను గావించిరి. తదనంతరము జిల్లాబోర్డు ప్రెసిడెంటు శ్రీరాయప్పగారు వంతెన నిర్మాణవిషయమై వివరమును చదివి వినిపించిరి.

తరువాత శ్రీ గోపాలరెడ్డిగారు ఉపన్యసించుచు యీకార్యము సాధించుటకై ప్రయత్నపడిన వారిని అభినందించిరి. పెన్నానది ఈజిల్లాలో 7 తాలూకాలలో ప్రవహించుచున్నప్పటికిన్నీ, ఇచ్చటివారికి దానివల్ల కలగు మేలుకంటె, తమజిల్లాకు (నెల్లూరికి) సెకుర్టవగా నుపకరించుచున్నదనిరి. ఇదివరలో తాముమ్ము, తిరిగిరులున్ను, ఈ పెన్నానదిని దాటుటకు పడిన శ్రమ వివరించుచు, అట్టిశ్రమ నివారణకొరకు సమీపించుచున్నందుకు దమ సంతోషమును వెలిబుచ్చిరి. ఈపథకము తెనకార్యము పూర్తియగుటకు కొంతవరకు మొత్తము కృష్ణాజిల్లాబోర్డువారు అప్పిచ్చినందుకు వారిని ప్రశంసించిరి.

జిల్లా బోర్డు స్పెషల్ ఇంజనీయరుగారు శ్రీ ఎ, ఆర్. కృష్ణయ్యార్తి, అయ్యగారు వంతెన నిర్మాణములో నుంచి యనుభవవార్లుగానున్నందున, వారు కరైరసునంతలో వంతెనగూడ పూర్తియగుగాక యని యూసించిరి.

తదనంతరం కంట్రాక్టర్లు గ్యానన్ డంకర్లె కంపెనివారిచే అతిథులకల్పాహార విందుగావింపబడెను.

సుమారు ఒక నెలగా వర్షములు లేక పైర్లు వాడబట్టియుండెను. దైవానుగ్రహముచే మొన్నటిదినం రాత్రి సుమారు 1½ పదును వర్షంపడినది. ఇప్పటికి గండం తప్పినది.

హిందూపురము

పురపాలక సంఘము

యుద్ధనిధికి నిరాకరించుట

సెప్టెంబరు 18:— నిన్నటిరోజున సాయంత్రము 4 గంటలకు హిందూపురము పురపాలక సంఘము శ్రీ కట్టా వెంకటశేషయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమయ్యెను. తొలుదొల్త 12 సరు సభ్యులు హాజరై యుండిరి.

శ్రీ యం. యబిజీజరుగారు ఈ విధముగా తీర్మానమును ఉపపాదించిరి:—"ఈ కౌన్సిలువారు హిట్లరుయొక్క అమానవ కృత్యమును తీవ్రముగా ఖండించుచు బ్రిటిష్ ప్రభుత్వమువారికి త్వరలో యుద్ధములో విజయముగలిగి ప్రపంచశాంతి నెలకొల్పబడు నిమిత్తము శ్రీ గవర్నరుగారి యుద్ధనిధికి రూ: 1000/- విరాళములు ఇచ్చుటకు తీర్మానించుచున్నారు. ఈ మొత్తము 1940-41 బడ్జెట్టు సంవత్సరాంతపు చిల్లకునుండి యివ్వబడెను." జనాబు చాబుసాహెబుగారు దీనిని బలపరిచిరి. ఈ ఉపపాదన ఓటుకు పెట్టబడెను. 5 సరు అనుకూలురుగను 7 సరు ప్రతికూలురుగను ఓటుచేయుటచేత ఈ తీర్మానము నెగ్గలేదు.

"పోస్టల్ సేవింగ్సు బ్యాంకులో నుండు రూ. 40781 ప్రావిడెంటుఫండు డిపాజిట్టు మొత్తములో రూ. 4000 ను, డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికేట్లలో యిన్‌వెస్టుచేయుటకు శాంక్షను ఇవ్వవలె"నని కమీషనరుగారిచే ప్రవేశపెట్టబడిన తీర్మానముకూడా నెగ్గలేదు. ఈ తీర్మానమునకు 6 సరు అనుకూలురుగను 7 మంది ప్రతికూలురుగను ఓటుచేసిరి.

హయ్యరు ఎలిమెంటరీస్కూల్ హెడ్డు మాస్టరు శ్రీ బి. సుబ్బరావుగారు వ్రాసుకొన్న అర్జీ పేరకు కౌంసిల్‌వారు సెలవురులు 1-4-39 నుండి ఇవ్వవచ్చునని తీర్మానించిరి.

కోతులను పట్టుటకుగాను రు 1000- వచ్చిన ఎస్టిమేట్లను ఈకౌంసిలువారు ఆమోదించలేదు. ఈతీర్మానమునకు 4 అనుకూలురుగను 7 ప్రతికూలురుగను ముగ్గురు తటస్థులుగను ఓటుచేసిరి.

తరువాత మిగత అజెండాను చర్చించుటకు వాయిదావేసిరి.

మైసూరు మహారాజు ప్రశంస

మైసూరు మహారాజువారి పట్టాభిషేక మహోత్సవ సందర్భమున విశుదలైన రాజకీయఖైదీలు నిన్నటిరోజున హిందూపురమునకు అత్యంత సమీపమునగల శ్రీరుద్రాశ్వత్థమున సమావేశమైరి. వారిలో ముఖ్యులు శ్రీ చంగలరాయ రెడ్డిగారు, శ్రీ యన్. సి. తిమ్మారెడ్డిగారు, శ్రీ సిద్ధయ్యగారు కె పి పట్టాభిరామయ్యగారు శ్రీ టి. రామాచార్లుగారు, కె. సంపంగి రామయ్యగార్లు.

పైవారుకు శ్రీ కె. టి. భాష్యంగారు అధ్యక్షత వహించిరి శ్రీయుతులు, చంగలరాయరెడ్డిగారు తిమ్మారెడ్డిగారు మరియు సిద్ధయ్యగారు ఉపన్యసించిరి. శ్రీ అన్యకులవారు ఉపన్యసించుచు, మైసూరు ప్రజలదృష్టి బాధ్యతాయుత పరిపాలనపట్ల మరలిన దనియు, ప్రస్తుతము సంహాసనము నధిష్ఠించిన శ్రీ మహారాజుగారు దీనిపట్ల సుముఖులనియు తెల్పిరి. వారివివాహసందర్భమునను, వారి పట్టాభిషేకసమయమునను వారి ఔదార్యము ఇట్టి ఆశల గల్గించుచున్నదని నొక్కివక్కాణించిరి.

శ్రీయుతులు శ్రీ కట్టూరు సుబ్బారావుగారు (జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులు) శ్రీ యన్. సంజీవ రెడ్డిగారు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి) మరియు శ్రీ టి. వాగిరెడ్డిగారు కలసి కదిరితాలూకాయందు పర్యటన మొనర్చిరి వీరు దొన్నికోటయందును, ఇనగలూరునందు, కదిరియందు ఉపన్యసించిరి (స్వ వి.)

ఆకస్మిక మరణము

లారీపైనుండి క్రిందపడెను

ఏలూరు, సెప్టెంబరు 15:—

డి. శోభనాద్రియను నాతడు గత రాత్రి జంగారెడ్డిగూడెం రోడ్డుపై సోమవరప్పాడు అను గ్రామసమీపమునకు లారీపయ్యపరికి, వెనుక భాగంలో సామానులపై కూర్చొనియున్న నాతడు చెట్టుకొమ్మ తగులుటచే క్రిందకు త్రోసివేయబడి వెంటనే మరణించెను. (స్వ. వి)

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికి సంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును. చెవిటివారు స్వచ్ఛముగా వింధురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరములవలనగాని, నరములు బలహీనతవలనగాని, గొంతునవలనగాని, ముక్కు మరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈ ఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5, పోస్టేజి అ. 9

మహాంబ్రు రెమిడీస్ లిమిటెడ్, పోస్టు బాక్సు 954, బొంబాయి.

ఆరోగ్యమున ఇంద్రజాలము

జీవశక్తిని, బలముల నొసంగి, అంటువ్యాధులనుండి కాపాడుకొనుశక్తి నొసంగును

సరియైన ఆరోగ్య భాగ్యము ననుభవించుటకు విటమిన్లు సప్లయి చాల అవసరమని డాక్టర్లు మనకు చెప్పుచుందురు. అంటువ్యాధుల పోగొట్టుటకు ఏ విటమిన్, జీవశక్తి నిర్మాణమునకు ప్రకాశవంతమైన డి విటమిన్ మీకు చాల అవసరము. ఈ విటమినులు సాధారణ ఆహారముతో చేర్చవలసియున్నది. కాని శాస్త్రపరిశోధనవలన క్రూక్సు హాలిబట్ ఆయిలులోని విటమినులు ద్వారా యీ ఆరోగ్య ఇంద్రజాలము నొసంగగల్గి యున్నవి క్రూక్సు హాలిబట్ ఆయిలు చిన్న చుక్కలో శ్రేష్ఠమైన కాడ్‌లివర్ ఆయిల్ కన్న ఏ విటమిను 80 రెట్లును, డి విటమిన్ 80 రెట్లును అధికముగ చేరియున్నది. నేడే క్రూక్సు హాలిబట్ ఆయిలును సేవింపుడు. 25 కాప్‌స్యూల్సు గల సీసాలలోను, లేదా పూర్తి మోతాదు గల చాక్లెట్ పొదుగబడిన టాబ్లెట్సుగను, లేదా ద్రవరూపమున దొరుకును.

విటమిన్ బలము నిర్ణీత ప్రమాణము, పూచీలతో గూడియున్నది.

CROOKES'

PURE HALIBUT

'COLLOSOL' **OIL** BRAND (Regd.)

హాలిబటువారి ఉత్పత్తులు మరి నాలుగు కూడ గలవు: హాలిమాల్ట్, హాలి సిట్రాల్, హాలి కాల్సిన్, హాలిడెక్సాల్: క్రూక్సు హాలిబటు ఉత్పత్తులన్నియు గూడ వాడుకొను వారికి చేరకముందు ఎవరి చేతులతోను తాకబడదు.

ప్రతినిత్యము మోతాదు పుచ్చుకొని సంవత్సరము పొడుగునను ఆరోగ్యముగ నుండుము

ది క్రూక్సు లేబొరేటరీస్ (బ్రిటిష్ కొలాయిడ్సు లిమిటెడ్) పార్కు రాయల్ లండన్, ఇంగ్లాండు.

బొంబాయి: 10, గ్రహామ్ రోడ్, బెల్లార్డు ఎస్టేటు. 1. B. 8

నర్సాపురం ఆకలిదండు

6000 కూలీలు

కలక్టరువద్దకు రాయబారం వెళ్లుట

నర్సాపురం, సెప్టెంబరు 18:—

12-9-40 తేదీని నర్సాపురంతాలూకాయందలి సుమారు 90 గ్రామములలోవున్నకూలీలు పనిలేక కరవుచే తిండిలేక మలమల మాడిపోవుచుండుటచే, యీ పరిస్థితులు గవర్నమెంటువారికి చెప్పుటకుగాను యిక్కడకు వచ్చిరి. ఉదయం 10 గంటలలగాయతు మధ్యాహ్నం 1 గంటవరకు ఆచంట, పాలకొల్లు పరిసరములనుండి నలుగురు చొప్పున బొల్లుతీరి రా ప్రారంభించిరి. నర్సాపురంనుంచి పాలకొల్లువరకు ఎడతెరపిలేని జనం మధ్యాహ్నం 2 గంటలకు సుమారు 6000 కూలీలు నర్సాపురంచేరుకొనిరి. వీరందరు నర్సాపురం వీధులగుండా బారులుతీరి ఆ మందు పెండలో కలక్టరుఆఫీసుకు చేరుకొనిరి.

కలక్టరుఆఫీసుఆవరణలో కూలీలందరు తమ కష్టాలను కూడబలుకొని ఒక అర్జీతగాదాచేసి వారితరఫున కలక్టరుగారితో మాట్లాడుటకు గాను తాలూకాకాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ భూపతిరాజు బాపిరాజు, జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసింహరాజు, జిల్లా కాంగ్రెసుకార్యదర్శి శ్రీడా॥తోలేటి వేంకటరాజు, డేనియల్ స్మిత్ గార్లను నియమించుకొనిరి.

కలక్టరుగారు రాగానే అర్జీని దాఖలుచేస్తూ, పని కల్పించాలనీ, తిండి పెట్టించాలనీ, ఆహార పదార్థాలపై విపరీత ధరలు పెరుగకుండా చేయాలనీ, యిళ్లు, వైద్యం, విద్య, మంచినీటిసౌకర్యం చూడాలనీ, రోజు కూలి నిర్ణయించాలనీ 8 గంటలపనికంటే ఎక్కువ చేయకుండా పుండేటట్లు చూడాలనీ ముఖ్యవిషయాలు చెప్పారు.

అంత కలెక్టరుగారు చెప్పినసంగతులు శ్రీ వేంకటరాజుగారు కూలీలకుచెప్పారు. కూలీలు పడుచున్న కష్టాలు తాము స్వయంగా చూస్తున్నామనిగవర్నమెంటువారు యిప్పటికి రు 1200 విలువగల బియ్యం పరవలబల్ల నష్టపడ్డవారికి పంచిపెట్టారనీ యింకా 400 రూపాయలు యిప్పించవలసినదిగా గవర్నమెంటుకు వ్రాశామనిగవర్నమెంటువారు వ్రాస్తానన్నారనీ తెలిసినవారు గవర్నమెంటుకు వ్రాస్తానన్నారనీ తెలిసినవారు గవర్నమెంటుకు వ్రాస్తానన్నారనీ తెలిసినవారు గవర్నమెంటు చేస్తుందనిన్నీ చెప్పారు.

కలెక్టరుగారుచెప్పిన సంగతులు విని కూలీలు కొంతవరకు తృప్తిపడి ప్రశాంతముగా ఎవరి గ్రామములకు వారు వెడలిపోయిరి. కాని పాలకొల్లు, నర్సాపురం గ్రామాల్లోని ధాన్యం, చెండి, బంగారు మారువాడికొట్లు భయంచేత మూసివేసిరి.

* * *

ఆంధ్రఘార్వర్డ్బ్లాకు సభ్యులు శ్రీ యార్రమల్లి నరసింహారావుగారికేసు యీ నెల 14 వ తారీకున వాయిదా వేయబడెను. (స్వ. వి.)

పులినిచంపిన గ్రామకరణం

పులివాతబడిన ఒక కుర్రడు ప్రమాదావస్థలో నుండుట

దుమ్మగూడెం (గోదావరి), సెప్టెంబరు 14:—

నిన్నటిరోజు వుదయం మొదలు చిన్న నల్లబెల్లి గ్రామసమీపంలో రోడ్డుప్రక్కవున్న చిన్న పొదలలో హాగాయుండి దారిన వచ్చిపోయే మార్గస్థులు నలుగురిని గాయపరచి బీభత్సము గలిగించిన పెద్దపులిని సాయంకాలం సుమారు నాలుగు గంటలకు దుమ్మగూడెం గ్రామకరణం శ్రీ సోమరాజు పురుషోత్తమరావుగారు బెల్లి శీలమీద నుంచి తమ తుపాకితో కాల్చి చంపినందుకు వీరి ధైర్యసాహసములకు కొనియాడదగియున్నవి. పులి చేత గాయపడినవారిలో తల తొలుకబడిన వొక కుర్రవాడు ప్రమాదావస్థలో నున్నాడు. మిగిలిన ముగ్గురికి స్వల్పగాయములు మాత్రమే తగిలినవి. పులి దాగియున్న స్థలం కనిపెట్టి పరవతోలుటలో మిక్కిలి సహాయంచేసిన నల్లబెల్లి గ్రామస్థులు, కోయలు, దుమ్మగూడెం పోలీసువారు మిక్కిలి ధైర్యము చూపినందుల కభినందనీయులు. (సి. వి.)

గుంటూరుజిల్లాబోర్డు సభ్యత్వము

తెనాలి, సెప్టెంబరు 14:—

గుంటూరుజిల్లాబోర్డులో నల్లాడుతాలూకా మాచర్ల బెల్దార్తి నియోజకవర్గపు సభ్యత్వస్థానము ఖాళీవచ్చినది. ఈ స్థానమునకు కాంగ్రెసు పక్షమున అభ్యర్థులుగా నుండగోరువారు, ది 20-9-40 వ తేదీన సాయంత్రం 6 గంటలలోగా తమ దరఖాస్తులతోబాటు రు 60 లు గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యాలయము, తెనాలినందు దాఖలు చేయవలెను. అని గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటించుచున్నారు.

విమానదాడి

(8 వ పేజీ తరువాయి)

పోల్చి చూచినచో నేటిరాత్రి జరిగిన నష్టము స్వల్పమని తెలియుచున్నది.

విమానదాడులు ప్రారంభమైన మొదటి కొలది గంటలలో శత్రు విమానములు నిర్ణీత కాలము లో క్రమము తప్పకుండ వచ్చుచుండెను. అవి రాగానే విమాన విధ్వంసక ఫిరంగులు కాల్చబడెను. విమానముల శబ్దము హెచ్చుగా నున్నప్పుడు సర్చి లైట్లు ఉపయోగింపబడెను. రాత్రి గడచిన కొలది లండను మధ్యభాగమున ఫిరంగి మోత ఉత్కట మయ్యెను. చాలచోట్ల బాంబులు వేయబడెను.

శనివారము రాత్రి నష్టము స్వల్పము

శుక్రవారము రాత్రి లండనుకు జరిగిన నష్టము కంటె శనివారము రాత్రి నష్టము చాలతక్కువ అని విమానశాఖ ప్రకటనము తెలుపుచున్నది. ఒక బాంబరు అప్పుడప్పుడువచ్చి బాంబులువేసెను. కొన్ని లండను మధ్యభాగములోనికిగూడ రాగలిగెను. చాలబాంబులు లండను పేటలలోను, పరిసరప్రాంతములలోను వేయబడెను. రెండుప్రదేశములలో యిండ్లపై బాంబులపడెను. నగరములో నొకయిల్లు అంటుకొనెను. అగ్ని యిప్పుడు చల్లార్చబడినది.

మిడ్లెండులో నొకపట్టణముపై చిచ్చుబాంబులపడగా చాలయిండ్లు యెక్కువగా నష్టపడెను. జననష్టముమాత్రము స్వల్పము. ఇతర ప్రాంతములలో నష్టము స్వల్పము, మరణములు కొద్ది అని తెలియుచున్నది. నిన్నమన పైటర్లు మరి 7 విమానములను, అనగా మొత్తము 18 విమానములను నాశముచేసెను. 9 బ్రిటిష్ విమానములు నష్టమయ్యెను. వీరిలో 6 గురు విమాన చోదకులు క్షేమముగా నున్నారు.

రోగులకు ప్రమాదము తప్పుట

లండను ఆసుపత్రు లన్నిటిలోను, పెద్దది, కడు ప్రాచీనమైన ఆసుపత్రిపై నేటిరాత్రి బాంబులపడెను. కాని రోగులు తప్పించుకొనుట చైవచిత్రము. మెడికల్ బ్లాకుమధ్యగుండ నొక బాంబు చొచ్చుకొనివచ్చెను. దానివలన యిరు ప్రక్కలనున్న వార్డులకు నష్టము కలుగలేదు. అదృష్టవశమున రోగులు వార్డులలోనుండి క్రింద రక్షణశాలలకు గొంపోబడియుండి, కొంతమంది రోగులు, ఒక మెడికల్ ఆఫీసరుగారు పడిరి. మెడికల్ బ్లాకు పూర్తిగా పడిపోయెను.

జర్మనుల విమానయుద్ధ తంత్రము

రూటరు విమానవిలేఖరి ఈక్రిందివిషయములు తెలుపుచున్నాడు:—

ఒకసారి ఒక్కొక్క విమానమును, తరువాత విమాన సమూహములను జర్మనులు పంపుచున్నారు. తేటు విమానములు దేశము చూచుటకు వీలుగాను, ఆకసము మేఘావృతమగుట చేతను యట్లు చేయబడుచున్నదని చెప్పబడుచున్నది. కాని యిట్లు చేయుటకు యితర కారణములు గూడ నుండవచ్చును. జర్మనువిమానములను బ్రిటిషువారు విశేషముగా పడగొట్టుటవలన తమ విమానదళమును క్రొత్తజట్లుగా నేర్పరిచి పంపుటకు కొంత వ్యవధి కావలసియున్నది. అందుకుగాను వారు ఒకవాడు ఒక్కొక్క విమానమునుమాత్రమే పంపి, తరువాత జట్లు జట్లుగా పంపుచుందురు. అదిగాక గోరింగు మొదటివరుస విమానముల నన్నిటిని ఉపయోగించుకొనివాడని గూడ తెలియుచున్నది. హిట్లరు ఇంగ్లండుపై దాడివెడలుచో జర్మను విమానదళమును బ్రిటిష్‌వారు ఓడించి తరిమివేయుదు రనుట స్పష్టము. నేటిరాత్రి బ్రిటిష్ విమానములు శత్రువుకు అపరిమితమగు నష్టము కలుగజేసెను. ఇది హిట్లరుకు మరియొక దెబ్బ. హిట్లరు ఇంగ్లండుపై యెత్తివచ్చుచో నతనికి జయము కలుగనను ఆశలు లేవు.

ఛానెల్ రేవులపై బ్రిటిష్‌విమానములు

లండను, సెప్టెంబరు 15:—

గత శనివారము రాత్రిబలీయమగు బ్రిటిషుబాంబర్లదళము ఛానెల్ రేవుల యందలి వ్యాపారసాధనలపై సప్లయిసాధనలపై, సైనిక సామగ్రిపై బాంబులువేసినట్లు విమానమంత్రివర్గమువారి ప్రకటనము తెలుపుచున్నది. సప్లయిలకుగాను శత్రువు ఉపయోగించు యితర కేంద్రములపై గూడ బ్రిటిషువిమానములు బాంబులు వేసెను. ఆంట్వర్ప్, ఆస్టెండు, ఫ్లషింగు, డన్‌కర్కు, కెలే, బోలోను తీవ్రముగా బాంబువేయబడెను. ఆసన బ్రక్, మాన్‌హీం, ఆకెన్, హామ్, క్రెఫెల్డు బ్రసెల్స్‌పై బాంబులు వేయబడెను. మరియు డన్, ఆహాస్, సండరస్, హైస్, వెస్టు హోఫెన్‌లపైగూడ బాంబులు వేయబడెను. క్రిందినుండి విమాన శతఘ్నికలు ప్రేల్చబడుచున్నను, వాతావరణస్థితి బాగులేక పోయినను మన పైమానికులు తమపనిని బాగుగా నిర్వర్తించిరి. ఆస్టెండు హార్బరులో చాల నావలు కనబడెను. ఈ హార్బరులో నిటీవల రక్షణ యేర్పాటులు చాలవరకు బలపరుపబడియుండెను. వానిలో చాల పెలుపలి హార్బరులో నుండెను. వానిపై గూడ బాంబులు వేయబడెను.

ఆంట్వర్ప్‌నందలి రేవుస్థలములకును, కాన్‌గ్రెజ్ నందలి ఫిరంగులకును, చాల నష్టము కలిగింపబడెను. చాల విమానవిశ్రాంతి స్థానములుగూడ నష్టపరుపబడెను. మన విమానములలో నొకటి కనబడలేదు.

కూల్చబడిన జర్మను విమానములు

లండను, సెప్టెంబరు 15:—

విక్టోరియా, కెన్నింగటన్, స్ట్రేథామ్ ప్రాంతములలో జర్మనుబాంబర్లు నేలపడగొట్టబడెను.

నేను రాజప్రతినిధినిసందర్శించెదను

మీ పక్షమున కాంగ్రెసు తీర్మానాన్ని వివరించెదను

కాంగ్రెసుసంఘ సభలో మహాత్ముని ప్రకటన

(5 వ పేజి తరువాయి)

దొరతనంవారు యీయుద్ధంలో వోడిపోవాలని కాంగ్రెసువారు కోరడంలేదు. దొరతనంవారికి నష్టం కలగవలెనని కాంగ్రెసువారెన్నడూ కోరరు. ఈ యుద్ధంలో కాంగ్రెసువారు దొరతనంవారికి సహాయం చేయజాలరు. కాని బ్రిటను దొరతనంవారి కిప్పుడు ప్రబలతమమైన కష్టకాలం సంప్రాప్తమయింది గనక యిటువంటి సమయంలో కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించరు. శత్రువులకు చిక్కులు కలిగినప్పుడు ప్రతీకారంచెయ్యడం సత్యాగ్రహ సిద్ధాంతానికి కేవలం విరుద్ధం. మేము మా శక్తిమీద ఆధారపడే స్వరాజ్యమును సంపాదిస్తామేగాని దొరతనవారి బలహీనతపై ఆధారపడి స్వరాజ్యమును సంపాదించము. అందువల్ల నీ ప్రస్తుతసమయంలో మేము దొరతనంవారికి చిక్కులను కలిగించమని చెప్పాము.

ఇండియాకు యుద్ధంతో సంబంధం వుందనడం గొప్ప పొరపాటు

ఇండియాలో ప్రజల హక్కులను కాపాడడానికి తమకు స్వాతంత్ర్యం వుందని కాంగ్రెసువారు నమ్ముతున్నారు. యుద్ధాన్నిగురించి తమ అభిప్రాయమును స్పష్టంగా తెలుపడానికి కాంగ్రెసుకు హక్కువుండాలి. రాష్ట్రీయ స్వపరిపాలనం యేర్పడ్డరాష్ట్రాలలో మంత్రివర్గాలతోను శాసనసభలవారితోను ఆలోచించి వారి ఆమోదమును పొందకుండానే ఇండియాను యుద్ధంతో సంబంధం వుందని ఇండియా దొరతనంవారు ప్రకటించారు. ఇది మిక్కిలి గొప్ప తప్పని యుద్ధంవిషయంలో ఇండియా తమ పక్షంలోనేవుందని దొరతనంవారేలాగు చెప్పగలిగారు? ఇండియా దొరతనంవారీలాగు చేయడంవల్ల రాష్ట్రీయ స్వపరిపాలనం పట్టిబూటకమే అని కాంగ్రెసువారు తెలుసుకున్నారు. అలదువల్లనే కాంగ్రెసు మంత్రులందరు రాజీనామాలు నిచ్చారు.

భారతపార్లమెంటు రాజప్రతినిధికి నిరంకుశాధికారం

ఇండియాలో యేర్పడే పార్లమెంటులో అన్ని పార్టీలవారి ప్రతినిధులున్నూ, అన్నిమతాలవారి ప్రతినిధులున్నూ కూడా వుంటారు. మైనారిటీ వదలినవారి కందరికి వోటింగుహక్కు వుంటుంది అని కాంగ్రెసువారి రిదివరకే ప్రకటించారు. స్వపరిపాలనాధికారం దేశీయులకందరికీ కూడా కలుగవలెనని కాంగ్రెసువారు కోరారుగాని వక్కకాంగ్రెసుకుమాత్రమే నిరంకుశాధికారం కలగవలెనని కాంగ్రెసువారు కోరలేదు. ఇప్పుడు ఇండియాలోవున్న 33 కోట్లమందిప్రజలమీదా బ్రిటను దొరతనంవారు రాజప్రతినిధికి నిరంకుశాధికారం యిచ్చారు. వక్క వ్యక్తికి యిటువంటి నిరంకుశాధికారం యెందుకియ్యాలి? దీని కెవరైనా సహించగలరా? ఇప్పుడు రాజప్రతినిధిగావున్న లినలిత్‌గో ప్రభువుగారు నాకు స్నేహితుడు. వ్యక్తి పరంగా నాకు యీప్రభువుమీద యేవిధమైన ద్వేషమూలేదు.

కాంగ్రెసుకు బలమధికమగుట

యుద్ధమును గురించి యిప్పుడు తమ అభిప్రాయమును తెలుపడానికి కాంగ్రెసుకు స్వాతంత్ర్యం వుండాలి. భారతీయులు జీవించగలగడానికి ముఖ్యంగా జరగవలసిన పనులను గురించి కాంగ్రెసువారు తమ అభిప్రాయమును స్పష్టంగా తెలుపుతారు. మాకిప్పుడే స్వరాజ్యం కావాలని కాంగ్రెసు వారడగడ లేదు. బ్రిటిషువారి స్వాతంత్ర్యానికే భంగంకలిగేస్థితి యేర్పడెప్పుడు తమదేశంలో వెంటనే స్వరాజ్యమును యేర్పరచవలెనని కాంగ్రెసువారు బ్రిటను దొరతనంవారిని యేలాగు కోరుతారు?

మాకు మీరు సహాయంచెయ్యండని దొరతనంవారు కాంగ్రెసువారిని కోరుతున్నారు కాని ప్రస్తుత స్థితిలో తాము సహాయం చేయజాలనందుకు కాంగ్రెసువారు చాలా విచారిస్తున్నారు. యుద్ధం ప్రారంభమయి ఒక సంవత్సరమయింది. ఈ సంవత్సరంపాటూ కాంగ్రెసువారు వోపికపట్టారు, అందువల్ల కాంగ్రెసుకు బలం చాలా అధికమయిందనే నేను నమ్ముతున్నాను: ఇందువల్ల నాకు బలం చాలా అధికమయింది.

కాంగ్రెసువారి త్యాగం

పూనాలో భారతకాంగ్రెసు సంఘంవారు చెసుకచేసిన తీర్మానంలో దొరతనంవారికి చేసిన సూచనలలో వారు అత్యధికమైన త్యాగమును చూపించారు. అంతకంటె యెక్కువత్యాగమును కాంగ్రెసువారు చేయడం అసంభవం. జర్మనీ, ఇటలీ, జపాను మొదలైన దేశాలవారికి నే నెంతమాత్రం భయపడను. సత్యాగ్రహతత్వమును బాగా అవగతం చేసుకొన్నవానికి లేశమైనా భయం వుండదు.

యుద్ధంయొక్క స్థితి

ఈయుద్ధంలో బ్రిటిషువారు వోడిపోవాలని నే నెంతమాత్రం కోరడంలేదు. బ్రిటిషువారికి జయం కలగవలెనని నేను కోరుతున్నాను. ఈ యుద్ధంలో బ్రిటిషువా రధికమైన ధైర్యమును చూపుతూవున్నందుకు నేను వారిని ప్రశంసిస్తున్నాను. బ్రిటిషువారు యిండియానుంచి వెళ్లిపోయిన తరువాత నన్ను కాపాడుకొనే శక్తి కూడా నాకు లేవపోయినట్టయితే నాకు స్వాతంత్ర్యం యిమ్మని కోరడానికి నాకు లేశమైనా హక్కులేదని నేను వారికి తెలియజేస్తున్నాను. ఈయుద్ధం అతిదారుణంగా జరుపుతూవుంది. ఈ యుద్ధమును జరుపుతూవున్నపద్ధతి కేవలం కిరాతకపద్ధతిగానే వుంది గాని నాగరికపుపద్ధతిగా వుండలేదు. అందువల్ల భారతీయులు యీ యుద్ధంలో బ్రిటిషువారికి సహాయం చెయ్యజాలరు. యూరపుఖండ వాసులకందరికీ మేలు కలుగవలెననే నేను కోరుతున్నాను. యూరపులో అన్ని దేశాలవారున్నూ యేకీభవించి శాంతంగా జీవించవలెనని నేను కోరుతున్నాను. వారందరు వక్క ఖండానికిన్నీ వక్కజాతికిన్నీ వక్కమతానికిన్నీ చేరినవారే. ఇండియాను జయించడానికి యీ యుద్ధం ప్రారంభంకాలేదు.

మందహాసంచేస్తూ శత్రువుల నెదిరించుట

ఇండియా భారతీయులదే. అది యెల్లప్పటికి భారతీయులకే చెందివుంటుంది. విదేశీయులెవరైనా యిండియామీదికి యుద్ధానికివస్తే సత్యాగ్రహియైన నేను మందహాసంచేస్తూ వారి నెదిరిస్తాను. నవ్వుతూ నేను ప్రాణాలను కూడా వారికర్పిస్తాను. ఇండియామీదికి యుద్ధానికి వచ్చినవారిని నేను ద్వేషించను.

సెంటుపాల్సు కెత్రడ్రలుమీద బాంబులు

ఇండియాలో ఒక దేవాలయంమీదగాని వక మసీదుమీదగాని శత్రువులు బాంబులు వేశారన్న వార్త వింటే నా కెటువంటి విచారం కలగుతుందో అటువంటి విచారమే జర్మను విమానాలు లండనులో సెయింటుపాల్సు కెత్రడ్రలుమీద బాంబులు వేశాయన్నవార్త వినడంవల్ల నాకు కలిగింది. ఈ కెత్రడ్రలు బహు ప్రాచీనమైనది. దీనికి సంబంధించిన ప్రాచీనసంప్రదాయ గాథలు చాలా వున్నాయి. దీని నిర్మాణశాస్త్రం అత్యద్భుతంగా వుంది. అటువంటి యీ పవిత్రస్థలమును నిర్మూలించడానికి జర్మనుల విమానాలు ప్రయత్నించడం కంటే దారుణమైన కార్యం మరేదీ వుండదు.

బ్రిటిషు వారికి పరాజయం కలగదు

ఈ యుద్ధంలో బ్రిటిషువా రత్యధికమైన ధైర్య సాహసాలను చూపుతున్నారు. వారి పట్టుదల నిరుపమానంగా వుంది. జర్మనులు లండను నగరమును మాత్రమే కాకుండా ఇంగ్లాండు దేశాన్నంతా కూడా వశపరుచుకో గలిగినా వారు బ్రిటిషువారిని జయించజాలరు. బ్రిటిషు సామ్రాజ్యంలో చాలా దేశాలున్నాయి. కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలండు మొదలైన దేశాలలోనుంచి బ్రిటిషువారు తమ సామ్రాజ్యమును కాపాడుకొనడానికి ప్రయత్నించేస్తారు.

భారతీయుల ముఖ్య కర్తవ్యం

బ్రిటిషువారు చిక్కులలోతగులుకున్నారన్న కారణం వల్ల భారతీయులు తాము నిర్ణయించుకున్న పద్ధతిని వదలజాలరు. భారతీయులు ప్రపంచాని కంతటికీ వక గొప్ప విషయమును బోధించవలసి వుంది.

భావికర్తవ్యం

కాంగ్రెసును వడిపించే బాధ్యతనుమీరు మళ్లీ నా తలపైని వేశారు. ఇటుపైని అసహాయోద్యమముతో సత్యాగ్రహముతో ప్రారంభించ పలసి వుంటుంది. నేను ముందు చేయవలసిన పని యేలా వుండవలెనో నాకే ఇంకను స్ఫురించడం లేదుగనక దానినిగురించి నేనిప్పుడు మీకేమీ చెప్పలేను. చీకటిలో తడుముకుంటూ వున్నవానిని మీరు నాయకునిగా యేర్పాటు చేశారు. దొరతనంవారితో సమాధాన పడడానికి యీతీర్మానంలో కూడా చాలా అవకాశం వుందన్న అనుమానం మనస్నేహితులలో కొందరికి కలిగింది. అటువంటి అవకాశంవుందన్న మాట నిజమే అని నేను వారికందరికీ స్పష్టంగా చెబుతాను.

రాజప్రతినిధితోను సంభాషించదలచుట

ఈతీర్మానం తీసుకొని నేను రాజప్రతినిధి వద్దకు వెళతాను. ఇప్పుడు కాంగ్రెసు అంతరించిపోవడానికి తగిన పరిస్థితులు కలుగలేదా? మేము అహింసా సిద్ధాంతానికి భంగం కలిగించకుండా యుద్ధాన్నిగురించి మాఅభిప్రాయాలను తెలుపడానికి మాకు స్వాతంత్ర్యం వుండవలెను. దౌర్జన్యం చెయ్యండని ప్రజలకు బోధించే వారినందిరిని దొరతనంవారు అరెస్టు చేయవలసిందే. రాజకీయంగా భారతీయులకు నాశనం కలిగే పరిస్థితులు యేర్పడ్డప్పుడు మేము మౌనం వహించడానికి వీల్లేదు. ఇండియా ఒకపెద్ద ఖండంవంటిది గాని వక చిన్నదేశంకాదు. అహింసవల్ల యిండియాకు స్వరాజ్యంలభించినట్టయితే అహింసలోగల అద్భుతశక్తిని భారతదేశం ప్రపంచంలో అన్నిదేశాలవారికి కూడా తెలియజేస్తుంది. ఇప్పుడు యూరపు కేవలం కిరాతకులవలెనే మహాదారుణంగా యుద్ధంచేస్తూవున్న దేశాలవారుకూడా భారతీయులవల్ల అనేకవిషయాలను నేర్చుకోవలసి వుంటుంది. వారు చాలాధైర్యంగా పోరాడుతున్నారు. ప్రజలను నాశనంచేయడానికి కొత్తగా చాలామారణయంత్రాలను కనిపెడుతున్నారు. కాని వారు వివేకమును పూర్తిగా పోగొట్టుకున్నారు. వారికి ఇండియా అనేకవిషయాలను బోధించవలసివుంది. మీరు మీజ్ఞానమును వివేకమును ప్రపంచశాంతికోసమున్ను విశ్వమానవ సంఘంయొక్క సౌఖ్యంకోసమున్ను వుపయోగించాలిగాని యిటువంటి రాక్షసకృత్యాలను చేయడానికి వినియోగించకూడదని నేను హిట్లరుతోను, ముసులినీతోను స్టాలినుతోను చర్చిలుతోను కూడా చెబుతాను అని నేను రాజప్రతినిధికి తెలియజేస్తాను.

వ్యష్టిసత్యాగ్రహం

మీరిప్పుడు యేమిచేయాలో నేను చెప్పలేనుగాని మీరిప్పుడేమిచేయగూడదో చెప్పగలను. ఇప్పుడు దేశంలోసమష్టిసత్యాగ్రహమును ప్రారంభించగూడదు. వ్యష్టి అనగా ఎవరో కొందరు వ్యక్తులు సత్యాగ్రహం చెయ్యడం విషయంలో కూడా నేనింకా ఆలోచిస్తూనేవున్నానుగాని దేనిని నిర్ధారణ చేసుకోలేదు. ఏదో ఒకటి నిర్ధారణగా నాకు తట్టగానే నేను దానిని మీకందరికి తెలియజేస్తాను. అది సాధ్యమవుతుందనే నేననుకుంటున్నాను. నాకేదీ తట్టకపోయినట్టయితే అప్పటికి మౌలానా అజదుగారు ఖైదులో వుండకుండా స్వేచ్ఛగా నే వున్న యెడల నేనుగీవారితో ఆలోచిస్తాను. మౌలానాగారు చెరసాలలో వుంటే నేను కూడా చెరసాలకు వెళ్లి ఆయనతో మాట్లాడుతాను.

నేను చేసిన పనినిగురించి మీకు తప్పకుండా తెలియజేస్తాను. నాకు అధికమైన బలమును, ధైర్యమును, విజ్ఞానమును అనుగ్రహించవలసిందని మీరందరూ కూడా భగవంతుని ప్రార్థించవలెను. భగవదనుగ్రహమున్ను భగవత్ప్రేరణయున్ను కలిగితే గాని యీ గొప్ప బాధ్యతను అల్పశక్తుడనైన నేను సరిగా నెరవేర్చజాలను" అని మహాత్ముడు చెప్పాడు.

మహాత్ముడు ఆవేశంతో మాట్లాడుట

అహింసనుగురించిన్నీ భగవంతునిగురించిన్నీ మహాత్ముడు మాట్లాడినప్పుడు మహాత్మునిలో ఉత్సాహం చాలా అధికమయింది. వాగ్ధాటి అధికమయింది. మామూలుకంటే ధ్వని కూడా చాలా హెచ్చింది. అలవాటు ప్రకారం ఎడమచేతిని తిప్పుతూ మహాత్ముడు చాలా చురుకుగా మాట్లాడాడు. మధ్యమధ్య చలోక్తులను పలుకుతూ సభ్యులందరూ చాలాసారులు బిగ్గరగా నవ్వేలాగు చేశాడు. సభ్యులందరూ నిశ్శబ్దంగాను మిక్కిలి శ్రద్ధగాను విన్నారు.

బొంబాయి, సెప్టెంబరు 15:—

మహాత్మాగాంధిగారు అఖిలభారత కాంగ్రెసుసంఘసభలో హిందీలో మాట్లాడినతర్వాత ఆంగ్లభాషలో చేసినఉపన్యాసము:—

"మీకుతుచించియుండని అనేకవిషయములు చెప్పినను ఓపికతో నాఉపన్యాసము విన్నందుకు చాలా కృతజ్ఞుడను. రానున్న మహాకార్యములో సహచరులగ పనిచేయవలసినవారికి నామాటలవల్ల అప్రియము కలిగించుట నాఉద్దేశ్యము కాదు. కొద్దివాక్యములలో నేను చెప్పవలసినదానినిచెప్పి ముగించుట కీసందర్భమున నాకుపాయము కనుపించుటలేదు. కార్యభారము వహించితిని గనుక వివరముగ ఉపన్యసించి నా భావములను మీకు విశదపరుచుట నాకర్తవ్యము. ఉపన్యాసము తయారుచేసికొనిరాలేదు. మాట్లాడుధోరణిలో భావములు వాటంతట అవి ప్రస్ఫుటము కాగలవు.

చరతుకోరకుండ యుద్ధసహాయము

నామనస్సులో చాలాకాలమునుండి మెదలుచున్న భావముతో ఈఉపన్యాసము ప్రారంభించెదను. యుద్ధము ప్రారంభము కాగానే వైస్రాయిని కలిసికొనుటకు సిమ్లా పోయి అనంతరము, కాంగ్రెసుప్రతినిధిగా నాకుండ వ్యక్తి హోదాలో ఒకప్రకటన చేసితిని. కాంగ్రెసు నాతో ఏకీభవింపకపోయినప్పటికిగూడ ఆ ప్రకటనప్రకారమే ఇప్పుడుగూడ నేను నడుచుకొనుచో చాలా బాగుండునని మిత్రుడొకడు నాకు జ్ఞాపకముచేసెను. కాంగ్రెసు కార్యభారమును నెత్తిమీద పెట్టుకొనవలసివచ్చిన ఈఘట్టములో, ఆప్రకటనను జ్ఞప్తికి తెచ్చుకొని, కాంగ్రెసునుండి విరమించుట మంచిపనియని ఆ మిత్రుని అభిప్రాయము. అతనిపట్ల నాకు చాలా గౌరవము కలదు. నేనప్పుడు చేసిన ప్రకటనను ఇప్పుడు విస్మరించలేదు. ఆ ప్రకటన చేసినందుకు విచారపడుటయు లేదు. చరిత్రలో జరిగిన విషయములే మరల జరుగుచుండునను ఆంగ్లసామెతప్రకారము ఇంకొక వైస్రాయి అధికారమునకు వచ్చి, వెనుకటి సందర్భమే మరల ఉదయించుచో, మరల ఇట్టిప్రకటనే కావింతునను నమ్మకము నాకున్నది. వైస్రాయితో నేను వ్యక్తిపరముగా మాట్లాడినప్పటికి, నాలోనున్న కాంగ్రెసు తత్వమే ఆ పలుకులను పలికింపజేసెను. అది యట్లుండగా వైస్రాయి మాట్లాడుటకు తర్వాత నన్ను పిలువనంపలేదు. ఏలనగా నేను వ్యక్తిపరముగా తప్ప, కాంగ్రెసు ప్రతినిధి

(6 వ పేజీ చూడుడు)

సూర్యోదయమప్పుడు

"టీ" మీద దృఢముగా నమ్మకముండనిమ్ము. వేకువజామునందైనను, నాటి పనితీరిన సమయమునను మీకుపకారియైనది. పనిచేయుచున్నను, విశ్రాంతికాలమునను శ్రమ పరిహారమును, చులకనయు టీ యిచ్చుచున్నది. ప్రొద్దుననుంచి సాయంకాలమువరకు యెన్నిసారులైనను టీ పుచ్చుకొనుడు. అందుచే పరమసుఖమనుభవింతురు.

టీ చేయు క్రమము

శుద్ధమైన వేడినీరు. కొంచము వేడిచేసిన శుద్ధమైనపాత్ర. ఒకస్పూన్ టీ యొక్కొక్కరికిన్ని, మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలో వేసి, బాగుగా మరుగుచున్న నీటిని పోయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్చవలెను.

సూర్యాస్తమయ మప్పుడు

ఇంకా వెలుతురు తగ్గ మచ్చునో తెలుపునా

1. చలి లేనప్పుడు.
2. భోజనము తిని 11 గంటలకు.
3. మధ్యాహ్నము భోజన మప్పుడు.
4. రాత్రిభోజనమప్పుడు.

ఎప్పుడైన ఎక్కడైన

తేనీరు త్రాగవచ్చును

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది

హిందూదేశపు తేయాకులలో క్లెల్ అత్యుత్తమమైనది

LIPTONS WHITE LABEL TEA

LIPTON'S

లిప్‌టన్సు వైట్ లేబిల్, టీ గరల్, జాకూజా తేయాకులు

LTK 21 B.

వివేకపరులకు సలక్షణముగా పనిచేయుగడియారములు

కొత్త కాలిబ్రే A-2"
వెస్టుఎండ్ ఎవర్ బ్రైట్ స్టీల్ రు 47
రోల్డుగోల్డు 10 సం॥ నాణ్యత రు 57
9 క్యారట్ అంతా బంగారం రు 101
18 క్యారట్ అంతా బంగారం రు 165

పూర్తిగా మీ సొమ్ముకు సరియైన మంచి విలువగలది.

కొత్త కాలిబ్రే "D-2" వెస్టుఎండ్ ఎవర్ బ్రైట్ స్టీల్ రు 47
రోలుగోలు 10 సం॥ నాణ్యత రు 57
18 క్యా॥ పూర్తి బంగారం రు 150

పెద్ద క్యాటలాగు ఉచితముగా పంపబడును. మీకు కావలసినది ఎంచుకొనుడు.

కొత్త కాలిబ్రే "B-2"
రోల్డుగోల్డు 10 సం॥ లు నాణ్యత రు 57
18 క్యారట్ పూర్తి బంగారము రు 160

వెస్టుఎండ్ వాచి కంపెనీ, బొంబాయి, కలకత్తా.

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ భాద్రపద బహుళ కృష్ణపక్షము
సెప్టెంబరు 17 మంగళవారం
బహు కృ ప్ర రా 8-29 ఉ భా తె 3 36 వర్జం వ 11-48 మొ 1-29 తు. మహాలయపక్ష రంభము.
బహు ద్వితీయ సెప్టెంబరు 18 బుధవారం
బహు ద్వి రా 10.34 రేవతిపూర్తి వర్జం సా 4-54 మొ 6-40 తు.

ఆంధ్రపత్రిక
1940-వ సం॥ సెప్టెంబరు నెల 16 తేది
సోమవారము

మహాత్ముని నాయకత్వము

కాంగ్రెసు వర్కింగు కమిటీ చేసి అంగీకరింపబడి అ. భా. కాంగ్రెసు సంఘమునందు నిన్న ప్రవేశపెట్టబడిన తీర్మానము మరియొకవారి గాంధిమహాత్మునకు నాయకత్వ మొసంగుచున్నది ఆయన బోధించుచున్న అహింసా తత్వమునే భారత స్వరాజ్య సంపాదనమునకును తత్పోషణమునకును, సాధ్యమైనంతవరకు దేశమునందేర్పడు నల్లరుల నణచుటకును, బైటినుండి వచ్చెడి దాడి నెదుర్కొనుటకును ఉపయోగించునటుల నంగీకరించినది.

కాంగ్రెసు వర్కింగు కమిటీ యిదివరలో మహాత్మునిపై గల కార్యనిర్వహణ భారమును దొలగించినపుడు అహింసను రాజ్యాంగమునం దాచరణలో బెట్టుట అసాధ్యమని యెంచియే అట్లు తీర్మానించెను. ఆ తీర్మాన విశేషములను శ్రీ రాజగోపాలాచారిగారు దేశమంతటను తిరిగి ప్రబోధించిరి. ఢిల్లీ, పూనా తీర్మానముల జేయుటలో నాయన ప్రతిభయే పనిచేసెను. సర్దారు పటేలుగూడ మారిపోయెను. నేడు ఆ వర్కింగు కమిటీ సభ్యులే తిరిగి మహాత్ముని అహింసా విధానమున సంపూర్ణ విశ్వాసమును వెల్లడించుచు ఆయనను నాయకత్వము వహించవలసినదిగా కోరుటకు ఆయన యిష్ట ప్రకారము తీర్మానము జేయుట కొప్పుకొనిరన్న, విచిత్రముగనే గాన్పించును. దీనినిబట్టి చూడగా, కాంగ్రెసు నాయకులకే అహింసయందు పరిపూర్ణ విశ్వాసమున్నదా యని సందియము గలుగుచున్నది. గాంధి మహాత్ముని నాయకత్వము అంహింస పోయినవను భావము కలుగకున్న, కాంగ్రెసు నిర్ణయముల కట్టి పాటు కలిగియుండదు. బ్రిటను అతి అలుసుగా జూచి యుండదు. జాతీయ ప్రభుత్వ నిర్మాణమును జేయుటకు కాంగ్రెసు అంగీకరించుట యున నెడిదో రాజగోపాలాచారిగారివంటి వారు చేసిన వ్యాఖ్యానములైనను వారి వైఖరిలో మార్పుకలుగజేయలేదు. తుదకు గాంధిమహాత్ముని నాయకత్వమే శరణ్యమైనది. ఇప్పటికైనను సంపూర్ణముగ అహింసయందు నమ్మకమున్ననే ఆయన కార్యక్రమము నెరవేరగలదు. అందుచేతనే గాంధి మహాత్ముడు నిన్న అఖిలభారత కాంగ్రెసుసంఘమునందు తీర్మానముపై మాట్లాడుచును కాంగ్రెసుసభ్యులనుద్దేశించి యిట్లుచెప్పిరి:

"అహింసలో నమ్మకము లేకపోయినను కాంగ్రెసులో చేరితిమన్న పొసగదు. మనస్సులో దౌర్జన్యము పెట్టుకొని కాంగ్రెసు ప్రతినపత్రము లెట్లు సంతకము చేయగలరు? అహింసావిధానమును సంపూర్ణముగ ననుష్ఠించవలెననియే నేను కోరుచున్నాను. అది ఒక విధానముగా నున్నంతకాలము ధర్మముగనే ఉండగలదు ..... కాంగ్రెసులో నుంచి రాజీనామాపెట్టిపోయిన యెడల యీబంధనముండదు. స్వతంత్రముగ సంచరింపవచ్చును."

ఈ మాటల ప్రాముఖ్యమును కాంగ్రెసుసభ్యు లందరును దెలుసుకొన్నపుడే గాంధిమహాత్ముడు తలపెట్టిన యుద్యమము సఫలము కాగలదు. భారతదేశ స్వాతంత్ర్యమును లభ్యము కాగలదు.

అయితే ఆయన నాయకత్వమున జరుగనున్నదేమి, భవిష్యత్కార్యవిధాన మెటుల జరుగవలెనను సంశయములనుగూర్చి గాంధిమహాత్ముడు నిన్న అ. భా. కాంగ్రెసుసంఘ సమావేశమున దెల్పినభావములకును, కాంగ్రెసు నిర్ణయమునకును బ్రిటిషు ప్రభుత్వమే సంపూర్ణ బాధ్యత వహించవలసి యుండును. భారత రాజ్యాంగ ప్రతిష్టంభమును దొలగించుటకు కాంగ్రెసు గాంధిమహాత్ముని నాయకత్వమును వదలుకొని పూనాలో నట్లు తీర్మానించినను బ్రిటిషు ప్రభుత్వము భారతదేశస్వాతంత్ర్యము నంగీకరించుటకిష్టము లేక యెన్నియో ప్రతిబంధకముల జూపెను. కాంగ్రెసుయొక్క అస్తిత్వమునకే భంగము గలుగజేయు పద్ధతి నవలంబించెను. ఈ పరిస్థితిని కాంగ్రెసులో నాత్మగౌరవము గలవారెవరును సహింపజాలరు. దాదాపు 40 కోట్లమంది వాక్స్వాతంత్ర్యము లేక, మనస్స్వాతంత్ర్యమైనను లేకుండ కుందుచున్నట్టి పరిస్థితి ప్రజాస్వామ్యమును స్వాతంత్ర్య రక్షణమును పరమార్థములుగా బెట్టుకొని పనిచేయుచున్న బ్రిటిషు ప్రభుత్వమున కైనను గౌరవప్రదము గాదు. ఆపరిస్థితిని తొలగించుటకు బ్రిటిషుప్రభుత్వ మికనైనను ఆలసింపక ప్రయత్నించుట యుక్తము. లేకున్న, చాల విషమపరిస్థితులను దెచ్చిపెట్టినవా రగుదురు.

గాంధిమహాత్ముడు రాయబారముల జరిపి ప్రతిపక్షమువారికి దమయభిప్రాయముల దెల్పి తనమార్గమునకు దిప్పుకొనవలెనను సంకల్పమే సత్యాగ్రహి లక్షణమని యనేకసార్లు చెప్పుచుండిరి. ఇప్పుడును దన మనోభావములను, కాంగ్రెసు వైఖరిని భారతస్వాతంత్ర్య వాంఛితమును సంపూర్ణముగ వైస్రాయిగారికి దెలుపవలెననియే కోరుచున్నారు. వారందు కవకాశ మొసంగవచ్చును. కాని, దానివల్ల నెట్టిఫలితముండునో యూహింపజాలము. గాంధిమహాత్ముడు బ్రిటిషు అపజయము నపేక్షించుట లేదు. ఇపుడు లండనులో జరుగుచున్న బీభత్సములకు విచారమును దెల్పుచున్నాడు. విశ్వమానవదృష్టిని ప్రదర్శించుచున్నాడు. భారతదేశము స్వతంత్రముగ తన భవిష్యత్తును దాను నిర్ణయించుకొని, తన రక్షణకు దాను వలయు మార్గముల నవలంబింప నీయవలసినదిగ కోరుచున్నాడు. ఇంతవరకును కాంగ్రెసు నిరోధముతో నున్నను యింకను యెంత కాలమిట్లుండగలదను భావముతో కడపటి వైస్రాయిగారితో మాట్లాడుట కవకాశమును గలుగజేసుకొనుచున్నాడు. ఈ అవకాశమును వారు సద్వినియోగము జేసుకొని భారతస్వాతంత్ర్యమును గుర్తించి యీ దేశమున విషమపరిస్థితులు గలుగకుండ జేసెదరని మాత్రము విశ్వసించుచున్నాము.

ఈజిప్టు వైదాడి

ఈజిప్టుపై ఇటలీ దాడిపెడలు నని చాలదినములుగ అనుకొనుచున్నదే. అందుకు లిబియాలో ఇటాలియనులు సైనికసన్నాహములు నన్నిటిని కొంతకాలము క్రిందటనే పూర్తిగా పించుకొనియున్నారు. తూర్పున సోమాలీ దేశముపై దాడి ప్రారంభమైనపుడే, లిబియానుండి ఈజిప్టుపైగూడ దాడి ప్రారంభమగునని అపుడనికొనిరి. కాని ఏకారణమువలననో అపు డాగిపోయినది. ఇపుడు లిబియానుండి ఇటాలియను సైన్యములునరిహద్దుల దాటి ఈజిప్టును ప్రవేశించెనని వార్తలు దెలుపుచున్నవి.

ఈదాడివలన ఈజిప్టుమీదుగ వచ్చి, అలెగ్జాండ్రియా రేవును సూయజుకాలువను పట్టుకొనవలెనని ఇటాలియనుల యుద్దేశమై యుండును. అని ప్రస్తుతము బ్రిటిషువారి యధీనముననున్నవి. వీనిని రక్షించుకొనుటకు బ్రిటను కృతనిశ్చయమై యున్నది. సోమలీల్యాండులోవలె ఇచటనుండి వైదొలగు నుద్దేశము లేదు. ఇటీవలనీ ప్రాంతములకు ఇండియా, ఆస్ట్రేలియా మొదలగు సామ్రాజ్య దేశములనుండి సైన్యములను సహాయమంపిరి. బ్రిటను చాలప్రమాదావస్థయందున్నను కొంత నౌకాబలముగూడ ఇటీవల మధ్యధరాసముద్రప్రాంతమునకు సహాయ మరిగెను. వీనినిబట్టి ఈజిప్టును బ్రిటిషు ప్రభుత్వమువారు అంతసులభముగ వదలరనియు తుదివరకు పోరాడెదరనియు స్పష్టపడు చున్నది. దానిని వదలి వేయుచో, సూయజు ప్రాంతము శత్రుహస్తగతమై బ్రిటనుకు సామ్రాజ్య దేశములతో సంబంధములకు చిక్కు గలుగును. ఈజిప్టు ఇటలీ వశమగుచో టర్కీ స్థితికి గూడ చాల చిక్కు గలుగును. అందుచే, ఈజిప్టుదాడిని టర్కీ గూడ ఉపేక్షా భావముతో సహించి యూరకొనజాలదు. ఈజిప్టు బ్రిటనుతో బాటు మొదటలో జర్మనీపై యుద్ధము ప్రకటించినను — దరిమిలాను ఇంతవరకునుగూడ ఇటలీపై మాత్రము యుద్ధమును ప్రకటించి యుండలేదు. కాని, ఇకమీదట ఈజిప్టు తటస్థముగ నుండగల్గుటగూడ అసాధ్యము. అందచే ప్రధానిహసన్ సాబ్రిపాషాగారు, ప్రజలలో అన్నిపక్షములవారిని గూడ ఆహ్వానించి సమష్టిమంత్రివర్గము నేర్పరచికొనుటకు అపుడే కృషి సల్పుచున్నారు.

ఇటాలియను సైన్యములు ఈజిప్టుపై సాగించినదాడి జయప్రద మగుట కష్టము. అలెగ్జాండ్రియా, సూయజుల సమీపించుటకు ఇటాలియను సైన్యములు షుమారు 400 మైళ్ల ఎడారిని దాటవలసి యుండును. బ్రిటిషు ఈజిప్టు సేనలు అడుగడుగునకును ఎదుర్చుచుండగా, నీ యెడారిని దాటి ఈజిప్టు నాక్రమించుటయు వెనుకనుండి సప్లైలను తెచ్చుకొనుటయు సుసాధ్యముగాదు. అంతియగాక, మధ్యధరాసముద్రమున బ్రిటిషు నౌకాబల ప్రాబల్యము సాగుచున్నంత కాలము, స్వదేశమునుండి లిబియారంగమునకు క్రొత్తసైన్యములను ఆయుధ సామగ్రిని సముద్రము దాటించి లిబియాకు చేర్చుకొనుటగూడ దుస్సాధ్యమగును. జిబ్రాల్టరు తమస్వాధీనమునం దున్నంతవరకు మధ్యధరాసముద్రమున బ్రిటను ఆధిపత్యము కెట్టి అవాంతరమును సంభవించజాలదు.

వ్యాఖ్యలు — విమర్శనలు

'అయ్య వారేంచేస్తున్నారయ్యా' అంటే 'తప్పులు రాసి దిద్దుకుంటున్నార' న్నట్టుంది కృష్ణాజిల్లా బోర్డువారి ప్రస్తుతస్థితి. అపలే దీన దేశం' అందులో కాటకాలు, యుద్ధాలున్నూ. అంతంత మాత్రంగా పిల్లలకు డొక్కశుద్ధి అవటానికే అవకాశాలే ఏ మోజులో. వార్ధా విద్యా విధానం ఎప్పుడొస్తుందో, ఈ దిక్కుమాలిన విద్యాపద్ధతు లెప్పుడు మారతయో గాని— ఆ వాచకాలు, ఈ వాచకాలంటూ పిల్లలు మోత బరువుతోనూ, తల్లి తండ్రులు ఖర్చు బరువుతోను ఈవరకే కుంగిపోతున్నారు.

* * *

గ్రంథకర్తలకు (వారికైనా కొంత మేలే వారికేకాగు) ప్రచురణ కర్తలకు లాభించటం తప్ప- యేటేటా ప్రతి క్లాసుకూ, పాఠ్య పుస్తకాలు మార్చటంలో విద్యార్థులకు గొప్పప్రయోజన మేమీలేదు. కృష్ణాజిల్లా బోర్డువారిచేత నియమింపబడ్డ పాఠ్యపుస్తక నిర్ణయ సంఘంవారు ఈ సంవత్సరం అన్ని తరగతులకు పాఠ్య పుస్తకాలు మార్పు చేశారు. దండగో పండగో గత్యంతరం లేక తలిదండ్రులు పిల్లలకు పుస్తకాలుకొని పెట్టారు. నెల గడిచింది. ఒకటిన్నర నెల గడ్డి

వైస్రాయితో మహాత్ముడు సంభాషింపగోరుట

భారతీయుల యుద్ధసహకార విషయమై మాట్లాడుటకు వాక్స్వాతంత్ర్యం కావలెను

బొంబాయి, సెప్టెంబరు 16:—

నేటి సాయంకాలం 7 గంటలకు గాంధి మహాత్ముడు మౌనదీక్ష విరమించి అఖిలభారత కాంగ్రెసుకమిటీసభలో ఉపన్యసించును అని కాంగ్రెసు ప్రెసిడెంటు అజదుగారు తెలియజేసిరి.

భారతీయులు యుద్ధములో పాల్గొనుట విషయమై బాహాటముగా చర్చించుటకును, అభిప్రాయములను వెల్లడించుటకును వాక్స్వాతంత్ర్యము యిచ్చెదరా లేదా యను విషయమై గాంధిమహాత్ముడు వైస్రాయితో మాట్లాడగోరుచున్నాడు. వైస్రాయితో మాట్లాడుటకు అవకాశమొసంగవలసినదని నేడు గాని, రేపుగాని గాంధీజీ వైస్రాయికి లేఖవ్రాయును. గాంధీ - వైస్రాయి సంభాషణ త్వరలోనే జరుగగలదు. అది జరిగిన పిమ్మట వార్ధాలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమై సంభాషణల పర్యవసానమునుగూర్చి చర్చించును.

ఈ సంభాషణలవల్ల విశేష ప్రయోజనము ఉండదని నా అభిప్రాయము. కాని మహాత్ముడు యిట్టి సంప్రతింపులలో చాలాసేర్పరి. కనుక సంకల్పించినది సాధించుకొని రావలెననియే నేను కోరుచున్నాను.

గత కొన్నిమాసములనుండియు నాకు సరిగా కంటికి నిద్రలేదు. మహాత్ముడు తిరిగి నాయకత్వమును వహించినందున గతరాత్రి నేను సుఖంగా నిద్రపోతిని. మనమందరమును ఆయన వెన్వెంటనే అనుగమించి విజయమును చేబట్టెదముగాక. నేడు గాంధీమహాత్ముని మౌనదీక్ష మగుటచేత కాంగ్రెసు వర్కింగుకమిటీ లేదు సమావేశమగును.

ఢిల్లీ అసెంబ్లీ సభలోని కాంగ్రెసుపార్టీ సభ్యులు అసెంబ్లీసభకు హాజరు కారాదని విధింపబడిన నిషేధమును తొలగించవలెననియే నాఅభిప్రాయము. కాని నవంబరు 5 తేదీకిగాని ఢిల్లీ అసెంబ్లీకి సభ్యులు హాజరు కావలసిన అవసరము కలుగజాలదు. అప్పటికిని ఏమేమి మార్పులు జరుగునో దానినిబట్టి అవియము ఆధారపడియుండును. ఎట్లయినను అవియమై రేపు చర్చింపబడును. (యు. ప్రె.)

చింది. కొన్ని పాఠాలు జరిగాయిక్లాసుల్లో, ఇంతలో అమాంతంగా పాఠ్య నిర్ణయ సంఘం వారికొక అపూర్వమైన ఆలోచన తట్టింది. "ఐరోపారానికి యీ కొత్త పుస్తకాలు పనికిరావు నిరుటి పాత పుస్తకాలే పారాయణ చేయుమని పర్కులరు పంపారట! ఇందుకు పాఠ్య పుస్తక నిర్ణయ సంఘంవారిని ప్రశంసించాలో, జిల్లాబోర్డువారిని అభినందించాలో పాపుబోకుండా వుంది. బోర్డువారిందుకు తగిన సంజాయిషీ యిస్తారా? పిల్లలకూ, పంతుళ్లకు చదువుల విషయంలో జరిగే అసౌకర్యం ఆలావుంచి తలిదండ్రులకు కలిగే యీ నష్టానికి బోర్డువారు తప్పకుండా పరిహారం యిస్తారా?

* * *

'మే నిక్కడి కొచ్చినప్పట్నుంచీ మీకష్టసుఖాలు చాలాచాలా వింటున్నాం. మా అనుభవాలుకూడా అంతకంటె సంతోషంగా లేవు. ఈ దక్షిణాఫ్రికాలో యూరోపియనులకూ తక్కిన వారికీ ప్రత్యేకం గా విధించబడినపదార్థం వాయువొక్కటే..." దర్బాన్ పట్టణంలో 'భారతీయుల సన్మానసభ'లో యం. సత్రిగారన్నమాటలివి. మాటలేమిటి, చెలరేగిన గత్కాలమాటలు!

* * *

ఎస్. శ్రీనివాసశాస్త్రిగారు? భారతీయులుకారు 'పక్షపాతంతో దప్పినమాటలు, వీటికి విలువేమిని'తో కొట్టివేయటానికి. ఈజిప్టుదేశపు ప్రధానమంత్రి పాషా కూడ పిరమిడ్సారి కురూగులు. బ్రిటిషుయూనియన్ కస్టటీలల్లో పట్టభద్రులై స్వదేశానికి తిరిగివస్తూ దారిలో దక్షిణాఫ్రికాకొచ్చి, దర్బాన్ పట్టణంలో నిండుసభలో వారన్నమాట లివి. దక్షిణాఫ్రికా భారతీయుల స్థితినిగురించి సూటిగా చెప్పకున్న స్పష్టమైనే నాని మెల్లో లేయొచ్చు అయ్యాయైతే ఈ రత్నహారాన్ని.

* * *

స్వతంత్ర వాతావరణాన్ని దనిమాని గడ్డిపడ ఈ యుపపడికొయిట్లన్నాడు ఆదీని కంగిటికీ వుపాయం మీచేతిలోనేవుంది. మీ దేశానికి స్వతంత్రం రావటమే మీకు తరణోపాయం, కోటి దెబ్బలయిబడ్డల జనాభాలకు జాతికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు, నలభై కోట్లప్రజలకు అగు అసౌకర్యంకాగు. స్వసంగ్రహకోసం కష్టపడండి. స్వతంత్రయిచ్చేదికాదు. పుచ్చుకొనేది, ..." గాంధి మహాత్ముడు బొంబాయిలో అన్న మాటలు దక్షిణాఫ్రికా దర్బాన్ నగరంలో ప్రతిధ్వనిస్తున్నయ్.

* * *

'హిందువులు వేగు, ముస్లిములు వేగు, యిద్దరు యెన్నటికీ పొకటికారు.' అనే నిన్నా సాయంబుగారి వాదానికీ, ఈజిప్టు ప్రధానామాత్యుడైన యం. పత్రీగారి గభీరసందేశానికీ యెక్కడ పోలిక? "అర్థంలేని మీ మతకలహాలు కట్టిపెట్టండి. హిందువులు మహమ్మదీయులు పరస్పరం శత్రువులుకారని గ్రహించేంతటివరకు మీకు స్వేచ్ఛాలేదు, స్వతంత్రంలేదు." అన్నారు. పత్రీగారు శ్రీ జిన్నాసాహెబుకంటే, వారి ప్రముఖగణంకంటె తక్కువైన ముస్లింకారు. ఐనా, పక్షిస్థానపు పైత్యంతల కెక్కిన జిన్నాగారికి పథ్యం రుచిస్తుందా?

కాంగ్రెసు నిర్ణయమును కొనసాగించవలెను

(*)

జాతీయపతాకారోహణము

మౌలానా అజదుగారి ప్రబోధము

బొంబాయి, సెప్టెంబరు 16:—

నేడు కౌటనుగ్రామవద్ద జాతీయపతాకారోహణమును కాంగ్రెసు ప్రెసిడెంటగు మౌలానా అబుల్‌కలాం అజదుగారు జరుపుచు యిట్లుపన్యసించిరి. వాలంటీర్లు అందరును కాంగ్రెసుజెండా వద్ద చేరి జోహారుచేశారి.

"మన స్వాతంత్ర్యమునొరకు మనము ఇకముందు చేయవలసిన కర్తవ్యమేమిటి యని ఆలోచించుచున్నాము. భారతదేశ స్వాతంత్ర్యం కొరకై మన జెండా ఎల్లప్పుడు పైకెగురుచునే యుండవలెను. అందుకొరకై ఏమి చేయవలెనో నేడు అఖిలభారత కాంగ్రెసుకమిటీ తీర్మానించును.

పతాకారోహణము గత 20 సంవత్సరముల నుండియు జరుగుచునే యున్నది. ప్రతిమాసమున్ను మన జాతీయపతాకమునకు గౌరవము జరుగుచునే యున్నది. ఈ జాతీయపతాకము ప్రతి యింటిమీదను వెలయుచుండవలసిన కాలమాసన్నమైనది. కనుక యీ జెండా అందజేరి దాని గౌరవప్రతిష్ఠలను కాపాడుటకు మీరు వెనుదీయగూడదు.

క్రమశిక్షణము చాలా ముఖ్యమైన విషయము. అది లేనిదే ఏపనియును చేయజాలము. కాంగ్రెసుయొక్క కర్తవ్యనిర్ణయమును క్రోడీకరించిన తీర్మానము తయారుచేయబడినది. దానిని గూర్చియే చర్చ జరుగుచున్నది. కాంగ్రెసు నిర్ణయమును కొనసాగించుటకు మీరందరు తోడ్పడవలెను. (యు. ప్రె.)

అ. భా. కాం. సంఘము నేటి సమావేశము

మహాత్ముడు హాజరగుట

బొంబయి, సెప్టెంబరు 16:—

అ. భా. కాంగ్రెసుసంఘము తిరిగి ఇవ్వాళ 2 గంటలకు సమావేశమయినది. గాంధిమహాత్ముడును సభకు వచ్చెను. తీర్మానముమీద చర్చ ప్రారంభింపబడెను. మహాత్ముడు నిన్న ఉపన్యాసములో చెప్పిన విషయములపై యివ్వాళ చర్చలో క్రొత్తవిషయములు వచ్చేయెడల వాటిని తుదకు వివరింపవచ్చును.

సర్దారు కర్తారసింగుగారు తీర్మానానికి ప్రతికూలంగా మాట్లాడుతూ యింకా తీవ్రమైన చర్య నవలంబించాలన్నారు.

మహేశదత్తుగారు (సం॥రా) తీర్మానం యేదో కార్యాచరణమార్గాన్ని చూపుకున్నది కాబట్టి హర్షించారు. (అ. ప్రె.)

శత్రువిమాన నష్టం

ఆదివారం 185 జర్మను విమానాలు పడగొట్టబడెను

లండను, సెప్టెంబరు 16:—

నిన్న ఆదివారమునాడు మొత్తం 185 జర్మను విమానాలు పడగొట్టబడెను. బ్రిటిష్ విమానాలు 25 మాత్రమే నష్టమైనవి కాని 12 మంది బ్రిటిషు వైమానికులు క్షేమంగానే ఉన్నారు. నిన్న కన్పించని 5 గురు బ్రిటిషు వైమానికులు నేడు కన్పించిరి.

గత శనివారంనుండియు జర్మనువిమానదాడి ప్రచండముగా సాగింపబడెను. నాటినుండి ఇంకనరకు 455 జర్మనువిమానాలు నష్టమైనవి. 1100 మంది జర్మనువైమానికులు నష్టమైరి. కాని బ్రిటిష్‌విమానాలు 101 మాత్రమే నష్టమైనవి. 57 మంది బ్రిటిష్‌వైమానికులు నష్టమైరి.

రష్యా - ఫిన్లండు

రైల్వేఒడంబడిక

లండను, సెప్టెంబరు 16:—

రష్యా - ఫిన్లండులమధ్య ఒక రైల్వేఒడంబడిక సంతకమైనది ఫిన్లండుగుండా స్వీడనుకు రష్యాను సరుకులరవాణా జరుగునటుల ఏర్పాటు చేయబడినది. (రాయిటర్)

మదరాసు యుద్ధ ప్రచార సంఘం

ఇరువురు సభ్యుల రాజీనామా

మదరాసు, సెప్టెంబరు 16:—

మదరాసు రాష్ట్ర యుద్ధప్రచారసంఘ సమావేశము నేడుదయం జి. జె. సేతేశనుగారి అధ్యక్షతను జరిగెను. కే. యల్. క్రొత్తర్డుగారు సభ్యులుగ చేర్చుకొనబడిరి. వి. కె. జాన్, డా॥ అరండేలుగార్ల రాజీనామాలు అంగీకరించబడెను.

పక్షపత్రికగాని, మాసపత్రికగాని ప్రచురించుటనవసరమనియు, జిల్లా యుద్ధసంఘములకు, యిరులకు పంచుటకు సోనియోలులెటిను ప్రచురించుటకును నిశ్చయింపబడెను.

పోలీసుల నెదిర్చిన 500 గోండుల మూకపై తుపాకి కాల్పులు

హైదరాబాదులో 10 చంపబడిరి 13 గాయపడిరి

నేరస్థుల అరెస్టును నిరోధించినందుకు పర్యవసానము

హైదరాబాదు, సెప్టెంబరు 15:—

ఆసిఫాబాద్ సమీపమున సెప్టెంబరు 10 వ తేదీని భాబ్జారి ప్రాంతమున 500 మంది గోండులమూక తుపాకులు యితర ఆయుధములతో పోలీసులను ఎదిరించినందుకు పోలీసువారా మూకపై తుపాకులు ప్రేల్చవలసివచ్చెనని యు కాల్పులవల్ల 10 మంది గోండులు చంపబడిరి 13 గురు గాయపడిరనియు యిక్కడ అందినవార్తలు దెలుపుచున్నవి.

కొండజాతియగు యీ గోండుల జాతివారు తాము నివసించు భాబ్జారిప్రాంతమున గల గవర్నమెంటు అడవిభూములను సాగుచేసుకొని అధికారము అపహరించుకొనియుండిరి. ఈ తగాదాను పంచాయితీ పరిష్కారమునకు పెట్టగా కోర్టు ఫారెస్టుశాఖ అనుకూలంగా తీర్పునిచ్చెను. రెండు సెలలక్రితము కొందరు గోండులాప్రాంతమున నొక ఫారెస్టు ఉద్యోగిపై బడి కొట్టినట్లును యింకా కొన్ని నేరములు చేసినట్లును దెలుపబడుచున్నది. గోండు నాయకులలో కొందరు అరెస్టుచేయబడి బెయిలుమీద వదలబడిరి. కాని విచారణరోజువారు కోర్టుకు హాజరు కాలేదు.

మొదటి తాలూక్దారు పోలీసుదళము సహాయముతో నేరస్థులను అరెస్టు చేయుటకై సెప్టెంబరు 10 వ తేదీని పంపబడిరి. అపుడు 500 గోండులమూక తుపాకులు యితర ఆయుధములతో పోలీసుపార్టీని ఎదిరించెను. తాలూక్దారు గోండులను సమాధానపరుచుటకు యత్నించెనుకాని గోండుల నాయకులలో నొకడు ఆతనిపై తుపాకి కాల్చెను. ఆతడు దెబ్బ తగులకుండా తప్పుకొనెను. గోండులు ప్రేల్చిన తుపాకి నుండు తగిలి ఒక పోలీసు బంట్రోతు గాయపడెను. అటుపైన పోలీసువారు తుపాకులను ప్రేల్చి మూకను చెదరగొట్టిరి.

ఈ సందర్భమున 31 మంది అరెస్టుచేయబడిరి. పోలీసు సభ్యుడు సర్ థియోడార్ టాస్కరుగారు పోలీసు డైరెక్టరు జనరలు యస్ టి. హాలిన్సుగారు ఆసిఫాబాదుకు దర్యాప్తుచేయుటకై నిన్నరాత్రి వెళ్లిరి. (ఆ. ప్రె.)

తలిచ్చేరీలో పోలీసు కాల్పులు

నిషేధింపబడిన విరాటింగు జరిగిన ఫలితము

కాలికటు, సెప్టెంబరు 16:—

ఇక్కడికి 40 మైళ్ల దూరమున నున్న తలిచ్చేరీలో జిల్లా మేజస్ట్రేటు లైసెన్సు లేకుండ నిషేధింపబడిన విరాటింగు జరుపబడిన అసమ్మతిసభ మూలకముగా గుంపులు ఎదురు తిరిగేటట్లుండగా పోలీసువారు తుపాకులు గాల్చిరి. ఇద్దరు చనిపోయిరి. (ఆ. ప్రె.)

బెల్జియంపైదాడి

లండను, సెప్టెంబరు 16:—

నిన్నరాత్రి తిరిగి బ్రిటిషు బాంబుల్లు బెల్జియంపై దాడి తీసెను. ఇంకను వివరము లేమియును తెలియలేదు. (రాయిటర్)

సెంటుపాల్సు వద్ద బాంబును తొలగించుట

వేలినతర్వాత నూరడుగుల గుంటబడుట

లండను, సెప్టెంబరు 15:—

సెంటుపాల్సు ప్రార్థనామందిరమువద్ద నుండిన కాలపరిమితి బాంబును ఇవాళ నిపుణులు భద్రంగా తీసివేసినారు. అనేకదినాలకుగాను ఇవాళ ఆ భాగమున రాకపోకలు సాగనిచ్చారు. మూసివేయబడిన దుకాణములు, కార్యాలయములను రేపు తెరవనిస్తారనుకొంటున్నారు.

ఆదివారంనాడు ప్రార్థనజరగలేదు

అనేక సంవత్సరాలకుగాను మొదటి పర్యాయము ఇవాళ సెంటుపాల్సులో ప్రార్థనజరపబడలేదు. బుధవారంపడిన బాంబు పట్టినందుద్దు అనేక ఎక్కువ నష్టమున్నదిగాని ఉపద్రవాన్ని కొనితెచ్చుకొనుటలేదు. దగ్గరనివసించేవారిని ఇంకా వారి యిండ్లకు రానీయలేదు. ప్రార్థనామందిరమునకు అన్నిదారులు అడ్డుకట్టబడి యున్నవి. మామూలు భక్తులుగాక ఇవాళ ఉదయం బాంబుపరిహరణ వళమువారు ఉక్కుటోపేలుధరించి నిలిచి యుండిరి.

కాంగ్రెసు భవిష్యత్కార్యవిధానము — మహాత్ముని వివరణము

"బ్రిటను పరాజయమును నేను వాంఛించుట లేదు"

కాని యుద్ధమున పాల్గొనకూడదని దౌర్జన్యరాహిత్య ప్రచారము సలుప స్వాతంత్ర్యముండవలెను

రాజకీయ ఆత్మహత్యను సహింప వీలులేదు

రాజప్రతినిధికి మహాత్ముడు చెప్పదలచుకొనిన అంశములు

భవిష్యత్కార్య విధానము గురించి భారత కాంగ్రెసు సంఘ సభలో మహాత్ముని ప్రసంగము

బొంబాయి, సెప్టెంబరు 15:—

నేటిదినము అఖిలభారత కాంగ్రెసు సంఘసభలో గాంధిమహాత్ముడు ఒకగంటకాలము హిందీలోను మరియొకగంటకాలము ఇంగ్లీషులోను మాట్లాడిరి

నాయకత్వము

నాయకత్వమును వహింప మహాత్ముడు సంసిద్ధతను ప్రకటించుచు భవిష్యత్కార్యవిధానము విషయమై తన కెట్టి ఆలోచన కుదరలేదనియు, సమష్టిశాసనోల్లంఘనోద్యమమును ప్రారంభింపవలయును నను నుద్దేశము లేదనియు వ్యక్తులసత్యాగ్రహము జరగవచ్చుననియు మహాత్ముడు చెప్పెను.

రాజప్రతినిధితో సంభాషణ

దౌర్జన్యరాహిత్య పద్ధతుల ననుసరించి యుద్ధమున భారతీయులు పాల్గొనకూడదని ప్రచారము సలుప కాంగ్రెసుకు అధికార ముండవలయుననియు, ప్రస్తుతము ఈ అధికారమును ప్రజలు చలాయించుటకు వీలులేనివిధమున ప్రభుత్వయువారు నిరోధించుచున్నారనియు రాజప్రతినిధితో స్పష్టముగ చెప్పుటకు తాను రాజప్రతినిధినిచూడ నుద్దేశించినట్లు మహాత్ముడు ప్రకటించెను.

కాంగ్రెసు సహనము

ఇంతకాలము ప్రభుత్వమువారి నిరోధ విధానముపట్ల కాంగ్రెసువారు సహనము ప్రకటించుచుండిరనియు, ఒక్కొక్కరే కారాగృహమునకు పోవుటను చేసుకు కట్టుకొని చూచుచుండుట సత్యాగ్రహముకాజాలదనియు, స్వాతంత్ర్యోద్యమము నిరోధింపబడుచున్న సమయములందు సహనము గర్హ్యమైనదనియు, రాజకీయ ఆత్మహత్యను కాంగ్రెసు సహించదనియు మహాత్ముడు తనకు సహజమగు గాంభీర్యముతో ప్రకటించిరి.

కుర్చీమీదకూర్చొని ఉపన్యసించుట

బొంబాయి, సెప్టెంబరు 15 —

ఉపన్యాసం చెయ్యడానికి గాంధిమహాత్ముడు లేవగానే మళ్లీ హర్షధ్వనులు చెలరేగాయి మైక్రోఫోను యెదుటవేయబడిన కుర్చీమీద కూర్చుని మహాత్ముడు నిదానంగా హిందీభాషలో ఉపన్యసించాడు.

ఇంతటి గొప్పబాధ్యతను తానిదివర కెన్నడు వహించలే దనుట

"ఈ సభలో యీ తీర్మానంమీద సభ్యులు చర్యజరుపడానికి ముందుగానే దీనిని గురించి మాటలాడడానికి నాకు అనుమతి నియ్యవలెనని నేను మౌలానా గారిని కోరాను వారు నాకు దయతో అనుమతి నిచ్చారు గత 50 యేళ్లిలోను నేను బుద్ధిపూర్వకంగా అనేక సారులు గొప్పగొప్ప బాధ్యతలను వహించాను గాని ఇంత గొప్ప బాధ్యతను నే నిదివరకెన్నడూ వహించియుండలేదు. ఇటువంటి మిక్కిలి గొప్ప బాధ్యతను వహించవలసిందని మీరు, నన్ను కోరుతున్నారు. గనక నేను దీనిని గురించి శాంతంగా ఆలోచించ గోరడం సహజమే. దీనివల్ల నాకెంతవరకు సంతృప్తి కలిగిందో అని కూడా నేను ఆలోచించవలసివుంది. దీని ఫలితం ఎలాగవుంటుందో నాకు తెలియదు. నేనభిలషిస్తూ వున్న ఆశయం సిద్ధిస్తుందో లేదో కూడా నాకు తెలియదు. నేను భయపడేలాగు చేసే సంగతులు చాలా వున్నాయి. కాని నేను అనుసరించవలసిన పద్ధతిని గురించి మాత్రం నాకేమీ సంశయంలేదు. నాసంకల్పం మీద అత్యధికమైన నమ్మకంతోనే నే నెల్లప్పుడు పనిచేస్తూవున్నాను. నే నొకవారి బాధ్యతను వహించడానికి నిశ్చయించిన తరువాత యెటువంటి భయమూకూడా నాసంకల్పమును మార్చజాలదు. ఒకస్టీమరుకెప్తాను ఆస్టీమరు తీరములో నుంచి బయలుదేరేవరకు ప్రయాణంలో కలిగే కష్టాలను గురించి ఆలోచిస్తూ వుంటాడు గాని బయలుదేరిన తరువాత గమ్యస్థానం చేరేలోగా మళ్లీ అతడు స్టీమరును వెనుకకు మళ్లించడు. ఎటువంటి అపాయం కలగనున్నాకూడా అతడు తనవిధిని నెరవేర్చితీరుతాడు.

తాను ముసలివాడవుట

కాంగ్రెసులో పడుచువారు చేరుట

నా శక్తిసామర్థ్యాలను గురించికూడా నేను మీకు తెలుపక తప్పదు. 20 యేళ్లక్రితం వున్న నాశరీరస్థితికిన్నీ, యిప్పటి నాశరీరస్థితికిన్నీ చాలా భేదం వుంది. అప్పుడు నాకు అధికమైన బలమున్నూ, శక్తియున్నూ వుండేవి గనక నేను దేశమందంతటా సంచారంచేస్తూవుండేవాడిని. ఇప్పుడు మళ్లీ అలాగు చెయ్యడానికి వెనుకటి శక్తిన్నీ బలమున్నూ యిప్పుడు నాకు లేవు. గత 20 ఏళ్లలోను కాంగ్రెసులోకూడా చాలామార్పు కలిగింది. ఇప్పుడు కాంగ్రెసులో కొత్తరక్తంగల పడుచువారు చాలామంది చేరారు.

తనయందు సంపూర్ణ విశ్వాసం లేకపోతే యీ తీర్మానము నామోదించ గూడదనుట

కాంగ్రెసుకు నాయకత్వంవహించి నడిపించవలసిన బాధ్యతనుంచి నన్ను తప్పించవలసిందని యీ మధ్య నేను భారతకాంగ్రెసు కార్యసంఘంవారిని కోరాను మీకు నాయందు మనపూర్వకంగా సంపూర్ణమైనవిశ్వాసం వుండేలాగు నేను చేయజాలకపోయినట్టయితే మీరూ నేను విడిపోవడమే ఉభయులకు కూడా చాలామంచి పద్ధతి మీరు నాయందు సంపూర్ణమైన విశ్వాసమును వుంచలేకపోయినట్టయితే యీ తీర్మానమును మీ రామోదించగూడదు. మీరాలాగు చేసినందుకు నాకు గాని కార్యసంఘంవారికి గాని యేవిధమైన విచారం యెంతమాత్రం కలుగదు. అప్పుడు మీకు నచ్చినరీతిని నేనున్నూ పనిచేయడానికి వీలవుతుంది

అందరు సంపూర్ణంగా అహింసా నిరతులుగా వుండవలెననుట

ప్రజలందరు సంపూర్ణంగా అహింసానిరతులుగా వుంటేనేగాని స్వరాజ్యం రాదని గత 20 యేళ్లనుంచిన్నీ కాంగ్రెసువారున్నూ నేనున్నూ కూడా నిరంతరాయంగా ప్రజలకు తెలుపుతూనే వున్నాము.

మొదటి సత్యాగ్రహం

కిలాఫతును పంజాబులో జలియనువాలాబాగు దురంతాలనుగురించి 1920లో మనం మొదటిసారి సత్యాగ్రహమును ప్రారంభించాము. అప్పుడు మనం స్వరాజ్యంమీద తలపెట్టనేలేదు. అందువల్ల మనమిత్రులలో చాలామందికి అధికమైన ఆశ్చర్యంకూడా కలిగింది. పంజాబుదురంతాలవిషయంలోను ఖిలాఫతు విషయంలోను మనకు న్యాయంజరిగితే స్వరాజ్యంకూడా సహజంగానే వస్తుందనే అభిప్రాయంతో నేనప్పుడు స్వరాజ్యమునుగురించి తలపెట్టలేదు.

కాంగ్రెసువారి సూచనలను దొరతనంవారు తృణీకరించుట

యుద్ధకార్య నిర్వహణంలో సహాయం చేస్తామని కాంగ్రెసువారు దొరతనంవారికి తెలియజేశారు. ఈసూచనను దొరతనంవారంగీకరించడం చాలాసులభం దేశంలో అల్లరులు నడచడం విషయంలోను దేశంమీదికి విదేశీయులు యుద్ధానికి వస్తే వారిని పారదోలడంవిషయంలోను అహింసావిధానమును వదిలివేసి సాయుధులైన సైనికులను వుపయోగించడానికుకూడా భారతకాంగ్రెసు కార్యసంఘంవారు నిశ్చయించారు.

కాంగ్రెసు కేవలం హిందువులసంఘం కాదు

కాంగ్రెసుయొక్కబలం భారత కాంగ్రెసు సంఘకార్యాలయంలో వున్న సభ్యుని జాబితాలలో నమోదుచేయబడిన సభ్యుల పేర్లనుబట్టి కాంగ్రెసుయొక్క బలమును తెలుసుకోవడానికి వీల్లేదు. కాంగ్రెసులో కొన్నిలక్షల మంది సభ్యులుండవచ్చును. కాని కేవలం సంఖ్యయొక్క ఆధిక్యమువల్ల కాంగ్రెసుకు అధికమైన బలం కలగదు. కాంగ్రెసు కూడా పూర్తిగా హిందువులసంఘమే అని కొందరంటున్నారు. ఇది యెంతమాత్రం నిజం కాదు. పంజాబు, బెంగాలు, సింధురాష్ట్రాలలో ముస్లిముల జనసంఖ్య చాలా హెచ్చుగా వుంది. ఈ మూడు జిల్లాలలోను మిక్కిలి హెచ్చుమంది ముస్లిములు కాంగ్రెసులో పావలాసభ్యులుగా చేరినట్టయితే అన్ని కాంగ్రెససంఘాలలోను వారిసంఖ్యయే మిక్కిలి హెచ్చుగా వుంటుంది. వారి యిష్టప్రకారమే పనులు జరుగుతూ వుంటాయి. అలాంటప్పుడు కాంగ్రెసు కేవలం ముస్లిములసంఘమే అని హిందువులనవచ్చునా? ముస్లిముల జనసంఖ్య తక్కువగావున్న రాష్ట్రాలలో కూడా ముస్లిములు గట్టిగా పూనుకుంటే అన్ని కాంగ్రెససంఘాలలోను వారికే మెజారిటీ లభిస్తుంది. అన్ని మతాలవారున్ను నిరభ్యంతరంగా కాంగ్రెసులో చేరవచ్చును. అయితే వారందరు భారతదేశ స్వాతంత్ర్య ఆశయమును అంగీకరించి దానికోసం దీక్షగా పనిచేసేవారుగా వుండాలి. ఈ ఒక్క మతకు అంగీకరించిన వారందరు కూడా కాంగ్రెసులో చేరవచ్చును.

కాంగ్రెసులో వున్న ముస్లింనాయకులు

ఇప్పుడు భారత కాంగ్రెసుమహాసభకు మౌలానా అబులకలాం అజదుగారు అధ్యక్షులుగా వున్నారు. వీరు వేలకొలది ముస్లిములను కాంగ్రెసులో చేర్చినందుకు వీరికీపదవి లభించలేదు. వీరు ముస్లిముల నెవరిని కాంగ్రెసులో చేర్చనే లేదు. మౌలానాగారు భారతీయులు గనుకనే కాంగ్రెసులో చేరడానికి వీరికి హక్కు కలిగింది. కాంగ్రెసులో చేరడానికి ప్రతి భారతీయునకు కూడా హక్కు వుంది. మౌలానాగారు మనపూర్వకంగా దేశంకోసం అత్యధికమైన త్యాగం చేస్తూవున్నందున వీరికి దేశంలో అత్యధికమైన పలుకుబడి కలిగింది. అన్నిమతాల వారికిన్నీ వీరియం దత్యధికమైన గౌరవం యేర్పడింది. మౌలానాగారికి నామీద కూడా చాలా పలుకుబడి వుంది.

ఖాను అబ్దుల గఫూరుఖాను, డాక్టరు ఖాను సాహెబుగార్లిద్దరూ అన్నదమ్ములు. వీరిద్దరు కూడా ముస్లిములే. వీరు కాంగ్రెసుకు అత్యధికమైన సేవ చేస్తున్నందున వీరిమీద అన్నిమతాల వారికి అధికమైన విశ్వాసం కలిగినది.

హిందువులు కాంగ్రెసును వదలివేయవలె ననుట

భారత మాతకు కలిగిన పరాధీనతను తొలగించుట దేశంలో వున్న కోట్లకొలది ప్రజలకు శక్తివంచన లేకుండ యిచ్చి రెండున్నూ కాంగ్రెసువారి కందరికి సమాన కర్తవ్యాలుగా వున్నాయి ఇండియాలో అనేకమతాలవారున్నారు. పార్సీల జనసంఖ్య ఒక లక్షకంటె హెచ్చుగాలేదు. ముస్లిములు 9 కోట్లమంది వున్నారు. హరిజనులు యేడుకోట్లమంది వున్నారు. హరిజనులు కూడా హిందువులే. అయినప్పటికి హిందువులలో సవర్ణుల అవివేకంవల్ల తమ సంఘంనుంచి బహిష్కరించడం వల్ల వీరు ప్రత్యేకసంఘంగా యేర్పడడం తటస్థించింది. కాంగ్రెసు దేశంలో వున్న అన్నిమతాలవారికిన్నీ ప్రతినిధియే కాని ఒక్క హిందువులకు మాత్రమే ప్రతినిధికాదు. కాంగ్రెసుకూడా హిందూసంఘమే అనే దురభిప్రాయమును తొలగించడానికి హిందువు లందరు కాంగ్రెసును వదలివేయవలెను. అనగా హిందువులెవరు కాంగ్రెసులో సభ్యులుగా వుండగూడదని కూడా నేను హిందువులను కోరుతాను.

కాంగ్రెసు డెమోక్రెటికు సంఘమేగాన ఫాసిస్టుసంఘం కాదు

కాంగ్రెసు యిప్పుడు పూర్తిగా ఫాసిస్టుసంఘంగా మారిపోయిందని కొందరంటున్నారు. ఇది నిజంగాదు. కాంగ్రెసు మొదటనుంచీ డెమోక్రెటికుసంఘమే. అనగా ప్రజలప్రతినిధులు ప్రజల మేలుకోసం పరిపాలనమును జరుపవలెననే కాంగ్రెసు యిప్పుడుకూడా కోరుతూవుంది. కాంగ్రెసుకు అహింస ముఖ్యతమం గనక కాంగ్రెసువారెన్నటికీ నాజీలు, ఫాసిస్టులు, ఇంపీరియలిస్టులు మొదలయిన దౌర్జన్యనిరతుల పద్ధతులను అవలంబించజాలరు.

అల్పసంఖ్యాకసంఘాల సహకారం

దేశంలో అన్నిసంఘాలకంటె మిక్కిలి తక్కువసంఖ్యగల సంఘంయొక్క ఆమోదమును కూడా తాము పొందవలెనని కాంగ్రెసువారు కోరుతున్నారు. కాంగ్రెసువారీరీతిగా చేయకపోతే యెంత చిన్నసంఘమైనాకూడా కాంగ్రెసువారిదివర కవలంబించిన పద్ధతులనే అవలంబించి దేశాభివృద్ధిని సులభంగానే నిరోధించగలుగుతుంది. అధికసంఖ్యాకుల నిర్ణయంప్రకారమే పరిపాలనమును జరుపవలెనని కాంగ్రెసువారెంతమాత్రం కోరడంలేదు. దేశంలోవున్న అన్నిమతాలవారికీకూడా సేవ చేయవలెననే కాంగ్రెసువారు కోరుతున్నారు. కాంగ్రెసుసభ్యులసంఖ్య రోజురోజుకు చాలా పెరిగిపోతోంది. అందువల్ల కాంగ్రెసుయొక్క బలంకూడా చాలా అధికమవుతూ వుంది. కాని సభ్యుల సంఖ్య చాలా అధికమవుతూ వుండడంవల్ల కాంగ్రెసుకు బలం అధికం కావడంలేదు. సత్యము అహింస వీటి రెండిటిమీదను కాంగ్రెసువారు ఆధారపడుతూ వుండడంవల్లనే కాంగ్రెసు బలం చాలా అధికమవుతూవుంది.

నెహ్రూగారు రూపొందించిన తీర్మానం నాయకుల బాధ్యతలు

ఇంతకు పూర్వం యీ సభలో జవహరులాలు గారురూపొందించిన తీర్మానమును గురించి ఆలోచించడంలో మీయొక్క బాధ్యతను గురించి కూడా మీరాలోచించక తప్పదు. ఒక స్టీమరుకు కప్తానుగా ఒకనిని నియమించినపుడు వానియందు నావికులందరికీ సంపూర్ణ విశ్వాసం వుండాలి. వారి కతనియందు నమ్మకం లేకపోతే వారతని ఆజ్ఞలను నేరవేర్చరు. అందువల్ల స్టీమరు నడి సముద్రంలో మునిగిపోతుంది. నన్ను మీరు నాయకునిగా నియమించదలచినట్టయితే మీలో ప్రతి వక్క సభ్యునకున్నూ నామీద సంపూర్ణమైన విశ్వాసంవుండాలి. ఒకస్టీమరు మునిగిపోతే ఆస్టీమరులో పనిచేసేవారందరూ చనిపోవడమే కాకుండా ఆస్టీమరులో ప్రయాణం చేస్తూవున్న వారుకూడా చనిపోతారు. ఆస్టీమరులో వేయబడిన పెక్కు లక్షల రూపాయల ఖరీదుగల సరుకులన్నీ మునిగిపోతాయి. అందువల్ల దేశంలో చాలామందికి కూడా గొప్ప నష్టము కలుగుతుంది. అలాగే మీకందరికి నాయందు సంపూర్ణమైన విశ్వాసం లేనట్లయితే నేను నాయకుడుగా వుండి కాంగ్రెసును నడిపించడంవల్ల నా ప్రయత్నమంతా వ్యర్థమవుతుంది అందువల్ల కాంగ్రెసుకు మాత్రమే కాకుండా మన దేశీయుల కందరికీ కూడా అతి దారుణమైన నష్టం కలుగుతుంది.

విధిలేకపోతేతప్ప తాను శాసనోల్లంఘనం చెయ్యననుట

నేను చెరసాలకు పోవాలని కోరడంలేదు. నన్ను ఖైదులో పెట్టవలెనని దొరతనంవారు కోరేయెడల నేనందుకు యెల్లప్పుడు సిద్ధంగానే వున్నాను. విధిలేక లేకపోతే తప్ప నేను బుద్ధిపూర్వకంగా శాసనముల నుల్లంఘించను. ఇంతకుపూర్వం యీ సభలో జవహరులాలుగారు రూపొందించిన తీర్మానం ముసాయిదాను నేనే మొదట తయారుచేశాను. జవహరులాలుగారు దానిలో కొన్ని సవరణలుచేశారు. భారతకాంగ్రెసు కార్యసంఘంవారు తయారు చేయవలసిన తీర్మానాలు మొదలైన వాటినన్నిటిని జవహరులాలుగారే వ్రాస్తూవుంటారు.

అహింసకు ప్రాముఖ్యత

అహింసకు యెక్కువ ప్రాముఖ్యతయిస్తూ వ్రాయబడిన వాక్యమును తీసివేయవలసిందని నేను చెప్పాను. అందుకు జవహరులాలుగారు కూడా అంగీకరించారుగాని మౌలానాగారు అంగీకరించలేదు. అది వుండితీరవలన్నారు.

"స్వరాజ్యమును సంపాదించడం విషయంలో కాంగ్రెసువారు అహింసావిధానమునే పూర్తిగా అనుసరిస్తారు. స్వరాజ్యం వచ్చినతరువాత దానిని నిలబెట్టుకోవడం విషయంలోను, ప్రభుత్వమును జరపడం విషయంలోనుకూడా అహింసావిధానమునే అనుసరించడానికి కాంగ్రెసువారు శక్తివంచనలేకుండా ప్రయత్నించేస్తారు.

ఇటువంటి రిష్టసమయంలో కాంగ్రెసువారు సత్యాగ్రహమును జరపరనుట

కాంగ్రెసువారికి దౌర్జన్యంమీద నమ్మకం లేదు. గనక కాంగ్రెసువారు దొరతనంవారికి సహాయం చెయ్యడానికి వీల్లేదు." అనే వాక్యం యీ తీర్మానంలో వుంది.

(3 వ పేజు చూడుడు)

నాబుక్కులో మీరు సంతకం చేయండి!



బిర్లా భవనములో కాంగ్రెసుసంఘ సమావేశమును ముగించుకొని నాయకులు తమ బసలకు ప్రయాణమగుచుండగ ఒక బాలుడు రాష్ట్రపతిని అడ్డగించి తన బుక్కులో సంతకము చేయవలెనని వారిని కోరెను. బాలుని కోరికను అజదుగారు ఆదరించుచున్నారు.

సంఘర్షణము తప్పనిసరి యగుచున్నది

మహాత్ముడే నాయకత్వము వహింపవలెను

అ. భారత కాంగ్రెసు సంఘంలో రాష్ట్రపతి ప్రకటన

కార్యసంఘ తీర్మానాన్ని జవహరిలాలుగారు రూపొందించుట

బొంబయి, సెప్టెంబరు 15:—

నేటిదినము జరిగిన అఖిలభారత కాంగ్రెసుసంఘసభలో మౌలానా అజదుగారు మాట్లాడుచు కాంగ్రెసు నాయకత్వము వహింప మహాత్ముడు అంగీకరించినట్లు చెప్పిరి:—

సభాప్రారంభదృశ్యములు

బొంబాయి, సెప్టెంబరు 15:—

బొంబాయిలో ఈస్టుయిండియా కొటను సంఘంవారి భవనంలో యీ వాళ మధ్యాహ్నం 2½ గంటలకు భారతకాంగ్రెసు సంఘసభ ప్రారంభమయింది. గాంధిమహాత్ముడు సరిగలుగా 2½ గంటలకు అక్కడికి వచ్చాడు. సభాభవనంవద్ద వున్నవారందరు మహాత్మునకు ఘనతమైన స్వాగతమిచ్చారు. అతివిశాలమైన ఆ హాలంతా ప్రేక్షకులతోను, సభ్యులతోను క్రిక్కిరిసిపోయింది. ఈ భవనం ద్వీపానికి తూర్పుతీరంలో వుంది. వేలకొలది ప్రజలు రోడ్డు కిరుప్రక్కలా బారులు తీరి నిలబడి సభకు వస్తూవున్న ఒక్కొక్క నాయకుడు కనబడగానే జయధ్వనులను చేస్తూవున్నారు. మోటారుకారులు మొదలైన బళ్లరాకపోకల హడావిడి అన్ని దారులలోను మధ్యాహ్నం 12 గంటలనుంచిన్నీ చాలా అధికమయింది. ఈ భవనంలో పర్వేహాలు అనబడే అతివిశాలమైన గదిలో భారతకాంగ్రెసు సంఘసభను జరుపుటకు యేర్పాటులుచేశారు. దీనిని ఆర్బిటేషను హాలని కూడా పిలుస్తారు. ఈ హాలులో అన్ని ప్రదేశాలలోను వందలకొలది జాతీయ పతాకాల నమర్చారు. కాంగ్రెసునాయకుల పటాలను అన్ని గోడలకు తగిలించారు. కాంగ్రెసు అధ్యక్షుని ఆసనానికి వెనుకప్రక్క భారతకాంగ్రెసుకార్యసంఘసభ్యులు కూర్చోవడానికి స్థానం యేర్పరిచారు. కార్యసంఘసభ్యు లందరు అక్కడ కూర్చున్నారు. అధ్యక్షునికి ప్రక్కను గాంధిమహాత్ముడు కూర్చున్నాడు.

పెట్టెమొదట వందేమాతరంపాటనుపాడారు. తరువాత భారతకాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబులకలాం అజదుగారు ఉపన్యసించారు.

మౌలానా అబులకలాం అజదుగారు

అటుతరువాత మౌలానా అబులకలాం అజదుగారు లేచినిలబడి "కాంగ్రెసుకు నాయకత్వం వహించి శ్రద్ధగా పనిచేయడానికి గాంధిమహాత్ముడు అంగీకరించాడు" అని చెప్పగానే సభ్యులందరు గంభీర హర్షధ్వనులను కావించారు.

"పూనాలో భారతకాంగ్రెసు సంఘసభ ఆరువారాల క్రితం అనగా 1940 జూలైనెలలో జరిగింది. ఈ ఆరువారాలలోను చాలాకొత్తసంగతులు జరిగాయి. ఇటువంటిపరిస్థితులలో మనదేశీయులు ఉదాసీనులుగా వుండడానికి వీల్లేదు. మన స్వరాజ్యాందోళనమును ప్రధానంగాచేసుకొని యిప్పుడు ప్రపంచంలో జరుగుతూవున్నసంగతులనుగురించి మనం ఆలోచించవలెను. ఇటుపైని మన ప్రయాణం చాలా చురుకుగా జరగవలెనా లేక మందంగా జరగవలెనా అన్నవిషయమును యీసభవారు నిర్ణయించవలెను. గత 8 నెలలలోను జరిగిన సంగతులనన్నిటినిగురించిన్నీ శ్రద్ధగా ఆలోచించి కార్యసంఘంవారీవాళ వర నిర్ణయంచేశారు. జూలైనెల మొదటివారంలో డిల్లీలో కార్యసంఘంవారొక నిర్ణయమును చేశారు. అటుతరువాత పూనాలో యీసంఘంవారు దానిని స్థిరపరిచారు. అదే కడపటినిర్ణయం అవుతుందని అప్పుడు మనమనుకున్నాము. కాని అటుతరువాత 6 వారాలలోను జరిగిన సంగతులవల్ల ఆ అభిప్రాయమును మనం మార్చుకోవలసివచ్చింది. మనం సంఘర్షణంజరపకుండా మనకు స్వరాజ్యంరాదన్న గట్టి నమ్మకం రాంఘరుకాంగ్రెసుమహాసభ జరిగినప్పటినుంచీ నాకు వుంది. అందువల్లనే ఆధిభళు నన్ను అధ్యక్షునిగా యెన్నుకొన్నారు. తరువాత నేనుచేసిన మొదటి ప్రకటనలో నేనీ విషయమును స్పష్టంగా తెలియజేశాను. అటుపిమ్మట రోజులతోపాటు విషయాలుకూడా చాలా చురుకుగా జరిగిపోయాయి. వాటివల్ల క్రొత్త సమస్యలుకూడా కలిగాయి. ప్రతిపర్యాయమును నాఅభిప్రాయాలను నేను గాంధిమహాత్మునకు తెలుపుతూనేవున్నాను.

మహాత్ముడే నాయకత్వం వహించాలి

మనం మళ్లీ సంఘర్షణమును జరపవలసివచ్చేయెడల నాయకత్వము వహించగలవాడు గాంధిమహాత్ము డొక్కడే అన్న గట్టినమ్మకము నాకు వుండడమువల్లనే నేనీలాగు చేస్తూవచ్చాను. మనం వెంటనే సంఘర్షణమును జరపవలెనుగాని కాలమును వ్యర్థపరచకూడదన్న అభిప్రాయం జూనునెలాఖరువరకు నాకు వుంది. కాని అటుతరువాత యుద్ధంలో ఆకస్మికంగా విపరీత పరిస్థితులు కలిగినందున నేను నా అభిప్రాయమును మార్చుకోవలసివచ్చింది. ఇండియా స్వపరిపాలనం విషయంలో దొరతనమువారు ఉచితజ్ఞతితో పనిచేసేందుకు వారికి కాంగ్రెసువారు మరికొన్ని అవకాశమును యియ్యవలెనని కార్యసంఘంవారు నిశ్చయించారు. అందువల్లనే డిల్లీలో కార్యసంఘంవారు సెంటరులో జాతీయ ప్రభుత్వము నేర్పరచవలెనని దొరతనంజారిని కోరారు తరువాతి యీసభవారు పూనాలో జాతీయతను బలపరిచారు.

నిరాధారమైన నిందలు

"స్వరాజ్యం కోసం సత్యాగ్రహమును జరిపి మళ్లీ కష్టనష్టాలకు గురికావడం భారత కాంగ్రెసు ప్రధాన నాయకులకు యిష్టంలేదు. వారు దొరతనం వారితో సమాధానము కుదుర్చుకోవడం కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నారు." అని కాంగ్రెసువారిలో వామపక్షంవారు మామీద నిందమోపారు. ఈవాళ యీసభలో పండిత జవహరలాలు నెహ్రూగారు ఉపపాదించబోతూవున్న తీర్మానంవల్ల యీనింద నిరాధారమైనదని దేశీయుల కందరికీ కూడా స్పష్టంగానే తెలుస్తుంది.

పూనా తీర్మానమును రద్దుచేయుట

పూనాలో జరిగిన భారత కాంగ్రెసుసంఘసభలో సెంటరులో జాతీయప్రభుత్వమును గురించిన తీర్మానమును ఉపపాదించిన సి. రాజగోపాలాచారిగారే ఆ తీర్మానమును రద్దుచేస్తూ నేడీ సభలో వక తీర్మానమును ఉపపాదిస్తారు. పూనా తీర్మానం పూర్తిగా నిరుపయోగమయిపోయింది.

మహాత్ముడు నాయకత్వం వహించుట కంగీకరించుట

ఇటీవల కొన్నిరోజులనుంచి జరుగుతూవున్న సంగతులనుబట్టి "ప్రస్తుత పరిస్థితులలో మీరు కాంగ్రెసుకు నాయకత్వం వహించక తప్పదు." అని కార్యసంఘ సభ్యులందరు మహాత్ముని చాలా బలవంతపెట్టారు. ఇప్పుడు కార్యసంఘ సభ్యులకున్నూ, మహాత్మునకున్నూ యీ విషయంలోను భిన్నాభిప్రాయాలు లేవు. గనుక యీయనకు మహాత్ము డంగీకరించాడు. యీ సభలో చెప్పగలిగినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. (హర్షధ్వనులు) మళ్లీ మనం రాంఘరు కాంగ్రెసు మహాసభలో ఆమోదించబడిన తీర్మానం ప్రకారమే యిటుపైని పనిచేయవలసి వుంది. అని మౌలానాగారు చెప్పారు.

ప్రధాన తీర్మానమును జవహరలాలుగారు రూపొందించుట

అటుతరువాత ప్రధాన తీర్మానమును పండిత జవహరలాలు నెహ్రూగారు నేటిసభలో ఉపపాదించారు. దానిని సర్దారు వల్లభాయిపటేలుగారనుమోదించారు. అటుపిమ్మట గాంధిమహాత్ముడు దీర్ఘోపన్యాసం చేశాడు. (మహాత్ముని ఉపన్యాసం ప్రత్యేకాంగ ప్రకటింపబడినది.) మహాత్ముని ఉపన్యాసంయిచ్చగానే ఉపహారాలనిమిత్తం స్వల్పకాలం సభను వాయిదాచేశారు.

సవరణల నోటీసు

ఫలాహారముల అనంతరము 6 గంటలకు కాంగ్రెసుసంఘసభ మరల సమావేశమయ్యెను. సవరణల నుపపాదింప నుద్దేశించినట్లు 6 మంది నోటీసు ఇచ్చిరని అధ్యక్షుడు చెప్పెను.

పండిత జీవనలాలుగారు

తీర్మానము కడపట అహింసా ప్రాముఖ్యము విషయమై చేర్చబడిన వాక్యములను, ప్రపంచమునందంతయు ఆయుధనిర్ణయ విధానమును అమలునకు తెచ్చుటకై స్వాతంత్ర్య భారతదేశముప్రయత్నించునను మాటలను తీసివేయవలయునని పండిత జీవనలాలుగారొక సవరణనుపపాదింప నోటీసుఇచ్చిరి. ఆయుధనిర్ణయ సమస్యతీవ్రమగు భిన్నాభిప్రాయములకు అవకాశమొసగు అంతర్జాతీయ సమస్యయనియు ఈ తీర్మానములో ఈ విషయమై ప్రస్తావనలేకుండుట ఉచితమనియు జీవనలాలుగారు చెప్పిరి.

కేలప్పనుగారు (కేరళ) కూడ ఇట్టి సవరణనే ఉపపాదింప నోటీసు ఇచ్చిరి.

సమష్టి శాసనోల్లంఘనము

వెంటనే సమష్టి శాసనోల్లంఘనమును కార్యసంఘమువారు ప్రారంభింపవలయునని దామోదరనుగారు (కేరళ) మరియొకసవరణ నుపపాదించిరి. యుద్ధము విషయమున ఒకసంవత్సరము కాలము కార్యసంఘమువారు అనుసరించిన విధానమును విమర్శించుచు దామోదరనుగారు మాట్లాడిరి.

ప్రజలస్వాతంత్ర్యమునకు భంగముకలిగినప్పటికి కాంగ్రెసు దౌర్జన్యరహితప్రతిఘటనము జరుపునని తీర్మానములోని వాక్యములను తీసివేయ సర్దారు శార్దూలసింగుగారొక సవరణ నుపపాదింప నోటీసుఇచ్చిరి. వెంటనే ప్రతిఘటనోద్యమమును ప్రారంభింపవలయుననియు ఇం

(6 వ పేజీ చూడుడు)

అ. భా. కాం. సంఘము

(5 వ పేజి తరువాయి)

[illegible] మనవేమములు లెక్కపెట్టుట ఉచితము కాదనియు కాంగ్రెసువారు ఈవిధమున ముందు వెనకాడుటవల్లనే కాంగ్రెసు ప్రతిష్ఠ లగ్గినదనియు ప్రజలందరు మహాత్ముల కారనియు, ప్రస్తుతము మనకు దొరకిన అమూల్యావకాశమును వదలుకొన కూడదనియు పింగళిగారు చెప్పిరి.

తీర్మానమును రిజిస్టర్డు చేయువలయునని గిరి వసంతుగారు నొక సవరణ సమర్పింప నోటీసు ఇచ్చిరి.

సభ రేపటికి వాయిదా వేయబడుట

అధ్యక్షుడు సవరణలను చదివి, సభను చాలించుచు మరలేపు 2 గంటలకు సభ సమావేశమగునని యు అప్పుడు తీర్మానముమీదను సవరణల మీదను చర్చ జరుగునని యు ప్రకటించిరి.

మద్రాసు కార్పొరేషను

స్పెషల్ వర్క్సు డిపార్టుమెంటు

నెంబర్లు TN, TC, TS, త్యాగరాయనగరు ఔట్సులయింపు యేరియాలో

చిల్లర పని కంట్రాక్టు.

6 అంగుళములున్న 9 అంగుళములున్న వ్యాసములు గల యిటుపని, రాతివి కాంక్రీటు గొట్టములు కావలసిన అమర్పులతో త్యాగరాయనగరు ఉత్తర, మధ్య, దక్షిణ యేరియాలలో నిర్మించుటకు 17-10-1940 తేది గురువారం మధ్యాహ్నం 3 గంటలవరకు ప్రత్యేక టెండరు పెట్టెలో మేనేజరుగారిచే తీసికొనబడును. పూర్తి ఈ టెండర్లు విప్పబడును.

ప్రతి కంట్రాక్టునకు కంట్రాక్టు ఫారమునకు 3/- చొప్పున స్పెషల్ ఇంజనీయర్ గారి యొద్ద చెల్లించి పదరు ఫారములలో దాఖలుచేసికొనవలెను ఆఫీసు పనిచేయు రోజులలో పగలు 12 గంటలు 4 గంటల మధ్య స్పెషల్ ఇంజనీయర్సు ఆఫీసుయొద్ద డ్రాయింగులు చూసుకొనవచ్చును.

టెండరు ధరావతు క్రింద కన్ట్రాక్టు నోటులు 5000/- లను కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి అందలి రశీదులో సహా ప్రతి టెండరు చేరవలెను

స్పెషల్ ఇంజనీయరు గారియొద్ద మిగతా వివరములు తెలిసికొనవచ్చును.

మద్రాసు కార్పొరేషను 14-9-1940 } ఓ పుల్లా రెడ్డి, కమీషనరు, మద్రాసు కార్పొరేషను.

"టీ" యొక్క నీతిశాస్త్రాధిక్యత

హిందూదేశములో మద్యనిషేధోద్యమము ప్రారంభింపబడినప్పటినుండి ఇండియన్ "టీ" మార్కెటు ఎక్స్పాన్షన్ బోర్డువారికి ఒక విధమైన నూతన అవకాశములు గలిగినవి. ఈ మార్గమున ప్రవేశించినది మొదలు ఈ దేశములో "టీ" ప్రచారమున సంపూర్ణ విజయము గాంచి కొన్ని సంవత్సరముల క్రిందట ఒక చిన్నపాటి ఆంగ్లేయుడు గ్రామీణటువంటి వ్యాపారములోని నిరవ్యత్ ఆశయము నేటి విజయము గాంచినది. వ్యాసములో నిట్లున్నది.

"ఇంగ్లీషు జాతియొక్క త్రాగుడు అలవాటులలో "టీ" ఏజెంటుగా పనిచేసి గొప్ప పరివర్తనను కలుగజేసి మద్యనిషేధోద్యమము మిక్కిలి జయమును గాంచుటకు చాల సహాయకారియైయున్నది ఇంతటి అభిమానము లేకపోయినట్లయితే వందలసంవత్సరముల నాటి మితిమీరిన త్రాగుబోతుతనము నేటికి గూడను ఉన్నత్థానమును ఆక్రమించి యుండెడిదే. నేడు యిది మత్తుపదార్థములకు వ్యతిరేకమయియుండి చాల దిగ్విజయము గాంచియున్నది.

జీవజలములలో నుండు నటువంటి త్రాగుబోతు తనములను కలిగిన గుణగణమును "టీ" తొలగింపకలుగుచా యనెడి ప్రశ్నయే లేకున్నది ..... యిప్పుడు దీనవాండ్రను కావలసినది చౌక రకపు "టీ" ఎల్లప్పుడు కాకపోయినను, ఏ విధముచేతనైనను చాల మితవ్యయము గలిగి ఎక్కువగా ఖర్చుచేసిన కొలది పైపలు పరిమాణముగా ఖర్చు చేయబడినవి కాని దుర్వ్యయ మెక్కువగు తావదాన ప్రచారము అవసరమైనది. నేడు అన్ని తరగతులవారిలోను "టీ" అలంకారప్రాయమైన పానీయముగా నున్నది.

మణిపురిలో [illegible] జరిగిన [illegible] పుల్లా [illegible] "టీ" ఉపయోగించు [illegible] వినియోగించిన అవశ్యకతను గూర్చి [illegible] యిట్లు వ్రాసిరి: "కాంగ్రెసు ప్రభుత్వమునకు [illegible] వాడుట కంటే అధ్యాత్మికము లేదో, దానిని కైదులలో గూడ వాడుటకు ఆ గీకారము కొనగలవలెనని నేను పలుమారు సూచించితిని "టీ" ఆధ్యాత్మికపరిచినచో, మిస్తు పానీయములు కాలవరకు కిరీటములపై చేయు గుణగణములు త్రోసివేయుటకు అవకాశమున్నది".

మదరాసులో జరుగవలసిన పని

విమానదాడి రక్షణ కార్యములు

మదరాసు, సెప్టెంబరు 14 —

సి ఆర్. చార్ల్సుగారు మదరాసు విమాన దాడి రక్షణ ప్రత్యేకోద్యోగి, నిన్నపత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు, బొంబాయిలో జరిగిన పనిగూర్చి చెల్పుచు, మదరాసులో ఎంత ప్రచారము ఏర్పాటులు జరుగవలసి యున్నదో వివరముగ దెలిసిరి.

బొంబాయిలో మంట లార్పుటకు డజను పైకు ఇంజనులు, 20 పైగా ట్రేయిలరు పంపులు గల వనియు, రెండుహిల్సు యంత్రములు గూడ ఉపయోగించుట నేర్పబడినదనియు దెలిపిరి.

మదరాసులో యీ యంత్ర సామగ్రిచాలదు బొంబాయి కెటువంటి ప్రమాదము గలదో మదరాసునకు అట్టి ప్రమాదమే గలదని చెప్పవచ్చును మదరాసు ప్రజలు ఏ మరి యుండ గూడదనిరి.

విమానములదాడినుండి రక్షించుకొనుట ఎట్లో ప్రజలు తెలుసుకొనవలెను. ఆవిమయములు ప్రనభకు తెలుపుటకు, వారికి తోడ్పడుటకు తెలివైన వారు, చదువు నేర్చినవారు, యువకులు పెద్దలు కావలసియున్నది ముందుగా దాడి రానున్న పుడు ప్రజలను హెచ్చరించుట, దీపాలనుపడ కుండ కప్పుట, మంటలబాంబులు పడినపుడు ఆర్పుట, పడగొట్టబడిన ఇండ్లు పడగొట్టుట, ప్రజలకు భయము లేకుండ ప్రచారం చేయుట, యివి రక్షణ దళము వారు నేర్చుకొనవలసినపనులు ప్రజలే తమ భవనములను మంటల బాంబులనుండి రక్షించుకొనుటకు, మంటల నార్పుటకు తగిన సాధనములు కలిగి యుండవలెను బొంబాయి నగరంలో ప్రతి పెద్ద భవనం, ప్రతి కార్యాలయం కూడ యిట్టి సాధనలు కలిగియున్నవని తెలియుచున్నది. మదరాసునకు కనీసము 2500 మంది గల రక్షణ దళ మవసరముండును.

మదరాసులో ఎంతయో పనిజరుగవలసి యున్నది. విద్యావంతులు, యువకులు ఎక్కువగా రక్షణదళమునందు చేరవలెను. వారందరికి శిక్షణ యొసంగుటకు తగు సంస్థ యేదయిన పూనుకొనవలెను సెంటుజాను, అంబులెన్సు, బాలభట సంఘములు యిందుకు పూనుకొనవలెను లేదా క్రొత్తగా కొక సంస్థనుయిందుకొరకు స్థాపించవలెను ఇందుచేరువారందరు ఆత్మరక్షణకొరకు స్వసంఘమునే విచ్ఛిన్నముగ చేయవలెను వీరికి తగు శిక్షణఅధికారులుకూడ ఒసంగబడును.

రక్షణగుహలను నిర్మించదరాయని యడుగ ప్రస్తుత మని అవసరంలేదు పల్లంగానున్న గదులలో బాగానివాలు బొంబాయిలో గూడ రక్షణ గుహలు నిర్మించలేదనిరి ప్రజలు భీతి చెందకుండ, విమాన దాడి వచ్చినపుడు బయట అనుపడకుండ నుండిన చాలనిరి.

చార్ల్సుగారు రేడియోలో యీ విషయమై ఉపన్యసింప నున్నారు. కరపత్రములను గూడ వివిధ భాషలలో ప్రకటింప నున్నారు.

లండను మార్కెట్టు

(రూ స్పెషల్ కేబిల్)

లండను, సెప్టెంబరు 14:—

మెయిలు ఆలస్యములవల్ల బూములకై ఎంతధనము దొరకునదీ సంగతి బ్యాంకులు నిర్ధారణ జేయుట కష్టమైనప్పటికిని వారము పాడుగూ పరిస్థితులు సాధారణముగనే యుండి అప్పులు చౌకరేట్లకే దొరికెను 6½ కోట్ల స్టర్లింగు ట్రెజరీబిల్లులు 1 పౌను 6 72% రేటుతో నిన్న అంగీకరింపబడెను. వాల్ స్ట్రీటు స్థిరముగా ముగిసెను

విదేశ ధరలు

(యూపిరు ప్రత్యేకవైర్)

లండను మారకము

లండను, సెప్టెంబరు 14

	కడపటిధర	తొలిధర
లండను న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు 4.08½	టు 4.08½
లండను ఆస్ట్రేలియాకు	—	—
,, కెనడాకు	—	—
,, స్వీడెన్	37 70½	37.70½
,, స్విట్జర్లాండు	4.43/4 47	4 43/4.47
,, అమ్స్టర్డామ్	—	—
,, బ్రసెల్సు	—	—
,, మిలాన్	—	—
,, బెర్లిను	17.65/17.75	17.65/17.75
,, బొంబాయి (కా)	1/5-31/32	1/5-31/32
బొంబాయికి (వి)	1/6-1/32	1/6-1/32

విక్రేతలు

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 14

		కడపటిధర	తొలిధర
అక్టోబరు		9.32	9 31
డిసెంబరు		9 26	9 25
జనవరి	1941	9 16	9 15
మార్చి		9.11	9 11
స్పాట్ నూలు	Middling Fair	9 62	9 61
	Strict Middling 15/16 ,,	9 82	9.81

October (Highest) 9.32 at 10 00 P M.
(Lowest) 9.31 at 10 09 A. M

యుద్ధనిధికి వసూళ్లు

(*)

తహశీల్దారుగారి ప్రవర్తన

పంచాయితీబోర్డు అధ్యక్షుని అవమానించుట

ఏలేటిపాడు, సెప్టెంబరు 13 —

ఏలేటిపాడు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ ఇరటూరి వేంకయ్యలింగంగారు పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుగారి కీక్రిందివిధముగ తెలియజేసిరి —"8-9-40 లేదిమధ్యాహ్నం 1 గం తణుకు తాలూకా తహశీల్దారు యుద్ధనిధి వసూళ్ళకై ఏలేటిపాటికి విచ్చేశారు. ఆసామీలందరను పిలిపించి యుద్ధనిధికిగాను ఎకరాకు రూపాయి చొప్పున యివ్వవలసిందిగా అడిగారు పంచాయితీబోర్డు అధ్యక్షుణ్ణి అవమానించి తహశీల్దారుగారికి తగుమైన సౌకర్యాలు కలుగజేయవలసినవాడనగుట, నేనుకూడా అక్కడనే వుంటిని ఋణభారంవల్ల నేమి, తదితరమైన ఆర్థిక చిక్కులవల్ల నేమి అంతచందా మే మిచ్చుటలేదని రైతులు తహశీల్దారుతో చెప్పుకొనిరి. కాని, అధికారి మాత్రం వారి మొర వినలేదు అప్పుడు నేను తహశీల్దారుగారితో లోగడ ప్రభుత్వం వారు జారీచేసిన ఉత్తర్వులు సరించి చెప్పి, ప్రజలు స్వయముగా, విచ్ఛికంగా చందా లిస్తే పుచ్చుకోవలసింగే తప్ప నిర్బంధించరాదని ఆ ప్రకటనలో వున్న సంగతి వారికి తెలియజేశాను అంతట వారు "నేను తహశీల్దారణ్ణి ఎకరానికి రూపాయ చొప్పున యుద్ధనిధికి వసూలు చేసి తీరుతాను, పంచాయతీ నించి మీరుకూడ చందా యివ్వవలసి వుంటుంది" అన్నారు. రైతులు చాలాదీనావస్థలోవున్నారు వారంతా చందా చెల్లించుకోలేరని మళ్లీ వారితో వాదించాను. పంచాయతుకు అదనపు సొమ్ము కాస్తకూడాలేదని చెప్పితిని అంతట తహశీల్దారు ఆగ్రహంతో "రాస్కెల్, ఫూల్" అని అరుస్తూ, కుర్చీలోనించిలేచి, నావైపుబడి కొట్ట వచ్చారు. ఇంతలో రైతులు అడ్డంవచ్చి వారిని వారించారు. ఇండియాడిఫెన్సుచట్టంకింద నన్ను అరెస్టుచేస్తానని బెదరించారు గ్రామప్రజలగౌరవాన్ని కాపాడదలుచుకుంటే ప్రభుత్వంవారికి విషయం నేను రుజువుచేయగలను

వేరుసెనగ ధరలు

మదరాసు, సెప్టెంబరు 14 —

చెట్టినాడు కుమారరాజాగారు, వేదుదయం బొంబాయి నుండి వచ్చిరి అచ ఎనుమతి పలహా సంఘ సభకు హాజరయిరి వేళకనగ పంటయీ రాష్ట్రమున ఎక్కువ గావున, లండనులో బ్రిటిషు మంత్రివర్గమువారు దీనికి నిర్ణయించు ధర ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రచురించుచుండుటకు ఇండియా వాణిజ్యసభ్యులు ఏర్పాటు చేసిరనియు, అందువలన వేరుశనగ వ్యవసాయదారులకు లాభముండగలదనియు దెలిపిరి. (అ. ప్రె.)

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, సెప్టెంబరు 14

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలుకడగా ఉండెను. ముగింపుధర లీక్రింది విధముగా ఉన్నవి:—

బ్రోచ్ న్యూ ఏప్రిల్-మే	(1941)	198-12-0
ఉమ్రా డిసెం-జనవరి	(1940)	176 8.0
బెంగాల్ డిసెం జనవరి	,,	142.4
బ్రోచ్ ఏప్రిల్-మే	అత్యధికధర	199 4.0
,,	అత్యల్పధర	197 12 0

దూదిధర నిలకడతో ప్రారంభమై తరువాత కొద్దిగా హెచ్చుటయు తగ్గుటయు జరిగెను బయట గిరాకి చాలా తక్కువగా నుండెను. ముగింపు మందముగా నుండెను

కొలంబో రబ్బరు

కొలంబో సెప్టెంబరు 14 —

టీటి మధ్యా. 2-15 గం. రబ్బరు ధర యిటి విధముగా నుండెను.

చాప 55½ క్రేపు 52 సెంట్లు
నిన్నటిముగింపు ధర
చాప 55½ క్రేపు 52 సెంట్లు.

సింహళపు పంటలు

కొత్తెర (బాగుకు 1-కి) రూ. 27 00
కొత్తెరసూపె (యస్. కి. బి. టన్ను 1-కి రూ 190/00 (చేరముజరిగెను) (అ. ప్రె.

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, సెప్టెంబరు 14:—

లివర్పూలుదూది మార్కెటు మూయబడెను. (యూపిరు

మదరాసు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 16 —

పవరను 1-కి (బోషధర)	28 8 8
పవరను 1-కి (చిల్లరధర)	28 8 6
మింటుబార్ గోల్డుగులలు 1-కి (రసీ)	41 13.9
,, ,, (అ)	42-0 0
గోల్డుస్టాండర్డు గులలు 1-కి	41-6-0
సీసపెండి తులము 100-కి (రసీ)	64-0-0
వెండి ,, (అ)	63-1-0
బంగారము 1-కి	0-10-6

మదరాసు రేడియో

(18-9-1940)

మదరాసు 1. (వి. యు. యం 211 మరియు 31 85 మీటర్లు) ఉదయం 7-30 గం శ్రీ సిస్టు కృష్ణమూర్తిశాస్త్రి (వీణ) 8-0 గం తెలుగులో వార్తలు 8-10 గం తమిళవార్తలు 8-20 గం గ్రామఫోను రికార్డులు. 8-50 గం. అంగమున వార్తలు 9-0 గం. ముగింపు

2 వ ప్రసారము మధ్యాహ్నం 1-0 గం స్త్రీలకై కార్యక్రమం 1-30 గం ఆంగ్లమున వార్తలు. 1-35 గం శ్రీ సిస్టు కృష్ణమూర్తి శాస్త్రి (వీణ) 2-0 గం. హైస్కూళ్లకుగాను ప్రసారము 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారము. సాయంకాలం: 4-0 గం బడిపిల్లల విద్యావిషయక ప్రసారము 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం వాద్యసంగీతం. 5-10 గం. తెలుగులో వార్తలు. 5 15 గం తమిళవార్తలు. 5-20 గం. శ్రీ పి. యస్. వీరాస్వామిపిళ్లై (నాగస్వరం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం కరోపాసకుడు (తెలుగు) 6-30 గం శ్రీ పి యస్ వీరాస్వామి పిళ్లై (నాగస్వరం) 7-0 గం తమిళ ప్రసంగం. 7-15 గం గ్రామఫోను రికార్డులు. 7-20 గం తెలుగులోవార్తలు. 7-35 గం తమిళవార్తలు 7-50 గం శ్రీమతి ఆర్. రుక్మిణి (గాత్రం) 8 45 గం. శ్రీమతి పి సుందరమ్మ (గాత్రం) 9-15 గం స్థానికవార్తలు ప్రకటనలు 9-20 గం ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి సి వార్తలు 9-45 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

మదరాసు 2 1 వ ప్రసారము. 41.27 మీటర్లు 7-30 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె.

2 వ ప్రసారము 31.35 మీటర్లు. మధ్యాహ్నం. 1-0 గం నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లో వలె

3 వ ప్రసారము. 60.98 మీటర్లు. సాయం 4 0 గం నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె 9-30 గం శ్రీ వి వి. రమణయ్య భాగవతులచే తెలుగులో చంద్రసేన హరికథా కాలక్షేపం 10-30 గం. ముగింపు.

రోజరు సంఘం

సెప్టెంబరు సిమ్లా, 14 —

ప్రాచ్యదేశాల సభకురానున్న బ్రిటిషు ప్రతి ధివర్గం (రోజరుసంఘం) ఇండియాలో ముఖ్యపరిశీలన కర్మాగారములనుగూడ చూతరు బొంబాయిలోని నేతమిల్లులను బెంగాలులోని ఇనుము, ఉక్కు పరిశ్రమలను చూడబోయెదరు వారు ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో నున్నారు

* * *

ఇండియాలో ముడిపదార్థములనుండి అమోనియా క్లోరైడు పరిశ్రమల కవసరమగు రసాయనము తయారు చేయబడునని యు, పంజాబులో రెండు కంపెనీలకు యీపని ఒప్పగించబడెననియు తెలియుచున్నది.

* * *

అ. భా. చక్కెర మిల్లులసంఘ సభయందు దీహారు సం. రాష్ట్రముల చక్కెర పరిశ్రమ ప్రస్తుత స్థితిగూర్చి విచారింపవలెనని ఇండియా ప్రభుత్వమును కోరుచు ఎనుమతి నిషేధం తొలగించవలెని కోరుచును తీర్మానించిరి

బొంబాయిపంటలు

బొంబాయి, సెప్టెంబరు 14:—

గోధుమలు	(మే జూ	4 0-0
ఆముదగింజలు	మే	5-14-0
వేరుసెనగలు	ఫిబ్	29-6-0

(అ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి, సెప్టెంబరు 16:—

కోరమండల్ మెషిన్ పప్పు ఆఫీసులిచ్చు		
మెషిన్	23-12-0	23-14-0
గ్రామఫోనుగోలు		
వేరుసెనగమూసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)	పాండిచ్చేరి	అండు కడలూరు
కుంపు, పొద్దూరు	రెడి	57-0-0
చెక్కురకం		56 0-0
వేంకోయనూసె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల		
కొలంబో	67-0-0	67-8-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎప్పుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		90-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 16 —

ఉయ్యూరు చక్కెర 6½ నుణుపులు బస్తా 1-కి	20-2-9
చక్కెర (2 హాండ్రెడ్ నైట్ బస్తా 1-కి)	
పొర్బిస్ జయిపూరు షుగర్ బస్తా	
జాలారకి	
స్వదేశీ కృష్ణపట్నం పంచదార	
మాండేలూ ఇండియన్ షుగర్	27-4-9
సైంధు బ్రిటిషు చక్కెర	

నిరంకుశపాలనము

బొంబాయి శాసనసభ్యుల ఖండనము

బొంబాయి, సెప్టెంబరు 14 —

ఈవారాళ మధ్యాహ్నం డి వి మవలంకరగారి అధ్యక్షతక్రింద బొంబాయిలో బొంబాయి శాసనసంఘాల సభ్యులసమావేశం జరిగింది. శాసన సంఘాలలో సభ్యులుగావున్న ముస్లింలీగు సభ్యులన్ను ఇండిపెండెంటు లేబరుపార్టీ సభ్యులన్ను ప్రోగ్రెసుపార్టీ సభ్యులన్ను సభకు రాలేదు.

భారతకాంగ్రెసు సభల నిమిత్తం బొంబాయి మచ్చిన కాంగ్రెసు నాయకులలో పండిత గోవిందవల్లభపంతు, శ్రీమతి విజయలక్ష్మి పండిటుగార్లు మొదలైన వారు ప్రేక్షకులుగా వచ్చారు.

మాజీ బొంబాయి కాంగ్రెసు ప్రధానమంత్రి బి. జి. ఖేరుగారు యీ దిగువతీర్మానమును సభలో ఉపపాదించారు.

"భారత కాంగ్రెసు సంఘంవారు పూనాలో స్నేహభావంతో చేసిన సూచనను బ్రిటను దొరతనంవారు తిరస్కరించారు. సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యమునకు ఇండియాను సహజంగావున్న హక్కును కూడా నిరాకరించారు. బ్రిటిషు ప్రభుత్వప్రతినిధులు చేసిన ప్రకటనలవల్ల ఇండియాలో బ్రిటిషుసామ్రాజ్యవాదుల ఆక్రమణమును స్థిరపరచవలెనన్నవా రిప్పటికిన్ని కోరుతున్నారనిన్నీ అందుకు సందేశంలో ప్రజలలో విరోధాలను కలిగించి విషమత్వం కలుగకుండా వాటిని వృద్ధినొందించి చీలికలను స్థిరంగావుంచడపుపద్ధతిని వారి టుపైనకూడా అవలంబించదలచారనిన్నీ స్పష్టంగా తెలుస్తూవుందిగనుక రాజప్రతినిధిసూచనలను యీ సభవారు తిరస్కరిస్తున్నారు."

ఈ తీర్మానమును, పుపపాదిస్తూ ఖేరుగారి లాగు చెప్పారు:—

"పార్లమెంటుసభలో ఇండియామంత్రి చేసిన ఉపన్యాసంలో అతడు వెల్లడించిన భావాలు చాలా హానికరంగా వున్నాయి ఇండియా మంత్రులుగా పనిచేసినవారిలో యెవ్వరన్ను యిటీవల భారతస్వరాజ్యం విషయంలో యింతటి తీవ్రమైన ప్రాతికూల్యమును వెల్లడించి వుడలేదు. అమెరికాగారి ఉపన్యాసంలోని మరతులు యెన్నటికి కొనసాగవు అందువల్ల భారతదేశానికి యెన్నటికి కూడా సంపూర్ణస్వాతంత్ర్యం లభించదు. అధికారేతరస్వపరిపాలనంకూడా లభించదు దేశంలో ప్రజలందరూ యేకీభవించడం యెన్నటికీ సాధ్యంకాదు. అమెరికాగారి ఉపన్యాసం మిక్కిలి ఆశాభంగకరంగాను వుంది వీరికి ఇండియాపట్ల లేశమైనా సానుభూతి లేదని దీనివల్ల స్పష్టంగా తెలుస్తూవుంది. బ్రిటను ఇండియాదేశాలకు అధికమైన పరస్పర విశ్వాసమును సానుభూతిని సద్భావమును మైత్రిని కలిగించే నిమిత్తం కాంగ్రెసుమంత్రులు తాము పరిపాలనమును జరిపిన 2½ యేళ్లలోను చాలాప్రయత్నంచేశారు. దానిని బ్రిటిషువారు గుర్తించి స్థిరపరస్తున్నారని మే మనుకున్నాము. బ్రిటిషు నిరంకుశోద్యోగులు భారతస్వరాజ్యంపట్ల పూర్తిగా ప్రాతికూల్యమును చూపుతూవుండడం వల్లనే కాంగ్రెసుమంత్రుల ప్రయత్నమంతా వ్యర్థమైపోయింది బ్రిటనకున్నా బ్రిటిషు సామ్రాజ్యమునకున్నూ శత్రుదేశాల వారివల్ల కలిగిన నష్టంకంటె బ్రిటిషు దొరతనంవారి నిరంకుశోద్యోగుల లవలంబిస్తున్న పద్ధతివల్లనే యెక్కువ నష్టం కలిగింది.

జమ్నాదాసు మెహత

ఈ తీర్మానమునకు జమునాదాసు మెహతా గారొక సవరణను ఉపపాదిస్తూ యీలాగు చెప్పారు. "భారత కాంగ్రెసువారు అల్పసంఖ్యాకసంఘాల విషయంలో పకడ్బందీగా పని చేయకపోవడంవల్లనే అల్పసంఖ్యాక సంఘాల వారి దురాశలు మితిమీరిపోయాయి. దేశానికి స్వాతంత్ర్యం అధికమయిన కొద్దిన్నీ దొరతనంవారికి దేశీయులపహాయం అత్యధికంగా లభిస్తూవుంటుందన్న విషయమును దొరతనంవారిప్పటికి గ్రహించలేకపోయినందుకు నేను చాలా విచారిస్తున్నాను కనుక నీ తీర్మానమును పూర్తిగా అంగీకరిస్తున్నాను."

కే యం. మున్షి

"భారతీయులమీద బ్రిటిషువారు విశ్వాసమును కనబరచియున్నట్టయితే భారతీయులు న్నూ కాంగ్రెసువారున్నూ యుద్ధంలో కొరత వారికి అత్యధికమైన సహాయంచేసినుందురు బ్రిటిషువారు విశ్వాసమును కనబరచనందున కాంగ్రెసువారు మరొక పద్ధతినవలంబించవలసి వచ్చింది దేశంలో ప్రజానాయకులనందరిని ప్రభుత్వంవారి ప్రచారకులస్థితిలోకి తీసుకొని రావడమే రాజప్రతినిధిప్రకటనయొక్క ముఖ్యోద్దేశం"

మున్షిగారు మాట్లాడినతరువాత యీ తీర్మానం ఆమోదింపబడెను సాసనసభ్యులు జరిపకుండా గవర్నరు నిరంకుశంగా పరిపాలించడమును నిరసించి మంత్రి వీ. ఎ. లక్ష్మీగాంధుపపాగించిన తీర్మానంకూడా ఆమోదింపబడెను.

(అ ప్రె)

చెడుగుడుఆటలో గుండెఆగి మరణించుట

పామర్రు, సెప్టెంబరు 14 —

పామర్రు నివాసియగు [illegible] అను 21 సం॥ యువకుడు 13 వ తేదీ [illegible] రాత్రి సుమారు 11 గం॥ [illegible] ఆగూపడు (దుమ్ము) పట్టకోవ [illegible] దాహము పుచ్చుకొనిన వెంటనే ప్రాణ [illegible] లు ఆడక పోటీగా యైనను లేక 15 నిమిషాలలో మరణించెను (అ. ప్రె.)

ప్రకటన

[illegible] న్యూస్ వెండరుగారైన శ్రీ [illegible] తేశ్వరరావుగారిని ఈక్రింద నున్న సదహరించి [illegible] మా ఆంధ్ర దిన,సచిత్రవార, [illegible] ప్రతి [illegible] స్వంతి శాశ్వతపై [illegible] యింటులకు న్యూస్ వెండరుగా 14-9-40 [illegible] శనివారమునుండి నియమించినాము

1. మా చెర్ల 2 పిడుగురాళ్ల 3 వాచేపల్లి 4 రుపుడింలు, 5 కొరెంగ్రాడి.

మేనేజరు

ఆకర్షణీయమగు సన్ననిస్వరూపమును ఆమె ఎల్లుపొందెను

బైలోబీన్స్ సేవించువరకు ఆమె స్థూలకాయము కలిగి కుందెనను నిమయము నమ్ముట కష్టముగా నున్నది ఇప్పుడు ఆమె సన్నని స్వరూపము కలిగియున్నది ప్రతిరోజు రాత్రి రెండు బైలోబీన్స్ సేవించి సన్నని స్వరూపమును ఆమె కాపాడుకొనుచున్నది

సన్ననిస్వరూపము కొరకు రాత్రిన్లు బైలోబీన్స్ సేవింపుము

ప్రతిరోజు పదిలక్షలకుపైగా బైలోబీన్స్ అమ్మబడుచున్నవి

బైలోబీన్స్ కాకారులపారముచే తయారుచేయబడినది. ప్రతిరోజు సేవించిన అపాయములేదు. అవి రక్తమును శుభ్రపరచి ఆరోగ్యము చేకూర్చును అన్ని పాపులలోను దొరకును ధర బుడ్డి 1-కి రూ 1 శాంపిల్ కొరకు అణాచీటీ పంపుడు. ఏజెంట్లు మెస్సర్సు దాదా & కో., పి. టి. మద్రాసు

BILE BEANS

అందమైన సన్ననిస్వరూపము నొసగును.



కట్టిన పండ్లు మురికిగా ఉంటే వాటిలో క్రిములు చేరవచ్చును

[illegible]

Steradent

భవిష్యత్కార్యవిధానము—మహాత్ముని వివరణము

ఆంధ్రపత్రిక

1940 సం. సెప్టంబరు 16 తేది సోమవారము

ఎండ వానలలో ఎల్లప్పుడు
సూర్యుడుమార్కు గొడుగులు
కావలెను.
సేట్ నాగ్‌జీపురు షోత్తంకెట్టా, మద్రాస్.

జర్మను విమానములకు మహాదుర్దినం

ఆదివారమునాడు 175 విమానములు పడగొట్టబడినవి

బకింగుహాం భవనముపై మరల బాంబులు

400 విమానములు ఇంగ్లండు మీదికి పంపబడుట

లండనుపై 6 విమానదాడులు

లండను, సెప్టెంబరు 15—

నేడు జర్మనువిమానములకు దుర్దినము. నేడు జర్మనులకు కలిగిన నష్టము ఈమాసములో నెన్నడును కలిగియుండలేదు' అని విమానశాఖామంత్రి సర్దమువారి న్యూసు సర్వీసు తెలుపుచున్నది. నేడు లండనునగరముపైకిని, ఆంగ్లదేశముయొక్క ఆగ్నేయ కోస్తాపైకిని 350 నుండి 400 విమానములు వచ్చెను. రాత్రి 9 గంటలవరకు 175 శత్రువిమానములు ధ్వంసముచేయబడెనని. వీనిలో 165 ఫైటర్లచేతను, 4 విమాన విధ్వంసకఫిరంగుల చేతను పడగొట్టబడెను తిప్పించుకొనిపారిపోయిన వానిని బ్రిటిషు విమానములు ప్రతి యడుగున అడ్డగించి నష్టపరిచినవి.

ఉ॥ దాడాపు 11-30 గంటలకళ్ల దాడాపు 200 బాంబర్లు, ఫైటర్లును కెంటు తీరమునుదాటి మోసలు పెట్టెను. అవి 8 లేక 10 సమూహములుగా యేర్పడి డోవరు, డంగెనెస్ కొండలపైన చుట్టు ముట్టుచుండెను.

రెండవదాడి దాడాపు మ. 1—15 గంటలకు ప్రారంభమయ్యెను. ఈ మాటు గూడ 150 నుండి 200 విమానములు 8 లేక 10 సమూహములుగాయేర్పడి కెంటుతీరమును దాటివచ్చెను. తిరిగి మధ్యాహ్న సమయమున పోర్టులెండు, సౌథాంప్టన్ ప్రాంతములలో మరిరెండు చిన్నదాడులు గావింపబడెను.

ఈ దాడులను ప్రతిఘటింప ఫైటరుపెట్రోలు సర్వసిద్ధముగా నుండెను. శత్రువిమానములు కెంటుతీరము దాటగానే బ్రిటిషువిమానములు వానినెదుర్కొనెను. తిరిగి మెస్సర్ స్టోను, కౌంట్రబరీ, మెడ్వే ప్రాంతము, ఎస్టురీలమీద నెదుర్కొనెను బ్రిటిష్‌విమానములుధాటి కోర్వలేక కొన్ని శత్రువిమానములు శోకముడిచి పారిపోయెను. ఇట్లుపారిపోక- లండను చేరగలిగిన వానిని లండనుపైనకే బ్రిటిష్‌విమానము లెదిర్చెను అనేకదళముల పైటర్లు కొత్తగా యుద్ధములోనికి పంపబడెను. ఆఖరుకు జర్మను విమానములన్నియు వెనకకు తరిమివేయబడెను.

9 శత్రువిమానములను నాశనముచేసిన పారికెనులదళము లండనుమీద శత్రువిమానములతో పోరాటము ప్రారంభించి హెస్టింగ్సువద్ద కొండలమీద పోరాటమును అంతముచేసెను. మరియొక బ్రిటిష్ విమానదళము ఒక బాంబర్ల సమూహమును హోమర్‌స్మిత్తునుండి బీచీహెడ్డుకు తరిమివేసి త్రోవలో 5 శత్రువిమానములను కేలగూల్చెను కొన్ని బ్రిటిష్ పారికేను విమానముల జట్టు థేమ్సునదిమీదికి వచ్చుచున్న శత్రువిమానములను చూచి వానిపై మరళింగులను బారుచేసి వానిలో చాలభాగమును నష్టపరిచెను. వానిలో నొక్కటి గూడ యింటికి చేరియుండదేమో యని ఒక బ్రిటిష్ వైమానికుడు చెప్పెను. 5 శత్రుదాన్యాయుధ విమానములు నిశ్చయముగా కూల్చబడెను. తక్కినవానిలో చాలభాగము నష్టపరుపబడెను. తక్కిన విమానములు చెల్లా చెదరై పారిపోయెను. వానిని బ్రిటిష్‌విమానములు తరిమివేయుచుండెను.

30 బ్రిటిష్ విమానములు కనబడలేదు. కాని 10 మంది విమానచోదకులు సురక్షితముగానున్నారు.

మొదటి విమానదాడి

8 గంటలు శాంతముగా గడిచిన తరువాత ఉ॥ 10-51 గంటలకు లండను ప్రాంతములో విమానదాడి హెచ్చరికలు జరిగెను. లండను మధ్యభాగమున విమానవిధ్వంసక ఫిరంగుల మ్రోతధ్వానం తీవ్రరాశమును బ్రద్దలుచేసెను. ఈ మ్రోత ఆగిపోగానే నగరముపైని మేఘములలో తీవ్రమగు మరళింగుల యుద్ధము జరుగుచుండెను. ఒక శత్రువిమానము కూలెను. నేడు ఉదయము ఒక జర్మను విమానము కూల్చబడినప్పుడు ఒక జర్మను వైమానికుడు ఆకాశగోడుకు ద్వారా లండనునందిలి ఒక పేటలో దిగెను. ఈ సంగతిని చాలమంది ప్రజలును, మ్యూటీలోనున్న సోల్జరులును చూచిరి. సోల్జరులు జర్మనును తమ బసలకు తీసుకొనివెళ్లిరి. జనసమూహమునందిలి స్త్రీలును, పురుషులును ఆకాశగోడనును పిలికలుచేసి విజయచిహ్నములుగా తమతో దీసుకొనిపోయిరి.

ఒక్కటి పైకు మరియొక శత్రువిమానమును యమపురి కంపునప్పుడు లండను మధ్యభాగమున వేలకువేలప్రజలు సంతోషముతో కేకలువేసిరి. లండను అన్నయభాగమున ఒక చిరుబాంబు పడెను శత్రువిమానములపై విమానవిధ్వంసక ఫిరంగులు తీవ్రముగా కాల్చెను. లండనుమధ్య భాగములో కూలిశత్రువిమానము విక్టోరియా రైల్వేస్టేషనుదగ్గర కూలెను.

రెండవ విమానదాడి

లండను ప్రాంతమునందు రెండవవిమానదాడి హెచ్చరిక మ॥ 1-16 గంటలకు జరిగెను పావు గంట తరువాత మరియొక ఘోరవిమానయుద్ధము లండనుమధ్య ప్రదేశమున ఆకశములో జరుగుచుండెను ఈ మాటు మేఘములలోనుంచియేమియు కనబడలేదు 10 నిమిషములవరకు మధ్య మధ్య మరళింగుల మ్రోత వినవచ్చెను. ఒక శత్రువిమానమును బ్రిటిష్ వైమానికులు తిప్పలపెట్టుటచే ఆవిమానము తనదగ్గరున్న బాంబులన్నిటిని క్రిందపడివేయుటచే గాబోలు రెండు స్ఫోటనశబ్దములు వినవచ్చెను.

దాదాపు 400 శత్రువిమానములు తూర్పుతీరమునుదాటి లండనుమీదికి వచ్చెను. 36 శత్రువిమానములు 6 జట్లుగాచేరి ఇంగ్లండు ఆగ్నేయ భాగమున నెమరగా విమాన విధ్వంసకఫిరంగులు వానిపై బారుచేయబడెను మొదటి రెండుజట్లు చిందరవందరయయ్యెను. ఒక విమానము భూమిపై బరిగెను. విమానమునందు పువారు బయటకువచ్చిన తరువాత యిరువురు ఆకాశగోడుగులలో మెల్లగా క్రిందికిదిగిరి. మరియొకజట్టులోని 2 విమానములు గూడ బ్రిటిషుఫిరంగులమధ్యచిక్కుకొని క్రిందబడుట కానవచ్చెను. విమాన విధ్వంసకఫిరంగుల వలన నిని పడగొట్టబడియుండును.

బకింహాంప్యాలెసుపై మరల బాంబులు

విమాన మంత్రివర్గమువారును, దేశరక్షణ మంత్రివర్గమువారును ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు:— చాల శత్రువిమానములు నేడుఉదయము రెండు తరంగములుగా డోవరు వద్ద తీరమును దాటెను. మన ఫైటర్లు నిరాలస్యముగా వానినెదుర్కొనగా విమానయుద్ధము జరిగెను. ఈ యుద్ధసమయమున రెండు చిన్న శత్రువిమాన సమూహములు లండనుప్రాంతమునకు రాగలిగెను. బాంబులువేయబడెను. ఇతర ప్రదేశములతోబాటు తిరిగి బకింహాంప్యాలెసుపై బాంబులు పడెను. రాణీగారు డ్రాయింగ్ రూముగా నుపయోగించుకొనుగదిలో బాంబుపడెను. అగదికి నష్టముకలిగెను. లండనులో నితర ప్రాంతములలో యిండ్లపై బాంబులుపడెను. కొన్నియిండ్లు తగులబడెను గ్యాస్ నీటి గొట్టములకు నష్టముకలిగెను. గాయపడిన జనులు మాత్రము స్వల్పము. ఈదాడిలో అధమపక్షము 50 విమానములైనను పడగొట్టబడెను.

మూడవదాడి

లండనులో మూడవ విమాన హెచ్చరిక సా. 6-15 గంటలకు గావింపబడెను. శత్రు విమానములు వెళ్లి పోయినట్లు 6-40 కు హెచ్చరిక చేయబడెను.

7-10 గంటలకు నాల్గవదాడి

నాల్గవ విమానదాడి హెచ్చరిక లండనులో సా. 7-10 గం. గావింపబడెను. శత్రువిమానములు లండను మధ్య భాగములపై నెగిరి కొన్ని బాంబులు పడవేసెను. శత్రువిధ్వంసక ఫిరంగులు తీవ్రముగా కాల్పుటచేత లండనులో రాకపోకలకు అంతరాయము కలిగెను. బస్సులు రక్షణ స్థానములకడ నిలుచుండెను ఫిరంగులనుండి మిక్కిలి వానలవలె పడుచుండెనని యు, తన కాలుకు దెబ్బతగిలెననియు బార్కింగ్ నుండి నగరమునకు కారులోవచ్చుచుండిన ప్రెస్ అసోసియేషను రిపోర్టరు ఒకడు చెప్పెను

5 వ విమానదాడి

5వ సారిగూడ లండనునందలి శత్రువిమాన విధ్వంసక ఫిరంగులు జర్మను బాంబర్లను తరిమివేసెను. నాల్గవదాడి ముగిసినట్లు హెచ్చరిక చేయబడిన కొద్దిఫిరంగుల మ్రోత తీవ్రతమమయ్యెను. శత్రువిమానములు లండను పమీపింపగానే ఆశబ్దము భయంకరాకారముగా మారెను. ఈ విమానదాడి ప్రారంభమున విమానములు ఒక్కవైపునుండి మాత్రమే వచ్చుచున్నట్లు కనబడెను. లండను నగరముపై నవి తిరుగక లండనుమీదుగా వెళ్లెను. శత్రువిధ్వంసక ఫిరంగులు వాని నాహ్వానించినప్పుడు తీవ్రగమనమున ఆకస్మముగ తిరిగి వెడలిపోయెను.

రాత్రి 2-50 గంటలకు ఆఖరు విమానదాడి ముగిసినప్పుడు చాల పెద్దబాంబులు, చిన్న బాంబులు లండను తూర్పుభాగమున, ఉత్తర భాగమున వేయబడినట్లు తెలిసికొనబడెను కొంత నష్టము గూడ కలిగెను. గతవారము రాత్రి విమాన దాడులలో జరిగిన నష్టము

(5 వ పేజీ చూడుడు)

ముందుగుండు సామగ్రి తయారుచేయు ఫ్యాక్టరీని రాజుగారు తనిఖీచేయుట

గ్లాస్టరులశాఖ మంత్రి హార్బర్టు మాటసనుగారితో కలసి రాజుగారు ఇటీవల ముందుగుండు సామగ్రి తయారుచేయు ఫ్యాక్టరీని తనిఖీచేసిరి. ఫ్యాక్టరీలో పనిచేయుచున్న స్త్రీలు రాజుగారికి గొప్ప స్వాగతమొసగిరి.

రుమేనియాలో ఒక్కటే పార్టీ

ఐరనుగార్డుకు ఆంటనెస్కూ నాయకుడు

మైకేలురాజు ఆజ్ఞ

బుకారెస్టు, సెప్టెంబరు 15:—

ఇకమీద రుమేనియా రాజ్యాంగ నిర్మాణము జర్మనీ, ఇటలీలో ఏక నాయకపద్ధతిన నుండునటియు, విదేశాంగవిధానము ఆక్సిస్ రాజ్యముల రీతిగ నుండునటియు, రాజ్యములో ఐరనుగార్డు మాత్రమే ఏకైక రాజకీయ పక్షంగా స్థాపింపబడునటియు, రాజు మైకేలుగారు ఆజ్ఞాపత్రమును జారీచేసారు.

ఐరను గార్డు సైన్యములకు హోరియాసిమాను నేనాపతిగ నియమిస్తూ, "సోదరుల కలహాలన్నీ ఇక నాగిపోయినవి", అని రాజుగారి ఆజ్ఞాపత్రములో తెలుపబడినది.

అదేసమయమున, ఆజ్ఞాపత్రము నవసరించి "నాయకుడు", అయిన ఇంటనెస్కూ నేనాని క్రొత్త ప్రభుత్వం ఏర్పాటు ప్రకటించాడు అందులో హోరియాసిమా ఉపప్రధానిగా నియమింపబడెను.

50 మంది ప్రవాసికులు తిరిగి వచ్చుట

బుడాపెస్టు, సెప్టెంబరు 15:—

జర్మనీలో ప్రవాస మనుభవించుచుండిన 50 మంది ఐరనుగార్డులు రుమేనియాకు తిరిగి వెళ్లుచూ ఎక్స్‌ప్రెస్సురైలుకు చేర్చిన ప్రత్యేక బండిలో ఈ స్టేషనుద్వారా పోయినారు.

కాల్చివంపబడిన ఐరనుగార్డు నాయకుడు కాడ్రేనూయొక్క భార్యయు, యిద్దరు పిల్లలును ఆ బండిలో నుండి రమకొనుచున్నారు. వీరు రుమేనియాకు తిరిగి వచ్చుటకు ఆంటనెస్కూ నేనాని అనుమతించాడట.

అమెరికా స్పీకరు మరణము

వాషింగ్టను, సెప్టెంబరు 15:—

ప్రతినిధులసభ స్పీకరు (అధ్యక్షుడు) విలియం బాంకెడుగారు మరణించారు.

సరిహద్దు సంఘటనలకు బాధ్యత లేదు

రష్యాకు రుమేనియా జవాబు

మాస్కో, సెప్టెంబరు 15:—

ఇటీవల జరిగిన సరిహద్దు సంఘటనలకు తనకేమి బాధ్యత లేదనిన్నీ, వాటికంతా సోవియటు సరిహద్దు సైన్యములే బాధ్యులని గట్టిగా చెప్పుచూ, "తమ యిరుసుపాయము సంబంధములు సరసముగా నుండునట్లు" తగినచర్యలు తీసుకొనబడినవని సోవియటు అధిక్షేపణకు రుమేనియా జవాబిచ్చినది.

ఫ్రెంచినావల నష్టము

విచీ, సెప్టెంబరు 16:—

శుక్రవారంనాడు మూడు ఫ్రెంచి పరుకు వావలు పాండీచెరీయా కోస్తాప్రాంతమున మంగళగనులకు కొట్టుకొనినవి. రెండు మునిగిపోయినవి మూడవది ప్రయాణం సాగించుకలిగినది. నీబ్బంది అందరు క్షేమంగానున్నారు. గాని, మన్సూర్ మిలిటరీ ప్రయాణికులు చనిపోయినవారట ఫ్రెంచి మధ్యధరా కోస్తాపైన, ఆఫ్రికాపు మధ్య నావలు తిరుగుచుండినవి-అని ప్రకటింపబడింది

సరిహద్దు ప్రాంతం ఇచ్చివేయవలెను

లేకపోతే మైత్రి చెడిపోతుంది

ఫ్రాన్సుకు తాయిలాండు నోటీసు పంపుట

టోకియో, సెప్టెంబరు 16:—

బాంకాకులో నున్న ఫ్రెంచిరాయబార వర్గముద్వారా తాయిలాండు (సయాం) మూడు మంతుకోర్కెలను ఫ్రాన్సుకు శుక్రవారంనాడు తెలిపింది.

ఫ్రెంచి ఇండో-చైనా సరిహద్దుభాగమును తాయిలాండుకు తక్షణమే ఇచ్చివేయవలెనదేది ముఖ్యమైన కోరిక.

అని డోమీ వార్తాసంఘమునకు బాంకాకు నుండి వార్తవచ్చినది.

ఫ్రాన్సు ఈ కోర్కెలను నిరాకరిస్తే గత జూనుమాసములో ఫ్రాన్సుతో చేసుకొన్న నాన్-అగ్రెషన్ ఒడంబడికను తాయిలాండు ఖండించి రద్దుచేస్తుంది. - అని కూడ ఆ విలేఖరి చెప్పుచున్నాడు.

రెండు ఫ్రెంచినావలు మునుగుట

మధ్యధరాసముద్ర సంఘటన

బెర్లిను, సెప్టెంబరు 15:—

సైన్యసేవనుండి విముక్తి చేయబడిన సైనికుల నెక్కించుకొన్న 10 ఫ్రెంచి వ్యాపారనావలు కొన్నాయి ఉత్తరాఫ్రికానుండి మార్సెయిల్సుకు పోవుచుండగా, మధ్యధరా సముద్రములో మందుగనులు నాటిన ప్రాంతములోకి నడిచినవని జెనివానుండి అధికార జర్మనువార్తాసంఘమునకు వార్తవచ్చినది.

రెండు నావలు మునిగిపోయినవి గాని, అందులోని సైనికులు, సిబ్బందితో ఎక్కువమంది రక్షింపబడిరని విచీలో ప్రకటింపబడినది, అనికూడ ఆ జర్మనువార్తాసంఘము తెలుపుచున్నది.

బ్రిటనుకు సహాయము

ఆస్ట్రేలియాకృషి, అమెరికా ప్రబోధము

సిడ్నీ, సెప్టెంబరు 15:—

బ్రిటనుపై విమానదాడులవల్ల బాధపడువారికి సహాయమొనర్చుటకుగాను నిధి స్థాపించడానికి ఇక్కడ రేపు సభ జరుగుచుంది 2,50,000 పౌనులు వసూలు చేయగలమని ఆశిస్తున్నారు.

అమెరికా పత్రికల ప్రబోధము

న్యూయార్కు, సెప్టెంబరు 15:—

"ఇంగ్లాండు పక్షమున ఈ దేశమున చురుకుగా పని చేయవలెనని మేము అనుకొంటున్నాము" అని క్లెవిలాండు ప్లెయిను డీలరు వ్రాయుచున్నది.

"స్వాతంత్ర్యము ఆ వైపున నున్నదనిన్నీ, స్వాతంత్ర్యముపట్లను, మన పవిత్రమైన హక్కుల పత్రములో నియుక్తబడినమాత్రములపట్లను భక్తి కూడా ఆదేమార్గమును చూపిస్తున్నది.

ఉత్తర కరోలినాలోని షార్లాటు ఆబ్జర్వరు పట్లన్నది. "బ్రిటను పక్షంచేది అమెరికా బాధ్యతగా ఇప్పుడు గడపుచున్న సరకము అమెరికాది."

ఇటాలియనులు సోలుం ఆక్రమించుట

ఈజిప్టుయుద్ధం ప్రకటింపనక్కరలేదను సూచన

ఇంక కొద్దిదినములు ఈజిప్టుకు గడ్డుగ నుండగలవు

లిబియాలో బ్రిటిషు విమానదాడి

కెయిరో, సెప్టెంబరు 15—

బ్రిటిషు శీఘ్రగమనదళములచే నిరంతరము బాధితులయ్యును, ఇటాలియను సైన్యములు నిన్నటిప్రకటనలో తెలిపినట్లు సోలంపట్టును ఆక్రమించి, ఈజిప్టురాజ్యభాగములో మొదటి స్థారి ప్రవేశించినవి

సైనికరీత్యా ఈ ఆక్రమణ ప్రయోజనంకాకపోయినా, చాలాముఖ్యమైన సంగతులకు కారకము కావచ్చును

ఈజిప్టుకు గడ్డుదినాలు

రాగల కొద్దిదినాలు ఈజిప్టుకు గడ్డుగానుండగలవు పాశ్చాత్యమైనంత ఎక్కువగా జాతీయైక్యత అవసరము, అని బాగా తెలిసినవారు జోస్యము చెప్పుచున్నారు.

ప్రధాని హుసేన్ సర్రీపాషాగారు వారాంతమున బయట వెళ్లుటమాని, వ్యవహారములను బాగా తెలుసుకొనుచుండ వీలుపట్లు కెయిరోలోనే ఉండిపోయినారు. పరిస్థితిని ఆలోచించడానికి అన్నిపక్షములగల జాతీయ కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడునని అనుకొంటున్నారు

శత్రువుకు ఎక్కువనష్టము

ఎడారిలో బ్రిటిషువారు ఖాళీచేసిన ప్రాంతములోనికి ఇటాలియను సైన్యములు చొచ్చుకొని వచ్చుచునేయున్నవి, అని ఒక ప్రకటన తెలుపుచున్నది. సోలంకు ఏడుమైళ్ల దక్షిణమున బిట్నా ప్రాంతమున మకాములు నిర్మింపబడుచున్నవి. శత్రువు ఈవరకే మన విమానములు, కవచిత యుద్ధయానముల పోటుకు లోనవ జేసుకున్నారు హాల్ఫయాచ్చర్‌కోస్తా బయలుకు దిగుచుండిన ఒక సైన్యము మన ఫిరంగిగోళ్లాగ్నివల్ల చాలా బాధపడినది మన నష్టము చెప్పుకొనదగినది గాదు శత్రువుకు అధికముది మనుష్యులు, బండు నష్టమైనవని అనుకొంటున్నారు

మెర్సా మాట్రూమీదకు వచ్చిన మరొక శత్రువిమానమును విమానస్థావర ఫిరంగులు కూల్చినవి

తక్కిన రంగములలో చెప్పదగినదేమి లేదు.

ఈజిప్టుయుద్ధం ప్రకటింపవలసినంత సంగతి కాదు

కొన్నికొన్నిచోట్ల ఆశుద్ధా సహజుగానే ఉన్నా, సోలంను ఇటాలియను ఆక్రమించుట, ఈజిప్టును యుద్ధంలోనికి దించవలసినంత ప్రాముఖ్యమైనదంకతి కాదని అనుకొంటున్నారు రూటరుతో ఒకపెద్ద ఉద్యోగి మాట్లాడుచు, సోలం ఎవరికి చెందని భాగంలో నున్నది సరిహద్దును, అసలు ఈజిప్టురాజ్యపు విస్తారమైన ఎడారిలోనున్నది అనాటి పరిగ్రహ సంఘటనలు అనేకం జరుగుతూనుండినవి, ఈజిప్టుకు ప్రత్యేకంగా ఉపద్రవంలేదంటే ఇటాలియనులు అనేకప్రదేశాలు కాపాడవచ్చునన్నిన్నీ, మనము అనుకోవాలి ఈజిప్టుపైనదండయాత్ర సన్నాహముగా ఇటలీచర్య పరిణమిస్తే మాత్రము మనము యుద్ధప్రకటించవలెను మన సైనికులు, బ్రిటిషువారితో కలసి పోరాడవలెను అని చెప్పెను

తూర్పు లిబియాపై బ్రిటిషువిమానదాడి

విమానదళమువారి ప్రకటన ఇట్లు తెలుపుచున్నది—

నిన్న తూర్పు లిబియాపై జరిపిన దాడులలో బాంబా జల విమాన స్థానముపై మనవిమానాలు దెబ్బ తీసినవి. బాంబులుపడి, జెట్టీలో పెద్దనుంట లేచినది. బిడీయామారు దగ్గర, మోటారు బండ్ల సంపులమీద వేసిన బాంబుల కల్లు మంటలు లేచెను. 80 మైళ్ల దూరమువరకు కనిపించినవి. మన విమానము లన్నీ క్షేమంగా తిరిగి వచ్చినవి.

అబిసీనియాపై విమానదాడి

గురువారంనాడు దక్షిణాఫ్రికా విమానములు మధ్య అబిసీనియాలోని విమానములపై దాడి సాగించినవి జిమ్మాలో హంగరీపై నేడు దెబ్బలు తగిలించబడినవి. ఒక క్రోనీ విమానము నాశన మొనర్చబడినది మరొకటి విస్తారంగా దెబ్బతినిపోయినది. మోటారు బండ్ల సమూహముపై మరళింగులు ప్రేల్చబడినవి. ఈ వ్యవహారములకు వెళ్లిన వాటిలో మన విమాన మొకటి తిరిగి రాలేదు

జర్మను దండయాత్రా యంత్రముపై దెబ్బ

అంట్వెర్పు, కెలే, మున్నగుచోట శత్రువస్తు నాశనము

బ్రిటిషు విమానములు క్రూరవాతావరణమున చూపిన సాహసము

లండను, సెప్టెంబరు 15 —

నిన్నరాత్రి బ్రిటిషు బాంబర్లు జర్మనీపై ఎగిరినవని బెర్లిను వార్తాసంఘము తెలుపుచున్నది.

బ్రిటిషు విమాన మంత్రివర్గ వివరణ

"నిన్నరాత్రి బ్రిటిషు బాంబర్లు పెద్దపెద్ద దళములుగా జర్మనీ, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండుపై ఎగిరి, జర్మను సైకమాండు వారి దండయాత్రా యంత్రమును పట్టుదలగా నెదకి బ్రద్దలుచేసినవి" అని విమాన మంత్రివర్గ వార్తా సంఘము తెలుపుచున్నది

"అవి అతి చండాంపు వాతావరణములో నడచినవి విమానములకు మెరుపులు తాకినవి. తీవ్రమైన విద్యుత్తు పాములవల్ల రేడియో తీగెలు కాలిపోయినవి. అనేక విమానములు మంచుకు చల్లిబడిపోయినవి అయినా, అవి హాలెండు, ఫ్రాన్సు, బెల్జియంలో ఛానెలు రేవులలో నున్న యాత్రా "ప్రథమ శ్రేణి"పై గట్టి దెబ్బతీసినవి జర్మనీలోని సైన్యస్థానములు, రైల్వేజంక్షనులు, బండ్లకేంద్రములపై బాంబులు వేసినవి "ఇంగ్లాండు గుండెకు గురిపెట్టిన ఉపద్రవము" అనినెపోలియను వర్ణించిన అంట్వర్పుపై రాత్రి అతినాశకరమగు దాడులు జరుపబడినవి "విస్తారమైన డాకులు ధ్వంసీభవ్యమగుచేయబడినవి ఫిల్టు దీతీరములపై నున్న ఉగ్రాణములు, పెట్రోలుకొరారులు, వడిలోని నావలు, మొదలగువాటిపై బాంబర్లు అనేకములుచేసి 40 టన్నులు బాంబులను, వెయ్యికిపైగా చిచ్చు బాంబులను రాత్రి 11 గంటలమొదలు, ఉదయం మూడు ఘంటలవరకు కురిపించినవి ప్రతిసారి డాకులపై బాంబులు తగిలినవి. తూర్పు, పడమటిభాగములపైగూడ అన్నిదిక్కుల నుండి మరల బాంబులు వేయబడినవి ప్రేలుడు తీవ్రతనుబట్టి అందులో మందుసామాను ఉండినవని భావించిన ఒక గ్రాణము కొట్టుబద్దలు కొట్టబడినది. ప్రతిచోట పెద్దమంటలు రేగకొట్టబడినవి మాసె తగులబెట్టబడినది ఇతర ప్రేలుడ్లు జరిగినవి. బొగ్గులోహాగైకి డాకులకు బాంబులు తగిలి, రిథిలగులు. ఆకాశానికి ఎగిరాయి బలోను మీద దాడిలో ఇటీవల ఏర్పడిన పోలీసు బాంబుదళమువారు జయప్రదంగా పాల్గొన్నారు

మంచు మేఘాలు, పొగ విమాన ధ్వంసకఫిరంగులు నిరంతరం గుప్పించుటవల్ల దాడి విమానము హార్బరు విధ్వంసకాగారాలను సుర్తింపపీలేకపోయింది తమ లక్ష్యాలను కనిపెట్టి జయప్రదంగా బాంబులు వేయ వీలులేకపోయింది. కాని, కెలేలోనరేవు, నావలు, బారు ఫిరంగులు, విమానఘ్న శతఘ్నులు, శోధన దీపపంక్తులు, అన్నింటిమీద సాయంత్రం 5-30 మొదలు రాత్రి 8 గంటల వరకు తీవ్రంగా బాంబులు వేయబడినది

ముఖ్యంగా ఒకడాకులో 2 పడవలు అమిత నష్టపడినవి. అక్కడ 800 పడవ లుండినవని ఒక పైలటు లెక్కవేశాడు. మంటలు సముద్రంలో 10 మైళ్లు కనుపించుచుండినవి. వాటి చెలరుతుతో కొన్ని విమానములు డంకర్కుపై దాడి తీసినవి. పెద్ద పేలుడుబాంబులు కురిపించినవి. ఆట్టెండు హార్బరులో నావలు లోపల ఉండినవి.

విమానములకొనుగోలుకు విరాళములు

50 లక్షల 47 వేల పౌనులుచేరుట

లండను, సెప్టెంబరు 15:—

బ్రిటనులోను, సామ్రాజ్యపర దేశములలోను ఉన్నప్రజలు విమానముల కొనుగోలుకుగాను విరాళంగా ఇచ్చినసొమ్ము ఇప్పటి వరకు 50 లక్షల 47 వేలపౌనులయినదని విమానోత్పత్తి మంత్రి కృతజ్ఞతతో తెలుపుచున్నారు.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.